WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

TV3 CHANNEL

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, ఏప్రిల్ 12, 2025 | సంపుటి - 21 | సంచిక 205 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam




2

## మాతృభాషకు విద్యార్థులను దూరం చేయొద్దు

**ఎక్స్‌లో పోస్ట్ చేసిన వెంకయ్యనాయుడు**

తెలంగాణలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ద్వితీయ భాషగా సంస్కృతం అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు వచ్చిన వార్తలు విని విచారించానని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. మార్కుల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకుంటే మాత్రం పునరాలోచన చేయాలని కోరారు.



2

## తెలంగాణను లూటీ చేసిన కెసిఆర్ కుటుంబం

- ఫార్ములా రేస్ కేసులో కెటిఆర్ అరెస్ట్ కాక తప్పదు
- కెసిఆర్ కుటుంబ దోపిడీపై సిబిఐ విచారణ జరపాలి
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్



2

## తమిళనాట మళ్లీ ఎన్నికల పొత్తులు

- రానున్న ఎన్నికల్లో అన్నాడిఎంకె-బిజెపిల ఉమ్మడి పోరు
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటన

మరోమారు తమిళనాట అన్నాడిఎంకె, బిజెపిల మధ్య పొత్తు కుదరింది. ముందు అనుకున్నట్లుగా బిజెపి అధ్యక్షుడు అన్నామలై తప్పుకోవడం..పొత్తు కుదరడం చకచకా సాగాయి.

## భారీ వర్షాలతో యూపీ అతలాకుతలం

- 22మంది మృతి చెందినట్లు వెల్లడి
- సాయం ప్రకటించిన సిఎం యోగి

4

## అభివృద్ధి... వారసత్వం లక్ష్యంగా పయనం

**2036 ఒలంపిక్స్ కోసం భారత్యత్నం**

### విపక్షాలది కుటుంబ రాజకీయం

- వారికి అభివృద్ధి కన్నా స్వప్రయోజనాలే ముఖ్యం
- వారణాసిలో పలు అభివృద్ధి పనులకు మోడీ శ్రీకారం
- ఇటీవలి అత్యాచార ఘటనపై అధికారులతో ఆరా



*భారత్ అభివృద్ధి, వారసత్వం అనే రెండింటితో ముందుకువెళ్తోందని ప్రధాని మోడీ అన్నారు. 2036లో నిర్వహించనున్న ఒలింపిక్స్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వాలని అనుకుంటుందని.. అందుకు అనుమతి తీసుకోవడానికి అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. తన సొంత నియోజకవర్గమైన కాశీ ఎప్పటికీ తనదేనని.. తాను కాశీకి చెందినవాడినని మోదీ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన తన సొంత నియోజకవర్గం వారణాసిలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.*

వివరాలు 2లో..

**వారణాసి, (నినాదం):** అలాగే ప్రధాని నరేంద్ర మోదీ మరోమారు ప్రతిపక్షాలపై విరుచుకు పడ్డారు. ప్రతిపక్ష పార్టీలు అధికార కాంక్షతో కుటుంబ ప్రయోజనాలపై మాత్రమే దృష్టి సారిస్తున్నాయని విమర్శించారు. కానీ తమ పార్టీ ఎటువంటి పదవీ కాంక్ష లేకుండా సమ్మిళిత అభివృద్ధి ఇతి వృత్తంగా ముందుకుసాగుతోందని అన్నారు. ఎన్డీఏ కూటమి నేతలంతా ప్రతి ఒక్క పౌరుడి అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నారని పేర్కొన్నారు. ఫులే దంపతులను ఆదర్శంగా తీసుకొని తాము మహిళల విద్య, అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. వారణాసిలో రూ.3,880 కోట్ల విలువైన 44 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన ప్రధాని అక్కడి వారినుద్దేశించి ప్రసంగించారు. ప్రతిపక్షాలు 'పరివార్ కా సాథ్ పరివార్ కా వికాస్' అనే విధానాన్ని అనుసరిస్తాయని ప్రధాని పేర్కొన్నారు.



## ఐమాక్స్ సమీపంలో పూలే విగ్రహం

### స్థలాన్ని పరిశీలించిన సిఎం తదితరులు

**పూలే జయంతి సందర్భంగా నివాళులు**

**అంబర్‌పేట విగ్రహం వద్ద సిఎం పుష్పాంజలి**



**హైదరాబాద్, (నినాదం):** మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని పురస్కరించుకుని ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. సిఎం రేవంత్ సహా మంత్రులు తదితరులు నివాళి అర్పించారు.



వివరాలు 2లో..

ఈ సందర్భంగా అంబర్ పేటలో ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. పూలే విగ్రహానికి నివాళులు అర్పించిన వారిలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీలు వీహెచ్, అంజన్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, నియోజకవర్గ ఇంచార్జ్ రోహిన్ రెడ్డి, తదితరులు ఉన్నారు. అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహం ఉన్న సచివాయ సమీపంలో పూలే విగ్రహం ఏర్పాటుపై ప్రభుత్వం ఆలోచిస్తోంది.

## బిసిల అభ్యున్నతికి అందరం కృషి చేస్తున్నాం



2

**టిడిపికి ముందు నుంచీ బిసిల వెన్నుదన్ను**

- అగిరిపల్లి వడ్లమాను బిసిలతో ప్రజావేదిక
- పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు
- కులవృత్తుల వారికి అండగా నిలిచామన్న సిఎం చంద్రబాబు

## ట్రిపుల్ ఆర్ పనులు వేగవంతం చేయండి

**అధికారులకు సిఎం రేవంత్ ఆదేశం**



2

**హైదరాబాద్, (నినాదం):** రీజినల్ రింగ్ రోడ్డు పనులు వేగవంతం చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఇప్పటికే దీనిపై గతంలో ఇచ్చిన సూచనల ఆధారంగా త్వరగా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. అలాగే ఆర్ఆర్ఆర్ సమీపంలోనే

▸▸తరువాయి 2లో

## నేడు ఏపి ఇంటర్ ఫలితాల ప్రకటన

- అధికారిక వెబ్‌సైట్.. వాట్సాప్‌లో వెల్లడి
- ఫలితాలపై సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన లోకేశ
- మంగళగిరిలో తొలి ప్రభుత్వ లీప్ పాఠశాల
- అత్యున్నత ప్రమాణాలతో ఏర్పాటు
- ఇళ్ల పట్టాల పంపిణీలో నారా లోకేశ్ వెల్లడి

5లో..



## నదిలో కుప్పకూలిన హెలికాప్టర్

**టెక్ కంపెనీ సిఇవో కుటుంబ మృత్యువాత**

2

## కొనుగోలులో కొర్రీలు..!



3

### పచ్చిగా, డ్రైగా ఉన్నా నిరాకరణ..!

- కొన్ని వెరైటీలను కొనుగోలు చేయని మిల్లర్లు
- నాణ్యత సాకుతో ధర తగ్గింపు
- పట్టించుకోని అధికారులు... నష్టపోతున్న అన్నదాతలు

**కోదాడ (నినాదం):** ఆరుగాలం శ్రమించి రైతన్న గంపెడాశతో ధాన్యం పండిస్తే.. మిల్లర్లు సిండికేట్ అయ్యి అన్నదాతను నిలువునా దోపిడీ చేస్తున్నారు. విత్తనం చల్లింది మొదలు కోత కోసే వరకూ పంటను కంటికి రెప్పలా కాపాడుకున్న రైతన్న కు చివరకు పండించిన ధాన్యాన్ని అమ్ముకునే సమయంలో మిల్లర్లు చుక్కలు చూపిస్తున్నారు. అంతా ఒక్కటై తేమ, పచ్చగింజ, పూర్తిగా ఆరిపోయాయి.. అంటూ రకరకాల కారణాలు చూపుతూ క్వింటాకు రూ.300 వరకు ధర తగ్గించి రైతు కష్టాన్ని సొమ్ము చేసుకుంటున్నారు. అకాల వర్షాలు, మబ్బుల వాతావరణం, కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాల లేమి కారణాల తో రైతులు రైస్ మిల్లుల వైపు చూస్తున్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో భారీ కుంభకోణాలు

**కంచ గచ్చిబౌలి సూత్రధారి, పాత్రధారి అంతా రేవంత్ రెడ్డినే**



2

- ఆర్థిక నేరానికి తెరలేపిన కాంగ్రెస్ ప్రభుత్వం
- 400 ఎకరాలు పక్కాగా అటవీ భూములే
- దానిపై రుణాలు ఎలా తెచ్చారో చెప్పాలి
- దీనిపై సిబిఐ విచారణ జరగాల్సిందే
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**హైదరాబాద్, (నినాదం):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం, విధ్వంసం, దృష్టి మళ్లించడం అనే 3డీ మంత్రంతో పాలన చేస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రేవంత్ ప్రభుత్వం ఆర్థిక నేరానికి తెరలేపిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో భారీ కుంభకోణాలు

## తెలంగాణ తెచ్చుకుందే ఉగ్యోగాల కోసం

- వరంగల్‌లో మెగా జాబ్ మేళా ప్రారంభించిన మంత్రులు
- త్వరలో అంగన్‌వాడీ ఉద్యోగాల నోటిఫికేషన్ : మంత్రి సీతక్క

**వరంగల్, (నినాదం):** తెలంగాణ తెచ్చుకుంది ఉద్యోగాల కోసమేనని మంత్రి సీతక్క తెలిపారు. వరంగల్ ఎంకే నాయుడు కన్వెన్షన్‌లో శుక్రవారం మెగా జాబ్‌మేళా నిర్వహించగా, మంత్రులు సీతక్క, కొండా సురేఖ

▸▸తరువాయి 2లో



## భారత్, చైనా సుంకాల గొడవ

**భారత్ అప్రమత్తంగానే ఉందన్న జైశంకర్**

న్యూఢిల్లీ, (నినాదం): అగ్రరాజ్యం అమెరికా, చైనా మధ్య వాణిజ్య యుద్ధం కొనసాగుతుంది. దీంతో ప్రపంచం తీవ్ర గందరగోళానికి గురైతుంది. ఇక, ఈ వివాదంపై న్యూఢిల్లీలో జరిగిన కార్నెగీ ఇండియా గ్లోబల్ టెక్నాలజీ సమ్మిట్‌లో భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ మాట్లాడుతూ.. భారతదేశం తన ప్రయోజనాలను కాపాడుకోవడానికి సిద్ధంగా ఉందని అన్నారు.



2




# తమిళనాట మళ్లీ ఎన్నికల పొత్తులు

చెన్నై:వచ్చే ఏడాది జరుగునున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తులపై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా శుక్రవారంనాడు కీలక ప్రకటన చేశారు. తమిళనాడులో అన్నాడీఎంకే–బీజేపీ కలిసి పోటీ చేయాలని ఇరుపార్టీల నేతలు నిర్ణయించినట్టు ప్రకటించారు. ఈ ఎన్నికల్లో జాతీయ స్థాయిలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, రాష్ట్ర స్థాయిలో అన్నాడీఎంకే నేత ఎడప్పాడి కె.పళనిస్వామి నాయకత్వంలో పోటీ– చేయనున్నట్టు– చెప్పారు. అన్నాడీఎంకేతో ఎలాంటా షరతులు, డిమాండ్లు లేకుండానే పొత్తులు కుదుర్చుకున్నట్టు అమిత్‌షా చెప్పారు. అన్నాడీఎంకే అంతర్గత వ్యవహారాల్లో తాము జోక్యం చేసుకోమని, పొత్తుల వల్ల అటు ఎన్డీయేకు, అన్నాడీఎంకే కూడా లబ్ధి చేకూరనుందని తెలిపారు. నియోజకవర్గాల పునర్విజన, నీట్ అంశాలపై అడిగినప్పుడు, అన్నాడీఎంకేతో ఈ అంశాలపై చర్చిస్తామని, అవసరమైతే కనీస ఉమ్మడి ప్రోగ్రాం ఉంటుందని చెప్పారు. డీఎంకే అవినీతి, శాంతిభద్రతల పరిస్థితి, దళిత మహిళలపై అకృత్యాలు వంటి అంశాలపై వచ్చే ఎన్నికల్లో ప్రజలు తీర్పునివ్వనున్నారని అమిత్‌షా అన్నారు. డీఎంకే హయాంలో రూ.39,000 కోట్ల లిక్కర్ స్కామ్, ఇసుక మైనింగ్ స్కామ్, ఎల్కాట్ స్కామ్, ట్రాన్స్‌పోర్ట్ స్కామ్, మనీ లాండరింగ్ స్కామ్‌లు చోటు–చేసుకున్నాయని, తమిళనాడు ప్రజలకు డీఎంకే, ఉదయనిధి స్టాలిన్, స్టాలిన్ సమాధానమివ్వాలన్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే ఘన విజయం తథ్యమని అమిత్‌షా ధీమా వ్యక్తం చేశారు. చెన్నైలో జరిగి ఈ మీడియా సమావేశంలో బీజేపీ నేత కె.అన్నామలై, అన్నాడీఎంకే నేత ఎడప్పాడి పళనిస్వామి పాల్గొన్నారు.

# భారత్, చైనా సుంకాల గొడవ

**న్యూ ఢిల్లీ, (నినాదం):** అగ్రరాజ్యం అమెరికా, చైనా మధ్య వాణిజ్య యుద్ధం కొనసాగుతుంది. దీంతో ప్రపంచం తీవ్ర గందరగోళానికి గురైతుంది. ఇక, ఈ వివాదంపై న్యూఢిల్లీలో జరిగిన కార్నెగీ ఇండియా గ్లోబల్ టెక్నాలజీ సమ్మిట్‌లో భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ మాట్లాడుతూ.. భారతదేశం తన ప్రయోజనాలను కాపాడుకోవడానికి సిద్ధంగా ఉందని అన్నారు. రెండు అతి పెద్ద ప్రపంచ ఆర్థిక వ్యవస్థల మధ్య వాణిజ్య పరంగా నువ్వానేనా అన్నట్లుగా సుంకాల యుద్ధం సాగుతోందన్నారు. జనవరి 20వ తేదీన డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగాఅధికారం చేపట్టిన వెంటనే ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం వాషింగ్టన్‌తో చర్చలను వేగవంతం చేశామని కేంద్రమంత్రి జైశంకర్ అన్నారు. కానీ, ట్రంప్ తన మొదటి పదవీకాలం సమయంలో వాణిజ్య ఒప్పందం కార్యరూపం దాల్చక పోవడంతో ఇండో– అమెరికా వాణిజ్య విధానంపై తీవ్రమవుతున్న అనిశ్చితి నెలకొందన్నారు.

కాగా, ఇప్పుడు మాత్రం ఆ ఒప్పం దాన్ని ఖరారు చేయడానికి ప్రయత్నిస్తోందని తేల్చి చెప్పారు. అయితే, ప్రస్తుతం అమెరికాలో ఆందోళనకర వాతావరణం నెలకొనడంతో.. చర్చల్లో వేగం తగ్గిపోయిందన్నారు. అయితే, యుఎస్–చైనా మధ్య సంబంధాలు చాలా భిన్నంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఇక, 1947లో భారత్ కి స్వాతంత్యం చ్చిన తర్వాత అమెరికా– చైనా మధ్య తీవ్రమైన పోటీ– ఉండేది.. ఆ పోటీ–లో మేము చిక్కుకు పోయామన్నారు.. కా గా, ఇరు దేశాల మధ్య కొనసాగుతున్నది వాణిజ్యం, రాజకీయం, రక్షణ సమస్య కాదు.. ఇది చాలా సున్నితమైన అంశమని భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ వెల్లడిరచారు.

# ట్రిపుల్ ఆర్ పనులు వేగవంతం చేయండి

భవిష్యత్ అవసరాలకు తగినట్లుగా డ్రైపోర్ట్ నిర్మాణానికి రూపకల్పన చేయాలని సూచించారు. ఆర్‌ఆర్‌ఆర్, జాతీయ రహదారులపై సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రత్యేకించి రీజనల్ రింగ్ రోడ్డు, జాతీయ రహదారులపై అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు.ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, శ్రీనివాసరాజు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్–విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణంపై దృష్టి సారించాలని అధికారులకు సీఎం సూచించారు. హైదరాబాద్ మెట్రో విస్తరణపైనా సమీక్షించిన సీఎం.. ఫ్యూచర్ సిటీ– వరకు మెట్రోను విస్తరించాలని నిర్ణయం తీసుకున్నట్లు– చెప్పారు. ఇందుకోసం ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. మెట్రో రెండో దశ ప్రతిపాదనలు, కేంద్రం అనుమతులపైనా సమీక్షించిన సీఎం.. ఇందుకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలన్నారు.

## అభివృద్ధి..వారసత్వం

# లక్ష్యంగా పయనం

కానీ దానికి విరుద్ధంగా తామెప్పుడూ 'సబ్‌కా సాథ్..సబ్‌కా వికాస్' నినాదంతో ముందుకువెళ్తామన్నారు. ప్రస్తుతం ప్రారంభించిన ప్రాజెక్టుల్లో కూడా గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేశామని అన్నారు. వాటిలో 130 తాగునీటి ప్రాజెక్టులు, నాలుగు గ్రామీణ రోడ్లు, 100 కొత్త అంగన్‌వాడీ కేంద్రాలు, 356 గ్రంథాలయాలు, పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉన్నాయని ప్రధాని తెలిపారు. గతంలో పూర్వాంచల్‌లో ఆరోగ్య సౌకర్యాలు తక్కువగా ఉండేవని, కానీ నేడు కాశీ పూర్వాంచల్‌కు ఆరోగ్య రాజధానిగా మారుతోందని ప్రధాని అన్నారు. 70 ఏళ్లు దాటిన ముగ్గురు లబ్ధిదారులకు ఆయుష్మాన్ కార్డులను అందజేశారు. ఇదిలావుంటే వారణాసిలో చోటుచేసుకున్న దారుణ సామూహిక అత్యాచార ఘటన దిగ్భ్రాంతికి గురిచేసింది. 6 రోజుల్లో 23 మంది వ్యక్తులు.. 19 ఏళ్ల యువతిపై అత్యాచారానికి పాల్పడిన అమానవీయ ఘటన ఇటీవల వెలుగుచూసిన సంగతి తెలిసిందే. ఇది ప్రధాని మోదీ దృష్టికి చేరడంతో ఆయన ఆరా తీశారు. శుక్రవారం వారణాసి కలెక్టర్, పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మోదీ వారణాసిలో పర్యటించిన సందర్భంగా ఇటీవల జరిగిన అత్యాచార ఘటన గురించి జిల్లా మేజిస్ట్రేట్, పోలీస్ కమిషనర్, డివిజినల్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. మార్చి 29వ తేదీన బాధిత యువతి కొంతమంది స్నేహితులతో కలిసి బయటకు వెళ్లింది. ఆమె తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో సామూహిక అత్యాచారం గురించి వెలుగులోకి వచ్చింది. పోలీసులకు ఆ యువతి వెల్లడిరచిన వివరాల ప్రకారం.. కొందరు యువకులు తనను పలు హోటళ్లకు, హుక్కా బార్లకు తిప్పుతూ అత్యాచారానికి పాల్పడ్డారని చెప్పింది. దర్యాప్తు జరిపిన పోలీసులు తొమ్మిది మందిని అరెస్టు చేశారు. కోర్టు వారిని జ్యుడీషియల్ కస్టడీకి పంపింది.

# అసెంబ్లీలో ఫూలే విగ్రహం ఏర్పాటు

## సిపిఎం మద్దతు కోరిన ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్, : బహుజనుల సాధికారతకు ప్రతీకగా పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ప్రతిష్టించాలని బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. అసెంబ్లీలో పూలే విగ్రహ ఏర్పాటు సాధనకై అనేక కార్యక్రమాలు చేపట్టి ప్రజల మద్దతు కూడగట్టామన్నారు. రిజర్వేషన్లకు 50 శాతం పరిమితి అడ్డంకి తొలగిపోయిందని చెప్పారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమలుతో తొమ్మిది రాష్ట్రాల్లో 50 శాతానికి పైగా రిజర్వేషన్లు అమలవుతున్నాయని, అందువల్ల బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును కేంద్రం ఆమోదించాలన్నారు. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి చేయాలన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా హైదరాబాద్ మింట్ కాంపౌండ్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహ ఏర్పాటు–కు సీపీఎం కార్యదర్శి జాన్ వెస్లీ మద్దతు కోరారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. తక్షణమే ప్రధానమంత్రి అపాయింట్‌మెంట్ తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢల్లీ తీసుకెళ్లాలన్నారు. కుల గణన వివరాలను గ్రామ పంచాయతీల వారీగా బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు– చేయాలన్న ఎమ్మెల్సీ కవిత ప్రతిపాదన అభినందనీయమని సీపీఎం కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. కవిత పోరాటానికి పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామని చెప్పారు. కుల అసమానతలను నిర్మూలించకుండా దేశం అభివృద్ధిలో ముందుకు వెళ్లదని తమ నమ్మకమని తెలిపారు. కుల అసమానతలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన పూలే విగ్రహం అసెంబ్లీలో ఏర్పాటు– చేయాల్సిందేనని అన్నారు. ఎమ్మెల్సీ కవిత డిమాండ్ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కులగణన వివరాలను బహిర్గతం చేయాలన్నారు. దేశవ్యాప్తంగా కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# తెలంగాణను లూటీ చేసిన కెసిఆర్ కుటుంబం

**హైదరాబాద్, (నినాదం):** ఫార్ములా ఈ రేసు కేసులో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏదో ఒక రోజు అరెస్ట్ కాక తప్పదని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ దోపిడీని భరించ లేకనే కాంగ్రెస్ పార్టీని తెలంగాణ ప్రజలు గెలిపించారన్నారు. గత పదేండ్లలో జరిగిన భూ దోపిడీపై విచారణ జరపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తానని ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కేసీఆర్ కుటుంబంపై సీబీఐతో విచారణ జరపాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. హెచ్‌సీయూ అంశానికి కేటీఆర్ అరెస్ట్‌కు లింక్ పెట్టడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. కేటీఆర్ మాట్లాడే మాటలకు చిన్న పిల్లలు సైతం నవ్వుకుంటున్నారన్నారు. పదేండ్లలో భూ దోపిడి చర్చకు సిద్ధమా?.. దమ్ము ధైర్యముంటే చర్చకు రండంటూ కేటీఆర్‌కు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా సవాల్ విసిరారు. కరప్షన్‌కి కేరాఫ్ అడ్రస్ కేసీఆర్ కుటుంబమని ఆయన అభివర్ణించారు. లిక్కర్ స్కాం చేసింది కూడా కేసీఆర్ కుటుంబమేనని ఆయన గుర్తు చేశారు. అడ్డమైన వాళ్లు వచ్చి మాట్లాడుతున్నారని.. ఈ మాటలను నమ్మకండంటూ తెలంగాణ ప్రజలకు పీసీసీ చీఫ్ సూచించారు. కేటీఆర్ ఇంతగా దిగజారుతాడా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. చాలా తక్కువ సమయంలో అత్యంత ఎక్కువ ధనం దోపిడి చేసింది కేసీఆర్ కుటుంబమేనని ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ గుర్తు చేశారు. బిల్లీ రావుతో కేటీఆర్ ఒప్పందం చేసుకున్నాడని పేర్కొన్నారు.

కేటీఆర్ గుంటూరులో ఏం చదువు నేర్చుకున్నాడో అర్థం కావడం లేదన్నారు. సగం సగం తెలుసుకొని రాజకీయ లబ్ది కోసం కేటీఆర్ మాట్లాడుతారంటూ ఎద్దేవా చేశారు. బీసీ కుల గణన వల్ల బీఆర్‌ఎస్ పార్టీలో వణుకు పుట్టిందన్నారు. బీఆర్‌ఎస్ పదేండ్లలో ఎన్నివేల ఎకరాలను కొల్లగొట్టారో తెలియదా? అంటూ ఆ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు.రైతులు బాగు పడుతుంటే కేటీఆర్‌కి కడుపు నొప్పి వస్తోందని ఎద్దేవా చేశారు. ఏఐ టెక్నాలజీతో వీడియోలు చేయించి తప్పుడు సంకేతాలు ప్రజల్లోకి పంపారంటూ బీఆర్‌ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. తెలంగాణకి ఉద్యోగాలు రాకూడదా? అంటూ బీఆర్‌ఎస్ నేతలు సూటిగా ప్రశ్నించారు.

# బిసిల అభ్యున్నతికి అందరం కృషి చేస్తున్నాం

**ఏలూరు, (నినాదం):** టిడిపికి మొదటి నుంచీ వెన్నెముక బీసీ వర్గాలేనని ఎపి సిఎం చంద్రబాబు అన్నారు. తనతో పాటు ప్రధాని మోడి, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ కలిసి వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని చెప్పారు. ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం వడ్లమానులో బీసీ వర్గాలతో నిర్వహించిన ప్రజావేదికలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ ... బీసీలకు కార్పొరేషన్లు పెట్టి ఆయా వర్గాలకు మేలు చేస్తున్నామన్నారు. ఎన్టీఆర్ హయాంలో బీసీ గురుకులాలు వచ్చాయని తెలిపారు. విదేశాల్లో చదువుకునే వారికి రూ.15 లక్షల సాయం అందిస్తున్నామన్నారు. సివిల్స్, గ్రూప్స్ రాసేవారికి అండగా ఉన్నామన్నారు. అమరావతిలో సివిల్స్ కోచింగ్ కేంద్రం ఏర్పాటు– చేస్తున్నామని వెల్లడిరచారు. బ్యాచ్‌కు 500 మందికి చొప్పున శిక్షణ ఇస్తామన్నారు. ఆదరణ–3 కింద ఏటా రూ.వెయ్యి కోట్లు– ఖర్చు చేస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. నేతన్నలకు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నామన్నారు. ఇల్లు కట్టుకునే వెనుకబడిన వర్గాలకు అదనంగా రూ.50వేలు ఇస్తామన్నారు. ఎస్సీల ఇళ్లకు ఉచితంగా సోలార్ ప్యానల్స్ మంజూరు చేస్తున్నామని చంద్రబాబు ప్రసంగించారు. మహాత్మా జ్యోతిరావు పులే జయంతి కార్యక్రమంలో భాగంగా సీఎం అక్కడికి వెళ్లారు. గ్రామంలో కులవృత్తులు చేసుకునేవారి ఇళ్లకు వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన నక్కబోయిన కోటయ్య ఇంటితో పాటు ఆయన పశువుల పాకను పరిశీలించారు. అనంతరం బీసీ వర్గానికి చెందిన బత్తుల జగన్నాథం క్షౌరశాలను చంద్రబాబు పరిశీలించి ఆయనతో మాట్లాడారు.

జగన్నాథం ఆర్థిక పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అత్యాధునిక పరికరాలతో కూడిన కిట్‌ను ఆయనకు సీఎం బహూకరించారు. అనంతరం ఆగిరిపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులోని ప్రజావేదిక వద్దకు సీఎం చంద్రబాబు చేరుకున్నారు. మహాత్మా జ్యోతిబా పులే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ తర్వాత అక్కడ వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. మంత్రి పార్థసారథి ఆధ్వర్యంలో యాదవ సంఘం నేతలు సీఎంకు గొర్రె పిల్లను బహూకరించారు. అంతకుముందు హెలిప్యాడ్ వద్ద సీఎంకు మంత్రులు పార్థసారథి. సవిత, పలువురు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. సీఎంను చూసేందుకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో భారీ కుంభకోణాలు

జరుగు తున్నాయని చెప్పారు. కంచ గచ్చిబౌలిలో జరిగిన పర్యావరణ విధ్వంసాన్ని చూసి దేశం మొత్తం విస్తుపోయిందన్నారు. ఆ 400 ఎకరాలు అటవీ భూమేనని, సుప్రీంకోర్టు తీర్పుల ఆధారంగా ఆ విషయాన్ని చెబుతున్నానని స్పష్టం చేశారు. హెచ్‌సీయూ భూముల వెనుక 10 వేల కోట్ల ఆర్థిక కుంభకోణం ఉందన్నారు. కుంభకోణానికి కర్త, కర్మ, క్రియ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటూ ఆరోపించారు. మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి అన్నీ తెలిసే భారీ ఆర్థిక నేరానికి పాల్పడ్డారని మండిపడ్డారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంతో దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తోందన్నారు. ఒక బీజేపీ ఎంపీ సహకారంతో ఈ స్కామ్ చేస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో ట్రస్ట్ ఎడ్వైజెర్స్ ఇన్వెస్ట్మెంట్ అనే కంపెనీ రేవంత్ రెడ్డికి బ్రోకరిజం చేసిందన్నారు. అందుకు గాను .. సదరు కంపెనీకి రూ.170 కోట్లు లంచం ఇచ్చారన్నారు. సుప్రీంకోర్టు తీర్పులు, ఆర్బీఐ గైడ్‌లైన్సులను తుంగలో తొక్కారని చెప్పారు. అటవీ భూమిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తాకట్టు పెట్టిందన్నారు. అటవీ భూమిని తాకట్టు పెట్టడం, అమ్మే అధికారం ప్రభుత్వానికి కూడా లేదన్నారు. వాల్టా, ఫారెస్టు చట్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఉల్లంఘించింది. బీజేపీ ఎంపీ సారధ్యంలోనే బ్రోకరేట్ కంపెనీ తీసుకొచ్చారు. ఆ ఎంపీకి రేవంత్ అనుచితి లబ్ధి చేకూరుస్తున్నారు. త్వరలోనే ఆ బీజేపీ ఎంపీ ఎవరో చెబుతానన్నారు. ఈ వ్యవహారంపై కేంద్ర దర్యాప్తు సంస్థలకు లేఖ రాస్తున్నట్లు వెల్లడిరచారు. కేంద్రం, ఆర్బీఐ, సీబీఐ, సెబీ, ఎస్ఎఫ్ఐవో దర్యాప్తు చేయాలని కోరుతున్నాం. 400 ఎకరాలకు టీ–జీఐఐసీకి యజమాని కాదు. తమది కాని భూమిని టీ–జీఐఐసీ తాకట్టు– పెట్టింది. మోసపూరిత భూమిని తాకట్టు పెట్టుకుని బ్యాంకు రుణం ఇచ్చింది. 400 ఎకరాల భూమి విలువ రూ.5,239 కోట్లు– అని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ చెబుతున్నది. అదే భూమి విలువ రూ.30 వేల కోట్లు– అని రెవెన్యూ శాఖ చెప్పింది. లేని భూమి ఉన్నట్లు చూపి లోన్ తీసుకోవాలని చూశారు. భయంకరమైన ఆర్థిక దోపిడీకి రేవంత్ రెడ్డి పాల్పడుతున్నారు. తమది కాని భూమిని టీ–జీఐఐసీ ఎలా తాకట్టు పెట్టుందని కెటిఆర్ ప్రశ్నించారు. ప్రధానమంత్రి, కేంద్ర ఆర్థికమంత్రికి తెలియకుండా ఈ వ్యవహారం జరిగిందన్నారు. కేంద్రానికి చిత్తశుద్ధి ఉంటే వెంటేనే సీవీసీ, సీబీఐ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కేంద్రం స్పందించకుంటే కాంగ్రెస్, బీజేపీ మధ్య ఒప్పందం ఉన్నట్లే అంటూ వ్యాఖ్యలు చేశారు. ఆర్బీఐ నిబంధనలు పాటించకుండా.. 10వేల కోట్లు తెచ్చారన్నారు. లిటిగేషన్ భూమికి ఐసీఐసీఐ బ్యాంకు ఎలా లోన్ ఇచ్చిందని ప్రశ్నించారు. ఫీల్డ్ విజిట్ చేయకుండానే బ్రోకర్ ఆధారంగా బ్యాంక్ ప్రభుత్వానికి రుణం ఇచ్చిందని కేటీఆర్ పేర్కొన్నారు.

## కూతురిని చంపిన

# తల్లికి ఉరి శిక్ష



## క్షుద్రపూజల కోసం ఘాతుకం

- మోతె మండలం 2021లో ఘటన
- గుప్తనిధులకోసం గతంలోనూ భర్త హత్యకు కుట్ర
- సూర్యాపేట కోర్టు సంచలన తీర్పు




**కోదాడ/మోతే, ఏప్రిల్ 11(నినాదం న్యూస్):** మూఢనమ్మకాల మాయలో పడి నరబలి కోసం కన్న కూతురిని చంపిన తల్లిని చనిపోయేంతవరకు ఉరితీయాలని సూర్యాపేట జిల్లా మొదటి అదనపు సెషన్స్ కోర్టు సంచలన తీర్పించింది. ఏప్రిల్ 2021 లో, కోదాడ పోలీస్ డివిజన్, మోతే పోలీస్ స్టేషన్ పరిధిలోని మేకలపాటి తండాలో నిందితురాలు అయిన బానోతు భారతి అలియాస్ లాస్య (32), తనకున్న సర్పదోషాన్ని తొలగించుకునేందుకు క్షుద్ర పూజకు తన కన్న కూతురును నరబలిగా ఇచ్చేందుకు ఏడు నెలల వయస్సు గల ముక్కుపచ్చలారని తన కూతురును దారుణంగా కత్తితో గొంతు కోసి హత్య చేసింది. ఈ కేసులో అప్పటి మోతె యస్ ఐ ప్రవీణ్ కుమార్ (ఇప్పుడు మునగాల యస్ ఐ) ఫిర్యాదు వచ్చిన వెంటనే స్పందించి, పకడ్బందీగా ఎఫ్ ఐ ఆర్ నమోదుచేసి ప్రాథమిక దర్యాప్తు చేపట్టి తదుపరి అప్పటి మునగాల సి ఐ ఆంజనేయులుకు కేసును అప్పగించారు. తాను దర్యాప్తు పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ వేసారు కేసులో సాక్షుల వాంగ్మూలాలు మరియు భౌతిక సాక్ష్యాధారాల్ని పరిగనణలోకి తీసుకొని ఈ కేసును అరుదైన కేసులలో బహు అరుదైనదిగా భావిస్తూ సూర్యాపేట జిల్లా మొదటి అదనపు సెషన్స్ కోర్టు జడ్జి డా. శ్యామా శ్రీ ,కన్న కూతురిని హతమార్చిన నిందితురాలైన భారతికి ఉరి శిక్ష విదిస్తూ తీర్పును ఇచ్చారు.

**ప్రత్యేక శ్రద్ధ వహించిన పోలీసులు...**

దారుణమైన ఈ సంచలనాత్మక కేసు విచారణ మొదలయినప్పటి నుండి కేసుకున్న ప్రాధాన్యత దృష్ట్యా, జిల్లా యస్ పి శ్రీ కొత్తపల్లి నరసింహ ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతిరోజు కోదాడ డి యస్ పి శ్రీధర్ రెడ్డి, మునగాల సి ఐ రామకృష్ణ రెడ్డి, మోతే యస్ ఐ యాదవేంద్రలకు తగు సూచనలు సలహాలు ఇస్తూ పబ్లిక్ ప్రాసిక్యూటర్ యన్ సవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో విజయవంతంగా ప్రాసిక్యూషన్ విచారణ చేసి కోర్టు ముందు పూర్తీ సాక్ష్యాధారాలతో కేసును నిరూపించారు. నిందితురాలైన భారతికి శిక్షాస్మృతిలోని అతి పెద్ద శిక్షైన ఉరి శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ కేసు విచారణలో కోర్ట్ లైసన్ ఆఫీసర్ జి. శ్రీకాంత్, మోతె సిడిఓ పిసి నాగరాజు ప్రత్యేక కృషి చేసారు.ఈ కేసు అనంతరం కూడా నిందితురాలైన భారతి మరోమారు తన భర్త పై హత్యాయత్నం చేసింది. అట్టి కేసులో కూడా హుజుర్ నగర్ సబ్ కోర్టు సదరు నిందితురాలు భారతికి ఏడాది జైలు శిక్ష విధించింది.

**ప్రజల మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలి....**

ఆధునిక యుగంలో వేగంగా ముందుకు దూసుకెళ్తున్న ఈ కాలంలో ప్రజలు ఈ మూఢ నమ్మకాలకు దూరంగా ఉండాలని జిల్లా యస్ పి శ్రీ కొత్తపల్లి నరసింహ, ఐ పి యస్ కోరారు. పోలీస్ కళాజాతా బృందాలతో మారుమూల గ్రామాలు, ముఖ్యంగా గిరిజన తండాలలో "ప్రజా భరోసా" కార్యక్రమం ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేసే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.

# ఐమాక్స్ సమీపంలో పూలే విగ్రహం

ఈ మేరకు నెక్లెస్ రోడ్ ఐమాక్స్ సమీపంలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహ ఏర్పాటుకు స్థలాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. సీఎంతో పాటు– స్థల పరిశీలనలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, జీహెచ్‌ఎంసీ మేయర్ విజయలక్ష్మి , మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, బీసీ సంఘాల నేతలు జాజుల శ్రీనివాస్ గౌడ్, తదితరులు ఉన్నారు. ఇక్కడ ఉన్న స్థలంలో విగ్రహ ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులకు సిఎం సూచించారు. స్థలం సర్వే చేసి పూర్తి స్థాయి ప్రణాళికలతో నివేదికను అందించాలని అధికారులను సిఎం ఆదేశించారు. అలాగే భవిష్యత్‌లో ట్రాఫిక్ తదితర సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుని డిజైనింగ్ చేయాలని అధికారులకు సూచించారు.



# నదిలో కుప్పకూలిన హెలికాప్టర్

న్యూయార్క్: అమెరికాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. న్యూయార్క్‌లో ఓ పర్యటక హెలికాప్టర్ ప్రమాదవశాత్తూ నదిలో కుప్పకూలిన ఘటనలో ఓ టెక్ కంపెనీ సీఈఓ, ఆయన కుటుంబం దుర్మరణం పాలయ్యింది. అమెరికా కాలమానం ప్రకారం గురువారం మధ్యాహ్నం ఈ ఘటన చోటు–చేసుకుంది. ఈ ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఈ ఘటనపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జర్మనీకి చెందిన దిగ్గజ సీమెన్స్ కంపెనీ స్పెయిన్ విభాగ అధిపతి, సీఈఓ అగస్టిన్ ఎస్కోబార్ తన కుటుంబంతో కలిసి న్యూయార్క్ పర్యటనకు వచ్చారు. వీరు ప్రయాణిస్తున్న హెలికాప్టర్ హడ్సన్ నది మీదుగా వెళ్తున్న సమయంలో ప్రమాదానికి గురైంది. గింగిరాలు తిరుగుతూ నదిలో తలకిందులుగా పడిపోయింది. అనంతరం మంటలు చెలరేగడంతో హెలికాప్టర్‌లో ఉన్న ఆరుగురు మృతి చెందారు. వీరిలో ఎస్కోబార్, ఆయన భార్య, ముగ్గురు పిల్లలతో పాటు పైలట్ కూడా ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడిరచారు. ప్రమాదానికి గురైన బెల్ 206 చాపర్‌ను న్యూయార్క్ హెలికాప్టర్ టూర్స్ విభాగం సైట్ సీయింగ్ కోసం వినియోగిస్తోంది. సమాచారం అందుకున్న రెస్క్యూ సిబ్బంది ఘటనా స్థలంలో బోట్ల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు. హెలికాప్టర్ తలకిందులుగా పూర్తిగా నీళ్లలో కూరుకుపోయిందని వెల్లడిరచారు. గాల్లో ఉండగానే హెలికాప్టర్‌లోని ఒక భాగం విరిగిపోయిందని అధికారులు పేర్కొన్నారు.

# మాతృభాషకు విద్యార్థులను దూరం చేయొద్దు

హైదరాబాద్: ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. విద్యార్థులను మన మాతృభాషకు దూరం చేయడం మంచిది కాదు. సంస్కృతాన్ని బోధించడంలో తప్పు లేదు.. అదే సమయంలో మనదైన సంస్కృతిని అందిపుచ్చుకునే దిశగా అమ్మ భాష ఆలంబనగా నిలుస్తుంది. అందుకే జాతీయ విద్యావిధానం – 2020 సైతం దానికి ప్రాధాన్యత ఇచ్చింది. ఈ స్ఫూర్తిని అందిపుచ్చుకుని, విద్యార్థులను మాతృభాషకు మరింత చేరువ చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆకాంక్షిస్తున్నానని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.

# తెలంగాణ తెచ్చుకుందే ఉగ్యోగాల కోసం

ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. మెగా జాబ్‌మేళాకు భారీ స్పందన వచ్చిందని అన్నారు. భారీ సంఖ్యలో నిరుద్యోగులు తరలివచ్చారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 60వేల ఉద్యోగాలు ఇచ్చిందని గుర్తుచేశారు. త్వరలో అంగన్‌వాడీ ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేస్తామని తెలిపారు. ఇలాంటి జాబ్‌మేళాను నిరుద్యోగులు ఉపయోగించుకోవాలని సూచించారు. అవకాశాలు వస్తే వాటిని వదులుకోవద్దని అన్నారు. తల్లిదండ్రులకు భరోసా కల్పించాలని చెప్పారు. సొంత ఊరు దాటితేనే.. భవిష్యత్తు బంగారం అవుతుందని మంత్రి సీతక్క తెలిపారు.60 కంపెనీల ద్వారా 11వేల ఉద్యోగాలు కల్పిస్తున్నామని మంత్రి కొండా సురేఖ తెలిపారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఎన్నికల ముందు తాము చెప్పామని.. అందులో భాగంగానే ఈ జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్‌పై ప్రత్యేక దృష్టి సాధించారని చెప్పారు. గత కేసీఆర్ ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలపై పదేళ్లుగా నిర్లక్ష్యంగా వ్యవహారించిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 60వేల ఉద్యోగాలు కల్పించామని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఉద్యోగం రావాలంటే కష్టం.. అందుకే ఇలాంటి జాబ్‌మేళాను నిర్వహించామని తెలిపారు. ప్రతిభ ఆధారంగానే ఉద్యోగం దక్కుతుందని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

# భగ్గుమన్న బంగారం ధరలు

## మేలిమి బంగారం రూ.96,450కు చేరిక

**న్యూఢిల్లీ, (నినాదం):**

బంగారం ధర మళ్లీ భగ్గుమంది. అంతర్జాతీయంగా ఆర్థిక ఉద్రిక్తతలతో పసిడి ధర చుక్కలనంటుతోంది. అమెరికా, చైనాల మధ్య సుంకాల పోరు రోజు రోజుకూ తీవ్రమవుతున్న నేపథ్యంలో పసిడికి పెట్టుబడులు మళ్లుతున్నాయి. దీంతో దేశ రాజధాని దిల్లీలో 10 గ్రాముల మేలిమి పసిడి ధర రూ.6250 పెరిగి శుక్రవారం రూ.96,450కు చేరింది. సాయంత్రం 6 గంటల సమయానికి హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో రూ.96,430 స్థాయి వద్ద ట్రేడయ్యింది. అంతర్జాతీయంగా ఔన్సు (31.10 గ్రాము) బంగారం ధర 3,223 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఇంట్రాడేలో 3,237 డాలర్లకు చేరుకుంది. దీన్ని అనుసరించి దేశీయంగా 10 గ్రాముల మేలిమి (24 క్యారెట్లు ) బంగారం ధర రూ.96 వేల మార్కు దాటింది. 99.5 స్వచ్ఛత కలిగిన బంగారం కూడా రూ.96 వేలు పలుకుతోంది. వెండి కిలో రూ.95,500 పలుకుతోంది. వాణిజ్య యుద్ధ భయాలతో ఏప్రిల్ 2న బంగారం ఔన్సు అంతర్జాతీయంగా 3200 డాలర్లను తాకింది. తర్వాత లాభాల స్వీకరణతో కాస్త తగ్గుముఖం పట్టింది. అయితే, ఇతర దేశాలపై విధించిన టారిఫ్‌లను తాత్కాలికంగా నిలుపుదల చేసిన ట్రంప్.. చైనాపై మాత్రం కొనసాగించారు.ఈ పరిణామాలు వాణిజ్య, ఆర్థిక అనిశ్చితులకు కారణమయ్యాయి. దీంతో మాంద్యం భయాలు నెలకొన్నాయి. డాలర్ ఇండెక్స్ నూరు డాలర్లకు దిగువకు చేరడం పసిడికి మరింత డిమాండ్ పెంచింది. సెంట్రల్ బ్యాంకులు కూడా పెద్ద మొత్తంలో బంగారం నిల్వలను పెంచుకుంటుండడంతో పుత్తడి ధరకు రెక్కలు రావడానికి కారణమని విశ్లేషిస్తున్నారు.



నినాదం
శనివారం । తెలంగాణ
12 ఏప్రిల్ 2025
www.ninadam.co.in

**IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT COURT: AT: L.B.NAGAR**

**S.O.P.No. 09 OF 2025**

Between:
1.Sri V. Rajasekhar
2. Tetali Veerabhadra Padmaja
.....Petitioners

And
The Post Master and 3 others

To
ALL CONCERNED
............Respondents

Whereas the above named petitioners filed above for grant of Succession certificate under section 372 of The Indian Succession Act in respect of amounts/shares left by deceased Sri V. Gangadhar Rao. The Hon'ble court ordered to issue summons to All Concerned for appearance in the matter for objections. It is informed to "ALL CONCERNED " to appear before the above said court on 23-4-2025 at 10.30 am either in person or through your counsel along with required documents, if any objections for granting succession certificate otherwise the matter will be decided in your absence.

**//By order of the court//**
Sd/-
K. Parvathi
Advocate
Saradanagar,
Malkajgiri
Hyderabad-500047
Ph: 9949884313

**IN THE COURT OF THE HONBLE VII ADDL.J.F.C.M.-CUM-ADDL. JUNIOR CIVIL JUDGE: R.R.DISTRICT AT HAYATHNAGAR**
**O.S.No. 241 of 2025**
Between:
Smt. K. Lalitha Kameswari & 2 others
... Plaintiffs
And
B. Bhoopal Reddy & Others
... Defendants
To:
All Concerned
.... Defendant No.2

Please take notice that the above-named Plaintiffs Smt. K. Lalitha Kameswari & 2 others has filed the above said suit for Declaration of Legal Heirs and Successors of Late Karra Subrahmanya Sastry S/o.Late Karra Peda Satyanarayana who died on 07-02-2012, in respect of All that Open Plot bearing No.219, in survey nos.96, 97, 103 admeasuring 300 sq. yards, situated at Kuntloor Village, Kuntloor Grampanchayath, Abdullapurmet Mandal (Erstwhile Hayathnagar Mandal), Hyd. East, Ranga Reddy District and bounded by: NORTH: Plot No.218, SOUTH: Plot No.220, EAST: Proposed Road, WEST: P.S.Puram Extension.

That the above case is posted to 05-05-2025, before the above Hon'ble Court and if anybody is having any claim over the relief claimed in the said suit, they may appear on the above mentioned date, before the above mentioned Court at 10.30 a.m., either in person or through Counsel and in the absence of any such objection, the Honble Court shall proceed further, as per law.

**(BY THE ORDER OF THE HON'BLE COURT)**
Sd/-
E. VENUGOPAL
Advocate to Plaintiffs
Vanasthalipuram, Hyderabad-70.
Phone: 9848870359

**IN THE HON'BLE COURT OF THE HONBLE III JUNIOR CIVIL JUDGE COURT, MALKAJGIRI DISTRICT COURT AT KUSHAIGUDA**
**L.A. No. 89 OF 2025**
IN
**O.S. No. 793 OF 2022**
Between:
Canara Bank, a Scheduled Bank
Rep. by its Branch Manager,
Address for communication being Canara Bank. H.No. 29-1456/4, Lakshmi Nagar, Sainadhpuram, Neredmet, Hyderabad-500056.
**...Petitioner/Plaintiff**
AND
M/s. Sahasra Traditions,
Rep. by its Prop: Smt. Boppana Swapna, Flat No.203, Sri Manikanta Towers, Officers Colony, Dr. A.S. Rao Nagar, ECIL Post, Hyderabad-500062.
**...Respondent/Defendant**
To,
**M/s. Sahasra Traditions,** Rep. by its **Prop: Smt. Boppana Swapna,** Flat No.203. Sri Manikanta Towers, Officers Colony, Dr. A.S. Rao Nagar, ECIL Post, Hyderabad-500062.
Please take notice that my client Canara Bank, a Scheduled Bank, Rep. by its Branch Manager, Address for communication being Canara Bank, H.No. 29-1456/4, **Lakshmi Nagar, Sainadhpuram, Neredmet**, Hyderabad-500056 has filed original suit bearing OS No. 793 of 2022 in the Hon'ble III Junior Civil Judge Court, Malkajgiri District Court, at Kushaiguda against you wherein you have taken loan from my client and balance amount of Rs.17,53,405.82 paisa at the rate of interest of 9.95% per annum.
As the Notice sent to your known address has been returned, the Hon'ble Court was pleased to permit my dient to serve Notice to you by way of substituted service. You are therefore required to take note of the same and cause appearance on 17.04.2025 either in person or through your advocate.

**// BY ORDER OF THE COURT //**
**Ch. T. Sreerama Murty,**
**Ch. Satish, Advocates**
Plot Nos. 269,
Road No. 5M,
Krishna Nagar Colony,
Moula-ali,
Hyderabad-500040.
Ph: +91 91829 68593.

# కొనుగోలులో కొర్రీలు..!

- పచ్చిగా, డ్రైగా ఉన్నా నిరాకరణ..!
- కొన్ని వెరైటీలను కొనుగోలు చేయని మిల్లర్లు
- నాణ్యత సాకుతో ధర తగ్గింపు
- పట్టించుకోని అధికారులు.. నష్టపోతున్న అన్నదాతలు



**కోదాడ (నినాదం):** ఆరుగాలం శ్రమించి రైతన్న గంపెడాశతో ధాన్యం పండిస్తే.. మిల్లర్లు సిండికేట్ అయ్యి అన్నదాతను నిలువునా దోపిడీ చేస్తున్నారు. విత్తనం చల్లింది మొదలు కోత కోసే వరకూ పంటను కంటికి రెప్పలా కాపాడుకున్న రైతన్న కు చివరకు పండించిన ధాన్యాన్ని అమ్ముకునే సమయంలో మిల్లర్లు చుక్కలు చూపిస్తున్నా రు. అంతా ఒక్కటై తేమ, పచ్చగింజ, పూర్తిగా ఆరిపోయాయి.. అంటూ రకరకాల కారణాలు చూపుతూ క్వింటాకు రూ.300 వరకు ధర తగ్గించి రైతు కష్టాన్ని సొమ్ము చేసుకుంటున్నా రు. అకాల వర్షాలు, మబ్బుల వాతావరణం, కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాల లేమి కారణాల తో రైతులు రైస్ మిల్లుల వైపు చూస్తున్నారు. ఇదే అదునుగా భావించిన వ్యాపారులు కనికరం లేకుండా వారిని కన్నీళ్లు పెట్టిస్తున్నారు. అటు పాలకులు, ఇటు అధికారులు పట్టించుకోకపోవడంతో రైతన్న దిక్కుతోచని పరిస్థితుల్లో కోట్టుమిట్టాడుతూ భారీ నష్టాన్ని చవిచూడాల్సిన పరిస్థితి నెలకొంది. సంక్షేమం మాట అటుంచి పండించిన పంటకు గిట్టుబాటు ధర దక్కేలా చూడాలని వేడుకుంటున్నా పరిస్థితి మాత్రం మారడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. మొత్తానికి మిల్లర్లు సిండికేట్ కావడం ధాన్యం ధరకు చేటుగా మారిందనడంలో ఎలాంటి సందేహం లేకుండాపోయింది.వానా కాలంలో వర్షాలు బాగా కురువడంతో భూగర్భ జలాలు బాగా పెరిగి జిల్లాలో సాగర్ కాల్వ, చెరువులు, కుంటలు, బావులు, బోర్ల కింద భారీగా వరి సాగయ్యింది. ఉమ్మడి నల్ల గొండ జిల్లా వ్యాప్తంగా 12.85 లక్షల ఎకరాలు వరి సాగు చేయగా సుమారు 30 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా దిగుబడి వస్తున్నట్లు వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. .

**పచ్చగింజ పేరుతో తక్కువ ధరకే కొనుగోలు...**

ఉమ్మడి జిల్లాలో మిర్యాలగూడ పట్టణంలో వందల సంఖ్యలో రైస్ మిల్లులు ఉన్నాయి. రైతులకు అందుబాటులో ఉండడంతో వాటిలోనే ధాన్యాన్ని విక్రయించేందుకే రైతులు మొగ్గు చూపుతున్నారు.ధాన్యం ట్రాక్టర్లు రాక ఎక్కువగా ఉంటే రైస్ మిల్లు వ్యాపారులు వాట్సాప్ ద్వారానే సంకేతాలు ఇచ్చుకొని ఆరోజు ఏ ధర వరకు కొనుగోలు చేయాలనేది నిర్ధారించుకొని సిండికేట్ మారి రైతులను దోచుకుంటున్నారు. హెచ్ఎంటీ రకం ధాన్యాన్ని రూ.2100 నుంచి రూ.2200 వరకే అత్యధికంగా కొనుగోలు చేస్తున్నారు. ధర పెంచాలని రైతులు అడిగితే ధాన్యంలో పచ్చగింజ ఉంది. మాకు అవసరం లేదు. మీకు ఇష్టం ఉన్న చోట అమ్ముకోపో అని వ్యాపారులు బెదిరిస్తున్నారు. దీంతో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో వ్యాపారులు ఆడిగిన ధరకే ధాన్యాన్ని వ్యాపారులకు అప్పజెప్పి వెళ్తున్నారు. కాగా మరికొంత మంది రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఎన్ని మిల్లుల వద్దకు తీసుకెళ్లినా కొనుగోలు చేసే పరిస్థితి లేదని రైతులు వాపోయారు.

**పది రోజుల క్రితం రూ.2400 నుంచి రూ.2500...**

పది రోజుల క్రితం మిర్యాలగూడ పరిసర ప్రాంతాల రైస్ మిల్లుల్లో కావేరి చింట్లూ, హెచ్ఎంటీ ధాన్యం రకానికి రూ.2400 నుంచి రూ.2500 వరకు ధర పెట్టి కొనుగోలు చేశారు. ఎప్పుడైతే దాన్యం మిల్లుల వద్దకు అత్యధికంగా వస్తుందో ఆరోజు వెంటనే ధరలను తగ్గించేస్తున్నారు. వ్యాపారులంతా సిండికేట్గా మారడంతో రైతులు అధిక ధర కోసం ఎన్ని మిల్లుల వద్దకు వెళ్లినా కూడా అంతా ఒక్కటే ధర చెప్పడంతో ఏదో ఒక చోట రైతు విసిగిపోయి తక్కువ ధరకు అమ్ముకొని వెళ్తున్నారు.10 రోజుల క్రితం రూ.2600కు పైగా ధర వేచ్చించి కొనుగోలు చేసిన వ్యాపారులు వారం వ్యవధిలోనే రూ.2100 నుంచి రూ.2200 లకే ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. రూ.2300 ధరను కొద్ది మందికి మాత్రమే చెల్లిస్తున్నారు. మొత్తం మీద ఎక్కువ మొత్తంలో ధాన్యాన్ని రూ.2200 వరకే కొనుగోలు చేసి రైతులను నిలువునా దోచుకుంటున్నారు.

**ఆంధ్రా ధాన్యం జోరుగా కొనుగోలు...**

ఒకవైపు నాగార్జునసాగర్ ఆయకట్టు నుంచి జోరుగా ధాన్యం వస్తున్నా కాని రైస్ మిల్లర్లు ఆంధ్రా ధాన్యాన్ని కూడా జోరుగా కొనుగోలు చేస్తున్నారు. ఏపీ నుంచి నంద్యాల, కర్నూలు జిల్లాల నుంచి సన్నధాన్యం లారీల ద్వారా అధికంగా వస్తున్నధాన్యం తక్కువ ధరకే ఇస్తుండంతో ధాన్యాన్ని మాత్రమే ఎక్కువగా మిల్లర్లు కొనుగోలు చేస్తున్నారు. సాగర్ ఆయకట్టు రైతుల ధాన్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. బయటి ధాన్యం రాబట్టే ఇక్కడి ధాన్యాన్ని రైస్ మిల్లర్లు కొనడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ విషయం పై ప్రభుత్వం, అధికారులు పట్టించుకోకపోవడం వల్లనే బయటి ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ ఈ ప్రాంతపు రైతులను వ్యాపారులు ఇబ్బం దులు పెడుతున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు.

**హద్దులు దాటి రవాణా**

జిల్లా సరిహద్దులు దాటి ధాన్యం రవాణా జరుగుతున్న అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తు న్నారనే విమర్శలు వస్తున్నాయి. ఆసియా ఖండంలో నల్గొండ జిల్లా మిర్యాలగూడ లో అత్యధిక రైస్ మిల్లులు ఉండడం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దగ్గర గా ఉండటంతో అక్కడి వ్యాపా రులు ,ఇక్కడి మిల్లర్లతో కుమ్మకై ధాన్యం రవాణా సాగిస్తున్నా రనే ఆరోపణలు ఉన్నాయి. అక్కడ మిల్లులు తక్కువగా ఉండ టం వలన సన్నరకం ధాన్యాన్ని ఇక్కడకు తరలిస్తున్నారు. అక్కడ రూ. 2000 ధరకు కొనుగోలు చేసి మిల్లర్లు సొమ్ము చేసుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్ ,ఇతర ప్రాంతాల నుంచి వస్తున్న ధాన్యం తెల్లవారుజామున మిల్లర్లు దించుకుంటున్నా రు. ఇలా గుట్టు చప్పుడు కాకుండా వ్యాపారం సాగిస్తూ ఇక్కడి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దీని ప్రభావం వలన ఇక్కడ ధాన్యం విక్రయించే రైతులకు మద్దతు ధర ఇవ్వకుండా ముప్పు తిప్పలు పెడుతున్నారు.

**అధికారుల పర్యవేక్షణ కరువు..**

ప్రతి సంవత్సరం ధాన్యం కోతలు ప్రారంభ కాగానే మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్న గతంలో ఉన్నత స్థాయి అధికారులు రైస్ మిల్లులతో సమావేశం నిర్వహించి రైతులకు సరైన మద్దతు ధర ఇవ్వాలంటూ రైస్ మిల్లర్లకు దిశానిర్దేశం చేసేవారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే కూడా సమావేశం నిర్వహించి రైతులను ఇబ్బందులు పెట్టవద్దని, రైతులకు మద్దతు ధర అందించాల్సిందేనని ఆదేశాలు జారీ చేసేవారు. వరి కోతలు ప్రారంభమై 20 రోజులు దాటినా కూడా ఇంతవరకు రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించకపోవడం వల్ల రైస్ మిల్లు వ్యాపారులు మద్దతు ధర అందించకుండా ఇబ్బందులు పెడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వ అధికారులు మిల్ పాయింట్ల వద్దకు వచ్చి రైతుల ధాన్యానికి మద్దతు ధర అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# మంజూరైన ప్రాజెక్టును మొదటగా పూర్తిచేయండి

- బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 10 ఏళ్ళు తెలంగాణ రాష్ట్రం గణనీయంగా అభివృద్ధి జరిగింది
- ఎలాంటి పర్యావరణ అనుమతులను తీసుకోకుండా, మూసినదిని అభివృద్ధి చేస్తాననడం పొన్నంకే చెందింది
- మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు గంగుల కమలాకర్



**కరీంనగర్, ఏప్రిల్ 11(నినాదం న్యూస్) :** నగరంలోని ఒక ప్రైవేటు హెటల్లో శు క్రవారం రోజున స్థానిక శాసనసభ్యులు గంగుల కమలాకర్, మాజీ ఎంపీ బోయిన్పల్లి వినోద్ కుమార్ లు మీడియా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల మాట్లాడుతూ,బిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలకు కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సిద్ధమయ్యన్నారు. కరీంనగర్ అంటేనే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఇష్టమైన జిల్లా అని ఎన్నో సందర్భాల్లో చెప్పడం జరిగిందని, కరీంనగర్ లో ప్రారంభించిన ఏ కార్యక్రమమైన విజయవంతమవుతుందని వారు భావిస్తారని, 2001లో పార్టీని కరీంనగర్ లోనే ప్రారంభించారని, తదనంతరం రైతుబంధు, దళిత బంధులాంటి గొప్ప కార్యక్రమాలు ఇక్కడే వారు ప్రారంభించారని, ప్రజల సంక్షేమం కోసం వారు చేపట్టిన ప్రతి ఒక్క కార్యక్రమం విజయవంతమైందన్నారు. అదేవిధంగా సిల్వర్ జూబ్లీ వేడుకలకు కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రతిఒక్క బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు తరలి వెళ్లేందుకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1,50,000 మందికి తగ్గకుండా సభకు వెళ్లేందుకు అన్ని చర్యలను తీసుకున్నా మన్నారు. ముఖ్యంగా ప్రజలను సభకు తరలించడానికి రవాణాకు సంబంధించి ఆర్టీసీ నుండి 400 బస్సులను ఏర్పాటు చేశామన్నారు. వాటికి డబ్బులను కూడా చెల్లించడం జరిగిందన్నారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో బిఆర్ఎస్ కుటుంబ సభ్యులతో సమావేశాలు నిర్వహించామని, సభకు తరలివచ్చేందుకు బిఆర్ఎస్ కార్యకర్తలతో పాటు ఇటు ప్రజల్లో కూడా చాలా డిమాండ్ ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఇంకా 200 బస్సులు కావాలని ఆర్టీసీని అడగనున్నట్టు వారి తెలిపారు. ఆర్టీసి రవాణా తోపాటు, పలు ప్రైవేట్ పాఠశాలల బస్సులతో పాటు, మహారాష్ట్ర నుండి కూడా బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 10 ఏళ్ళు తెలంగాణ రాష్ట్రం గణనీయంగా అభివృద్ధి చెందిందని, అందులో కరీంనగర్ ది ప్రత్యేక స్థానం అన్నారు. అప్పటి ఎంపీ వినోద్ కుమార్, ఎమ్మెల్యేగా నేను అప్పటి మంత్రి ఈటల రాజేందర్ లో కలిసి, సబర్మతి రివర్ ఫ్రంట్ ను అధ్యయనం చేసి అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఒప్పించి సుమారు 750 కోట్ల రూపాయలతో, కరీంనగర్లో మానేరు రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును ప్రారంభించి పనులను చేపట్టామని, అయితే ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో స్విచ్ ఆఫ్ చేసినట్టే పనులను ఆపేసారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నేడు మంత్రి పొన్నం ప్రభాకర్ మూసీ నదిని సబర్మతి రివర్ ఫ్రంట్ మాదిరిగా అభివృద్ధి చేస్తానని వారు చెప్పడం శోచనీయమన్నారు. అదేవిధంగా కరీంనగర్ కే తలమానికమైన కేబుల్ బ్రిడ్జి పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని, కనీసం బ్రిడ్జి పైన తారు వేయకుండా గుంతలుగా ఉన్న పరిస్థితి నెలకొందన్నారు. డైనమిక్ లైట్స్ వెలగకుండా పోయాయని, వాటిని పట్టించుకున్న నాథుడే లేడన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సంవత్సరనరం కాలం పూర్తయిందని, కానీ ప్రజలకు చేసింది శూన్యమన్నారు. ప్రభుత్వ పాలన కుంటుపడిందని వారు విమర్శించారు. ఇప్పటికైన ఎవరో ఒక మంత్రి జిల్లాకు ఇన్చార్జిగా ఉండి , మా ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేయాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బోయిన్పల్లి వినోద్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు,మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్లు, తుల ఉమ, కనుమల్ల విజయ, మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్,మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ అక్బర్, బిఆర్ఎస్ నగర శాఖ అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ గౌడ్, ఏనుగు రవీందర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్‌లో ఘనంగా గావ్ ఛలో బస్తీ ఛలో కార్యక్రమం

**- 60 దాటిన వృద్ధులకు చీరలు, పంచులు పంపిణీ చేసిన మిట్టపల్లి ప్రవీణ్**




**సుల్తానాబాద్,ఏప్రిల్ 11(నినాదం న్యూస్ ):** సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని 6వ వార్డు సుభాష్ నగర్ లో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పిలుపు మేరకు బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవ రెడ్డి ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ సుల్తానాబాద్ అధ్యక్షులు కూకట్ల నాగరాజు ఆధ్వర్యంలో గావ్ చలో-భస్తీ చలో కార్యక్రమం ని ర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య ఆతిధిగా బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి హాజరయ్యారు. మొదటగా పెరిగిద్దల హనుమాన్ దేవాలయంలో పాఠశాలలో స్వచ్ఛ భారత్ కార్య క్రమములో బాగంగా దేవాలయాన్ని, పాఠశాలను శుద్ధి చేశారు.బిజెపి జిల్లా అధ్యక్షులు మాట్లాడు తూ... దేశంలోని ప్రతి రాష్ట్రములో ఈ కార్యక్రమా లు జరుగుతున్నాయి. దేశంలో ప్రతి బస్తిలో క్రియ శీలాక కార్యకర్తలతో కలిసి ప్రతి బస్తిలో సమస్యల గురించి, కార్యకర్తల సమస్య లో బాగోగుల గురిం చి, దేశంలో జరుగుతున్న అభివృద్ధి గురించి తెలి యజేసారు. నరేంద్రమోడీ మన దేశానికి అందించి న అభివృద్ధి సుల్తానాబాద్ మండలానికి ఎంతగా నో తోడ్పడిందని కొనియాడారు. అనంతరం బిజె పి నాయకులు మిట్టపల్లి ప్రవీణ్ 60 సంవత్సరా లు నిండిన వృద్ధ మహిళలకు చీరలు, వృద్ధులకు పంచలు పంపిణి చేశారు.బస్తీ వాసులతో కలిసి బిజెపినాయకులు సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ప్రధాన కా ర్యదర్శి కదారి అశోక్ రావు, జీల్లా కార్యదర్శి సౌ దరి మహేందర్ యాదవ్,ఎనగందుల ఎల్లయ్య, సలిగంటి కొమురయ్య, ఓబీసీ మోర్చా జిల్లా అ ధ్యక్షులు చాతరాజు రమేష్, నాగుల మల్యాల తిరుపతి, కోట నాగేశ్వర్, అన్నమనేని రఘుపతి రావు, వెగొలపు శ్రీనివాస్ గౌడ్, లంక శంకర్, వన జా, భాగ్యలక్ష్మి,మాటురిలత, గజభింకర్ పవన్, ఎగొలపు సదయ్య గౌడ్, ఎల్లాంకి రాజు, కందు నూరి కుమార్, బుర్ర సతీష్ గౌడ్, కొల్లూరి సంతోష్, శేకర్ మాస్టర్, మెండ శంకరయ్య పల్లె తిరుపతి, వల్లసాయి కిరణ్, గుడ్ల వెంకటేష్, పోచంపల్లి ఈ శ్వర్ బస్తీ మహిళలు ,బిజెపి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది

- కాంగ్రెస్ పార్టీ రామగుండం పట్టణ అధ్యక్షుడు ఈదునూరి ప్రసాద్



**గోదావరిఖని ఏప్రిల్ (నినాదం న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో చేపట్టిన జై బాపు... జై భీమ్... జై సంవిధానం కార్యక్ర మంలో భాగంగా ఈరోజు రామగుండం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో రామ గుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు రామగుండం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఈదునూరి హరిప్రసాద్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి హరిప్రసాద్ మాట్లాడుతూ మతతత్వ పార్టీ అయినా బిజెపి భారతదేశంలోని ప్రజలను తప్పుదారి పట్టిస్తూ మత విద్వేషాలు రెచ్చగొట్టి లబ్ధి పొందుతూ రాజకీయ పబ్బం గడుపుకుంటుందని ప్రజలకు వివరిస్తూ గాంధీ మార్గంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్క భారతీయ పౌరునిపై ఉందని అందుకోసమే దేశంలోని ప్రజలను మేల్కొల్పడం కోసమే కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుడు రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధానం అనే నినాదంతో ప్రజలను మేలుకొలపాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ఆదేశించాగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ప్రతి నియోజకవర్గంలోని ప్రతి పట్టణంలో ప్రెస్మీట్లో పెట్టి ప్రజలను చైతన్య పరచాలని అదేవిధంగా గడపగడప తిరుగుతూ బిజెపి పార్టీ కుట్రపూరిత మత విద్వేషాలను ప్రజలకు తెలియజేయాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు ప్రజలు విజ్ఞతతో ఆలోచించి మతకత్వ పార్టీల కుట్రలను తిప్పికొడుతూ భారత రాజ్యాంగం పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఈసంపల్లి అంజుల్, మహమ్మద్ ఉస్మాన్ షరీఫ్, 1,20,22బీ డివిజన్ల అధ్యక్షులు బొద్దుల శంకర్, సిరిశెట్టి సతీష్ గౌడ్, ఎండి అప్సర్ (బుతుల్), కాంగ్రెస్ పార్టీ బీసీ మరియు మైనారిటీ సెల్ అధ్యక్షులు సాదు రమేష్, ఎండి యాసిన్,ప్ బంధారపు బుగ్గ రాములు గౌడ్, ఓదెల రాజమౌళి, సుధాగోని సతీష్ గౌడ్, సూరతార, ఎండి జబ్బర్, ఈదునూరి వెంకటస్వామి, కునారపు ప్రేమ్ కుమార్, ఎండి ముక్తార్, ఎండి యాసీన్, సానగొండ లక్ష్మణ్, లడ్డు, పందుల కృష్ణ, ఇంజపల్లి ప్రణీత్, పిల్లి సూరి, బాబు ఖాన్, బాబు బాయ్, గుర్రం అంజయ్య, ముత్తారం శ్రీనివాస్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

**Protium**

**ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్**
(పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)
నిర్లాన్ నాలెడ్జ్ పార్క్ (ఎన్‌కెపి), బి-2, ఏడవ అంతస్తు, పహాడి గ్రామం, ఆఫీస్ ది వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే, కామా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరెగావ్ (ఈ), ముంబయి, మహారాష్ట్ర-400063.

**స్వాధీనతా ప్రకటన**
**(సెక్షన్ 13(4) & అనుబంధం- IV ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదువబడు విధంగా)**

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) (SARFAESI యాక్ట్) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) (ఇకముందు ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్**గా వ్యవహరించబడును) యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు **తేది : 10 జనవరి, 2025**తో జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం **రుణగ్రహీతలు: ఎ ఆర్ ఫర్నీచర్ అండ్ బెడ్ వర్క్స్, ప్రొప్రైటర్ : మహమ్మద్ అజాం తండ్రి లేట్ మహమ్మద్ జిలాని అలియాస్ మహమ్మద్ జిలాని సహ-రుణగ్రహీత 1) మహమ్మద్ అజాం తండ్రి లేట్ మహమ్మద్ జిలాని అలియాస్ మహమ్మద్ జిలాని 2) రబియా బేగం భర్త మహమ్మద్ అజాం తండ్రి లేట్ మహమ్మద్ జిలాని అలియాస్ మహమ్మద్ జిలాని** వారికి చెందిన **రుణ ఖాతా నెం.GS018EEL2358644** క్రింద నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **తేది : 6 జనవరి, 2025 నాటికి రూ.25,36,267.06 (రూపాయలు ఇరవై ఐదు లక్షల ముప్పై ఆరు వేల రెండు వందల అరవై ఏడు మరియు పైసలు ఆరు మాత్రమే)**ను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

సదరు రుణగ్రహీత(లు) బకాయి మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడు చట్టములోని సెక్షన్ 13 ఉప సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **తేది : 10 ఏప్రిల్ 2025**న **స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తం **తేది : తేది : 6 జనవరి, 2025 నాటికి రూ.25,36,267.06 (రూపాయలు ఇరవై ఐదు లక్షల ముప్పై ఆరు వేల రెండు వందల అరవై ఏడు మరియు పైసలు ఆరు మాత్రమే)** మరియు దానిపై తదుపరి వడ్డీ + వెచ్చించిన వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చుల క్రింద వర్తించును.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు రుణగ్రహీతకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

**స్థిరాస్తి వివరణ:**
ఎ) **స్థిరాస్తులు :** తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, గొల్కొండ ఫోర్ట్ మోతిదర్వాజ సదత్ నగర్ గల 53 చ.గ.లు లేదా 44.30 చ.మీ.ల విస్తీర్ణం మున్సిపల్ నెం.9-11-2/1/142/1 (ఇం.నెం. 9-11-2/1/142 యొక్క పాత పోర్షన్‌కు ఉత్తర (ప్రత్యుత్తరం) ఇంటి యావత్తు (పిటిఐ నెం.1130904697) **సరిహద్దులు: ఉత్తరం:** పొరుగువారి ఇం.నెం.9-11-2/1/143, **దక్షిణం:** సాధారణ మార్గం, మెట్లు మరియు ఇం.నెం.9-11-2/1/142 యొక్క పోర్షన్, **తూర్పు:** రోడ్, **పడమర :** రోడ్. ఇతర అన్ని హక్కులు, భవనములు, పెంపుదలలు మరియు అనుబంధపు అనుభవ హక్కులు అదనము.

**స్వాధీనత తేది: 10 ఏప్రిల్ 2025**
**స్వాధీనత ప్రదేశం: హైదరాబాద్**
**సం/- అధీకృత అధికారి**
**ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్**

## గ్రంథాలయ సెమినార్ హాల్ నిర్మాణం

# త్వరగా పూర్తి చేయాలి

**- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్):** జిల్లా కేంద్ర గ్రంథాలయంలో రూ.80 లక్షల వ్యయంతో నిర్మాణ దశలో ఉన్న సెమినార్ హాలు పనులను త్వరగా పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్ సమీపంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ సందర్శించారు. గ్రంథాలయానికి సంబంధించి సెమినార్ హాల్ నిర్మాణ దశలో ఉండగా పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పనుల పురోగతి వివరాలను అధికారులు కలెక్టర్ వివరించారు. అభివృద్ధి పను లపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. జిల్లా గ్రంథాల య సంస్థ ఛైర్మన్ ఎండి. అజీజ్ ఖాన్, జిల్లా ఖజానా శాఖ అధికారి ఆకవరం శ్రీనివాస్ కుమార్, ఈఈ నరేందర్ రెడ్డి, డిఈ జలీల్ ఖాన్, జిడబ్ల్యుఎంసి డిఈ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.త్వ అధికారులు మిల్ పాయింట్ల వద్దకు వచ్చి రైతుల ధాన్యానికి మద్దతు ధర అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## చిన్నారుల్లో పోషకాహార లోపాలు

# తగ్గించడానికి కృషి చేయాలి



**సుల్తానాబాద్, ఏప్రిల్ 11(నినాదం న్యూస్):** చిన్నారుల్లో పోషకాహార లోపాలు తగ్గించడానికి కృషి చేయాలి అని మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ ర మేష్ సూచించారు. శు క్రవారం సుల్తానాబాద్ మం డల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో కలెక్టర్ ఆదే శాల మేరకు గ్రోత్ డే నిర్వహించారు. ముఖ్యంగా చిన్నపిల్లల బరువులు ఎత్తులు భుజాల కొలతలు తీయాలని అన్నారు.ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ,రెండు సంవత్సరాల కంటే తక్కువ వ యస్సున్న చిన్నారుల పెరుగుదలను నిరంతర ప ర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రతి చిన్నారికి రోజువారీగా పౌచుగాహారం అందాల చూడాలని, తప్పకుండా గుడ్లు ఇవ్వాలని అన్నారు. ఈ కార్య క్రమంలో అంగన్వాడి టీచర్ టప్పు. శ్రీలత తో పా టు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి



**హైదరాబాద్, ఏప్రిల్ (నినాదం న్యూస్) :** మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా, ఈరోజు గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి శ్రీలత శోభన్ రెడ్డి గారు టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మోతే శోభన్ రెడ్డి లాలాపేట్ తార్నాక చౌరస్తాలో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే జీవితసిద్ధాంతాలు, వారి ఆశయాలు, సమాజం కోసం వారు చేసిన గొప్ప కృషిని గురించి వివరించారు. ఆమె మాట్లాడుతూ, "జ్యోతిరావు పూలే సమాజంలో మహిళల హక్కుల కోసం, అణగారిన వర్గాల ఉద్ధరణ కోసం అపార కృషి చేశారు. వారు స్థాపించిన సత్యశోధక సమాజం భారతదేశ సమాజానికి మార్గదర్శకంగా నిలిచింది" అని అన్నారు. ఈ సందర్భంగా టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మోతే శోభన్ రెడ్డి మాట్లాడుతూ, "జ్యోతిరావు పూలే గారు విద్య, సమానత్వం, సమాజంలో దురాచారాలను రూపుమాపడంలో కీలక పాత్ర పోషించారు. వారి ఆలోచనలను మనం పాటించాల్సిన అవసరం ఎంతో ఉంది' అని అన్నారు. కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతి నిధులు, సామాజిక సేవకులు, మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను మరోసారి స్మరించుకున్నారు.

నినాదం





# కుట్రదారులను పట్టుకోవాల్సిందే !

సంపాదకీయం

2008 ముంబయి దాడుల కుట్రల వెనక ఎవరెవరు ఉన్నారన్నది బయటకు రావాల్సి ఉంది. ఈ కేసులో పాకిస్థాన్ ప్రమేం ఉన్నట్లు భారత్ గట్టి ఆధారాలు సేకరించినా పాక్ తోసిపుచ్చింది. అయితే ప్రపంచం ముందు పాక్‌ను దోషిగా నిలబెట్టడంలో భారత్ విజయం సాధించింది. కసబ్ తదితరులను ఉరితీసాక కూడా పాక్ ఉగ్రవాదాన్ని ఎప్పటికప్పుడు ప్రపంచ వేదికలపై భారత్ ఎండగడుతూనే ఉంది. ఇదే క్రమంలో పాక్‌కు కూడా గట్టిగా బుద్ధి చెప్పేలా చర్యలు తీసుకునేందుకు వెనకాడడం లేదు. గతంలో పాలకులు పాక్ పట్ల నిర్లిప్తంగా వ్యవహరించారు. ఎన్నిమార్లు అవకాశాలు వచ్చినా వదిలేశారు. అవే ఇప్పుడు మనకు శాపంగా మారాయి. పాక్‌తో యుద్ధం, బంగ్లాదేశ్ విముక్తి తదితర సందర్భాల్లో పాక్‌ను తుదముట్టించివుంటే ఇవాళ ఈ దుర్గతి పట్టేది కాదు. తాజాగా ఇప్పుడు తహవ్వుర్ రాణాను రప్పించడంలో భారత్ కృషి మరువలేనిది. ఇదే సందర్భంలో రాణా నుంచి వివరాలు సేకరిస్తే..ముంబై దాడుల వెనక ఉన్న పెద్ద తలకాయల పేర్లు బయటపడగలవు. అయితే రాణా అంత సులువుగా బయటపడతాడని అనుకోవడానికి లేదు. ఇకపోతే భారత్ పట్ల నరనరాన వ్యతిరేకతను నింపుకున్న రాణా ముంబై దాడుల కోసం ఎంతగా తెగించాడన్నది ప్రపంచ దేశాలతో పాటు పాక్‌కు కూడా అర్థం అయివుంటుంది. ముంబై దాడుల వెనక ఉగ్రవాదులుగా మారిన ఇద్దరు స్కూల్ ఫ్రెండ్స్ మాస్టర్ మైండ్స్‌గా వ్యవహరించారు. 166 మంది ప్రాణాలు పొట్టన పెట్టుకొన్నారు. అమెరికా చట్టాల్లోని లొసుగుల్ని వాడుకొని భారత్‌కు దొరక్కుండా తప్పించుకోవాలని విశ్వప్రయత్నం చేశారు. చివరికి ఒకరిని జాతీయ దర్యాప్తు సంస్థ భారత్‌కు తీసుకొచ్చింది. మరొకరు అమెరికా జైల్లోనే ఇప్పటికీ ఉన్నాడు. వారిద్దరే తహవ్వుర్ రాణా, డేవిడ్ కోల్‌మన్ హెడ్లీ. వీరిద్దరి వయస్సు 64 ఏళ్లు. వీరిని గుర్తించి ఇరికించడం లో ఎన్ఐఎ తీవ్రంగా కృషి చేసింది. వీరిద్దరూ పాక్‌లోని హసన్‌అబ్దుల్‌లోని సైనిక అకాడమీ అయిన క్యాడెట్ కాలేజ్ (సీసీహెచ్ )లో చదువుకున్నప్పటి నుంచి మిత్రులు కావడం, తరవాత ఉగ్రవాదులు గా మారడం గమనించాలి. ఇక్కడ బోర్డింగ్ స్కూల్, కాలేజ్ నిర్వహిస్తున్నందున వీరిద్దరూ ఇక్కడ చేరారు. తరవాత మిత్రులుగా మారారు. 8వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉంటాయి. వివిధ రకాల పరీక్షలు నిర్వహించి వీటిలోకి ఎంపిక చేస్తారు. డేవిడ్ హెడ్లీ పాకిస్థానీ దౌత్యవేత్త, బ్రాడ్‌కాస్టర్ అయిన దావూద్ సయ్యద్ గిలానీ, ఓ అమెరికా జాతీయురాలికి పుట్టాడు. ఆ తర్వాత గిలానీ కుటుంబం పాక్‌కు వలస వెళ్లింది. అక్కడే హెడ్లీ సీసీహెచ్‌లో చేరాడు. ఇక తహవ్వుర్ రాణా 1961లో ఓ హైస్కూల్ ప్రిన్సిపల్ కుటుంబంలో జన్మించాడు. ఇతడూ సీసీహెచ్‌లోనే చేరాడు. అక్కడే తొలిసారి హెడ్లీ–రాణా మిత్రులుగా మారారు. అక్కడి నుంచే వారి ఉగ్రరచనలకు బీజం పడిరదని చెప్పాలి. ఆ తర్వాత కాలంలో హెడ్లీ తల్లితో కలిసి అమెరికా లోని ఫిలడెల్ఫియాకు వెళ్లిపోయాడు. అక్కడ అతడు మాదక ద్రవ్యాల వ్యాపారం, కీలక సమాచారాన్ని ఏజెన్సీలకు విక్రయించేవాడు. పాక్‌లో లష్కరే, సైన్యానికి, ఇటు– అమెరికాలోని సీఐఏకు ఇన్ఫర్మేషన్ చేరవేసేవాడు. మరోవైపు రాణా పాక్ ఆర్మీ మెడికల్ కోర్‌లో కెప్టెన్ హోదాలో పని చేశాడు. 1997లో ఆర్మీని వదిలేసి.. భార్యతో కలిసి కెనడాకు వలసవెళ్లి 2001 నాటికి పౌరసత్వం సంపాదించాడు. టొరెంటోలో 'ఫస్ట్ వరల్డ్ ఇమిగ్రేషన్ సర్వీస్' పేరిట ఓ సంస్థను స్థాపించాడు. ఆ తర్వాత దాని కార్యాలయాలను చికాగో, న్యూయార్క్‌ల్లోను తెరిచాడు. ఈ కంపెనీ ముసుగులోనే అతడు ముంబయి దాడులకు కుట్రను అమలు చేశాడని బహిర్గతం అయ్యింది. 2006 నుంచి ముంబయి దాడులకు కుట్ర రచన మొదలైంది. ఇవన్నీ కూడా ఎన్ఐఎ సేకరించగలిగింది. అదే ఏడాది హెడ్లీ తొలిసారి ముంబయిని సందర్శించాడు. అప్పుడు మెస్సర్స్ ఇమిగ్రేషన్ లా సెంటర్ పేరిట ఓ కార్యాలయం ఏర్పాటుకు ఆర్‌బీఐకు పత్రాలు సమర్పించాడు. వీటిపై రేమాండ్ జోసఫ్ శాండర్స్ అనే వ్యక్తి సంతకాలున్నాయి. ఇది రాణాకు చెందిన ఫస్ట్ వరల్డ్ ఇమిగ్రేషన్‌కు అనుబంధంగా పనిచేసింది. ఇందుకోసం టార్డియో ఏసీ మార్కెట్‌లో ఆఫీస్ స్పేస్ తీసుకొన్నాడు. భారత్ వచ్చినప్పుడు దానిని స్థావరంగా వాడుకొన్నాడు. మొత్తం ముంబయిలో ఎనిమిది సార్లు పర్యటించి రెక్కీలు నిర్వహించాడని ఎన్ఐఎ పసిగట్టింది. దాడులకు రెండు వారాల ముందు రాణా స్వయంగా భారత్‌కు వచ్చాడు. అతడు ఫైవ్‌స్టార్ హోటల్ పొవాయ్‌లో దాదాపు 10 రోజుల పాటు తిష్ఠ వేసి కుట్రలు పన్నాడు. డేవిడ్ హెడ్లీకి అవసరమైన వీసాను రాణానే ఇప్పించినట్లు జాతీయ దర్యాప్తు సంస్థ వెల్లడిరచింది. ఇందుకోసం అతడి పేరు, తండ్రి వివరాలను తప్పుగా చూపించారు. ముంబయిలో తన ఎనిమిది రెక్కీల సందర్భంగా హెడ్లీ నిరంతరం రాణాతో టచ్‌లో ఉన్నాడు. ఇందుకోసం 231 ఫోన్‌కాల్స్ చేశాడని ఎన్ఐఎ గుర్తించింది. అతడు చేసిన సాయానికి ప్రతిగా..పాక్ ఐఎస్ఐ అధికారులతో మాట్లాడి ఓ డీల్ కుదిర్చాడు. రాణా పాకిస్థాన్‌ను సందర్శించడానికి వీలుగా అతడికి మేజర్ ఇక్బాల్‌ను పరిచయం చేశాడు. దీంతో ఆ మేజర్ రాణాతో మాట్లాడినట్లు తేలింది. భారత్‌లో ఉన్నప్పుడు నేరుగా పాక్‌కు కాల్స్ చేయొద్దని హెడ్లీకి స్పష్టమైన ఆదేశాలున్నాయి. ముంబయి దాడుల తర్వాత కూడా హెడ్లీ–రాణా టచ్‌లో ఉన్నారు. ఇక విజయ వంతంగా ముంబయిలో మారణహోమం సృష్టించినందుకు ఉగ్రవాది లష్కరే సాజిద్‌ను రాణా అభినందిం చాడు. ఈ దాడిలో మరణించిన ఉగ్రవాదులకు పాక్ అత్యున్నత పురస్కారం నిషాన్ ఈ హైదర్ ఇవ్వాలని హెడ్లీ వద్ద రాణా వ్యాఖ్యానించాడు. భారతీయులకు అలా జరగాల్సిందేనని కూడా వ్యాఖ్యానించాడు. 2009 అక్టోబర్ 3న చికాగో అంతర్జాతీయ విమానాశ్రయంలో హెడ్లీని ఎఫ్‌బీఐ అరెస్టు చేయడంతో ఇద్దరి స్నేహం ముగిసింది. అతడు సీఐఏకు పని చేస్తున్నా.. తరచూ పాక్‌కు వెళ్లి రావడంపై అమెరికా నిఘా సంస్థ కన్నేసింది. డెన్మార్క్‌లోని కోపన్‌హెగన్‌లో ఉగ్రదాడికి కుట్ర పన్నుతున్నట్లు అతడిపై అనుమానాలు ఉన్నాయి. అప్పటికే హెడ్లీని తమకు అప్పగించాలని భారత్ అమెరికాను కోరుతోంది. ఆ తర్వాత కొన్ని నెలలకే రాణాను కూడా డెన్మార్క్ కుట్ర కేసులో అరెస్టు చేశారు. ఈ నేరం నిరూపితమైనా.. భారత్‌లో ముంబై దాడుల కుట్ర అభియోగాలు మాత్రం వీగిపోయాయి. ఈ విచారణ సందర్భంగా తనను హెడ్లీ ఇందులోకి లాగాడని రాణా చెప్పాడు. డెన్మార్క్ కుట్ర కేసులో రాణాకు వ్యతిరేకంగా హెడ్లీ కూడా సాక్ష్యం చెప్పడంతో ఈ కేసులో రాణాకు 14 ఏళ్ల జైలు శిక్ష పడిరది. అతడు 2020 కొవిడ్ సమయంలో విడుదలయ్యాడు. ఆ మర్నాడే అతడిని అరెస్టు చేయడానికి నేరగాళ్ల అప్పగింత ఒప్పందం మేరకు అమెరికా వారెంటు కోరింది. దాదాపు ఐదేళ్లు వివిధ దశల్లో జరిపిన న్యాయపోరాటం తర్వాత అతడు విచారణను ఎదుర్కోవడానికి భారత్‌కు తీసుకొచ్చారు.మొత్తంగా ఎన్ఐఎ చేసిన కృషి సాహసోపేత మైనదని చెప్పాలి. ఇది ఓ అరకంగా అంతర్జాతీయంగా భారత్ ప్రతిష్టను పెంచేదే. రాణ నోరు మెదిపితేనే విషయాలు, వివరాలు బయటకు వస్తాయి. అప్పుడే మనకు విజయం దక్కుతుంది.

## భారీ వర్షాలతో యూపీ అతలాకుతలం

### 22మంది మృతి చెందినట్లు వెల్లడి- సాయం ప్రకటించిన సిఎం యోగి



లక్నో: ఉత్తరప్రదేశ్‌లో గురువారం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. రాష్ట్రవ్యాప్తంగా కురిసిన భారీ వర్షాల వల్ల కనీసం 22 మంది అయినా మృతి చెందారు. ఇక ఈ వర్షాల దెబ్బకు 15 ఇళ్లు ధ్వంసమయ్యాయి. 45 జంతువులు చనిపోయినట్లు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ప్రకటన పేర్కొంది. ఈ సందర్భంగా మృతులకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సంతాపం తెలిపారు. బాధిత కుటుంబాలకు నాలుగు లక్షల రూపాయలు పరిహారాన్ని ప్రకటించారు. ఈ మేరకు యోగి ఆదిత్యనాథ్ ఎక్స్ పోస్టులో వెల్లడిరచారు. కాగా, శుక్రవారం కూడా ఉత్తరప్రదేశ్‌లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. దీంతో ప్రాంతీయ వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్‌ను జారీ చేసింది. లక్నో, వారణాసి, అయోధ్య, చందౌలీ, బారాబంకి, శ్రావస్తి, బలరామ్‌పూర్, మహారాజ్‌గంజ్, సిద్ధార్థ నగర్, ఖుషీనగర్, గోండా, బస్తీ, గోరఖ్‌పూర్, డియోరియా, ఉన్నావ్, ప్రతాప్‌గఢ్, అమేథి, సుల్తాన్‌పూర్, జౌన్‌పూర్, అంబేద్కర్ నగర్, సన్బీర్ నగర్, సుల్తాన్‌పూర్, ఎస్.రa◌ాజీపూర్ వంటి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం అంచనావేసింది. బీహార్‌లో ఉరుములు, మెరుపుల వర్షం వల్ల 21 మంది మృతి చెందారు. ఒకరు పిడుగుపాటుకు గురై మృతి చెందారు. ఈ వర్షాల వల్ల ఇళ్లు కూలిపోయాయి. పశువులు మృతి చెందాయి. భారీగా పంట నష్టం జరిగింది. ఈ ఘటనలో మృతులకు బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ సంతాపం తెలిపారు. మృతుల కుటు–ంబాలకు నాలుగు లక్షల రూపాయలు పరిహారాన్ని ప్రకటించారు.

### తహవ్వుర్ హుస్సేన్ రాణాను అప్పగించడం

# మోడీ దౌత్య విజయానికి ప్రతీక

### ప్రశంసలు కురిపిస్తున్న నెటిజన్లు



**న్యూ ఢిల్లీ, (నినాదం):**
ప్రపంచాన్ని వణికించిన ముంబయి ఉగ్రదాడి ప్రధాన కుట్రదారుల్లో ఒకడైన తహవ్వుర్ హుస్సేన్ రాణాను ఎట్టకేలకు భారత్‌కు తీసుకుని రావడం ఓ రకంగా భారత్ దౌత్య విజయంగా చెప్పుకోవాలి. వివిధ దేశాలతో దౌత్యపరంగా అనుసరిస్తున్న వ్యవహారాలను గమనించినప్పుడు రాణాను అమెరికా అప్పగించడం అన్నది ఓ రకంగా మోడీ దౌత్య విజయంగానే చూడాలి. అలాగే ఎన్ఐఎ చేసిన కృషి కూడా తక్కువేం కాదు. ఈ కారణంగానే రాణను అమెరికా అప్పగించడంతో భారత్‌కు తీసుకొచ్చారు. ప్రస్తుతం అతడు ఎన్ఐఏ కస్టడీలో ఉన్నాడు. ఈ పరిణామాల నేపథ్యంలో తహవ్వుర్ రాణా కేసుకు సంబంధించి గతంలో ప్రధాని మోదీ చేసిన ఓ ట్వీట్ ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. 14 ఏళ్ల క్రితం చేసిన ఆ పోస్ట్‌లో రాణా కేసును ఉద్దేశిస్తూ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ దౌత్య విధానాలను మోదీ తీవ్రంగా విమర్శించారు. 2011లో ఈ కేసుపై అమెరికా కోర్టు కీలక తీర్పు వెలువరించింది. ముంబయి దాడుల్లో రాణా ప్రత్యక్ష పాత్ర లేదని తేల్చింది. అయితే, ఆ ఘటనకు కారణమైన ఉగ్ర సంస్థకు అండగా నిలిచాడన్న అభియోగాలపై అతడిని దోషిగా తేల్చింది. ఈ తీర్పుపై 2011 జూన్ 10న ప్రధాని మోదీ ట్విటర్ వేదికగా స్పందించారు. ముంబయి దాడుల ఘటనలో తహవ్వుర్ రాణాను అమాయకుడని యూఎస్ ప్రకటించడం.. భారత సార్వభౌమత్వాన్ని అవమానించడమే. మన దేశ విదేశాంగ విధానానికి ఇది భారీ ఎదురు దెబ్బ అని మోదీ ఆనాటి పోస్ట్‌లో రాసుకొచ్చారు. అప్పుడాయన గుజరాత్ సిఎంగా ఉన్నారు. ప్రస్తుతం రాణా అప్పగింత నేపథ్యంలో ఈ పోస్ట్‌ను నెటిజన్లు షేర్ చేస్తూ.. ప్రధాని దౌత్య విధానాలను కొనియాడుతున్నారు. తహవ్వుర్ రాణాను తీసుకురావడంలో కేంద్ర ప్రభుత్వం భారీ విజయాన్ని సాధించిందని ప్రశంసిస్తున్నారు. ఇకపోతే రాణా అప్పగింతపై అమెరికా స్పందించింది. ఉగ్రదాడుల బాధ్యులకు తగిన శిక్ష పడేలా భారత్ చేస్తున్న ప్రతి పనికి సుదీర్ఘకాలంగా అమెరికా మద్దతు అందిస్తూ వస్తోంది. ప్రపంచవ్యాప్తంగా పెను సమస్యగా మారిన ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో ఈ రెండు దేశాలు కలిసి పని చేస్తున్నాయి. ఆ నిబద్ధతను చాటిచెబుతూ తహవ్వుర్ రాణాను అప్పగించాం అని అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి టమ్మీ బ్రూస్ వెల్లడిరచారు. అమెరికాలోని లాస్ ఏంజెలెస్ నుంచి తహవ్వుర్ రాణాను అత్యంత కట్టుదిట్టమైన భద్రత నడుమ ప్రత్యేక విమానంలో గురువారం దిల్లీకి తీసుకొచ్చారు. అనంతరం పటియాల హౌస్ కోర్టులో హాజరుపర్చారు. దీనిపై కోర్టు విచారణ జరిపి రాణాను 18 రోజుల ఎన్ఐఏ కస్టడీకి అప్పగించింది. ఇప్పుడు కస్టడీలో రాణాను ప్రశ్నించడం ద్వారా వివరాలు రాబట్టనున్నారు. ప్రధాని మోదీ ఫిబ్రవరిలో అమెరికా వెళ్లినప్పుడే రాణా అప్పగింతకు మార్గం సుగమమైంది. 14న మోదీతో జరిగిన సమావేశానంతరం సంయుక్త మీడియా సమావేశంలో ట్రంప్ ఈ విషయాన్ని ప్రకటించారు. భారత్, అమెరికాల మధ్య నేరస్థుల అప్పగింత ఒప్పందం ఉండటంతో రాణాను అగ్రరాజ్యం కస్టడీలో ఉంచింది. అతడి అప్పగింతపై అన్ని కోర్టుల్లో ఎన్ఐఏ విజయం సాధించడంతో తరలింపు సాకారమైంది. రాణాను భారత్‌కు అప్పగించాలని 2023 మే 16వ తేదీన సెంట్రల్ డిస్ట్రిక్ట్ ఆఫ్ కాలిఫోర్నియా జిల్లా కోర్టు ఆదేశాలిచ్చింది. దానిని నైన్త్ సర్క్యూట్ కోర్టులో పలు లిటిగేషన్లద్వారా అతడు సవాలు చేశాడు. వాటన్నింటినీ కోర్టు తిరస్కరించింది. అనంతరం రిట్ ఆఫ్ సర్టియోరరితోపాటు హెబియస్ పిటిషన్లను, అత్యవసర అప్పీళ్లను యూఎస్ సుప్రీంకోర్టులో రాణా దాఖలు చేశాడు. వాటిని సుప్రీంకోర్టు ఇటీవల తిరస్కరించడంతో అతడి అప్పగింతకు మార్గం సుగమమైంది. రెండు దేశాల మధ్య ఒప్పందం కారణంగా భారత్ సరెండర్ వారెంట్‌ను పొందడంతో రాణాను తరలించడం ప్రారంభమైంది. చివరకు అతడిని భారత్‌కు తీసుకొచ్చి భారత్ భారీ విజయం సాధించింది. తహవ్వుర్ రాణాను దేశానికి తీసుకు రావడాన్ని అతి పెద్ద దౌత్య విజయంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఇది మోదీ ప్రభుత్వ దౌత్య నైపుణ్యాన్ని, న్యాయంపై నిబద్ధతను తెలియజేస్తుందని షా పేర్కొన్నారు. అయితే రాణా అప్పగింత పక్రియను యూపీఏ హయాంలో ప్రారంభించామని కాంగ్రెస్ స్పష్టం చేసింది. కానీ మోడీ విదేశాంగ విధానంపై విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ ఇప్పుడు సమాధానం చెప్పాలి.

## గోవధ శాలగా మారిన ఎస్వీ గోశాల

### ఈ పాపం టిటిడితో పాటు కూటమి ప్రభుత్వానిదే - మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి విమర్శలు

**తిరుపతి,(నినాదం):**
ఎస్వీ గోశాల గోవధ శాలగా మారింది.. ఇది సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన పాపమే అంటూ టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తిరుపతిలోమీడియాతో మాట్లాడిన ఆయన.. గోవులు దేవుళ్లతో సమానం.. టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న ఎస్వీ గోశాలలో గోవులు దారుణంగా చనిపోతున్నాయి.. వెంకటేశ్వర స్వామికి ప్రీతికరమైనది గోమాత.. హిందూ ధర్మ పరిరక్షణ ధ్యేయం అంటున్న ఎన్డీఏ ప్రభుత్వంలో వందకు పైగా గోవులు చనిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.. టిటిడి అధ్వర్యంలో నడుస్తున్న ఎస్వీ గోశాలలో గత మూడు నెలలుగా వందకుపైగా ఆవులు చనిపోతున్నా.. పట్టించుకోకుండా ఉన్నారు.. ఎస్వీ గోశాలలో గోవులను దుస్థితి దారుణంగా ఉంది. వందకు పైగా ఆవులు చనిపోయాయి.. ఆ లెక్కలు, ఆవుల మృతి బయటకు రాకుండా చూశారు.. కనీసం పోస్టు మార్టం లేకుండా గుట్టుచప్పుడు కాకుండా తరలించారు. ఈ మహాపాపం టిటిడిది, ప్రభుత్వానిది కాదా అని నిలదీశారు. గోశాలపై పర్యవేక్షణలో అధికారి లేకపోవడం తోనే ఈ దుస్థితికి కారణం అన్నారు కరుణాకర్‌రెడ్డి.. గోవుల మరణాలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేసిన ఆయన.. ఎస్వీ గోశాల నుండి తిరుమలకు పాలు వెళ్తాయి.. స్వామి వారికి నైవేద్యంగా వెన్న ఇక్కడ నుండి ఇస్తారు.. వైసీపీ పాలనలో గుజరాత్, రాజస్థాన్ సహా ఇతర రాష్ట్రాల నుండి ఆవులను తీసుకోచ్చి స్వామి వారి సేవలు అందించాం.. 580 ఆవులను మా ప్రభుత్వంలో తీసుకొచ్చాం... వైసిపి పాలనలో 1500 లీటర్ల పాలు తిరుమలకు రోజు



అందించాం.. ఇప్పుడు కూటమీ ప్రభుత్వం ఐదు వందల లీటర్ల పాలు తిరుమలకు వెళ్లడం లేదని విమర్శించారు.. అయితే, పవన్ కల్యాణ్, చంద్రబాబు.. జగన్ పై అసత్య ప్రచారం చేశారు.. కానీ, హిందు ధర్మాన్ని కాపాడిరది జగన్.. కూటమీ ప్రభుత్వం టిటిడి ఎస్వీ గోశాలనే రక్షిoచలేకపోయారు.. అక్కడి అధికారుల నిర్లక్ష్యంతోనే గోవులను చనిపోయాయి... ఇప్పటి వరకు టీ–టీ–డీ జేఈవో, సీవీ ఎస్వీ సహా ఇతర అధికారులను నియమించలేదు... తొక్కిసలాట ఘటనలో ఏమాత్రం సంబంధం లేని ఎస్వీ గోశాల డైరెక్టర్ హరినాధ్ రెడ్డి కావాలనే సస్పెండ్ చేసి.. ఇప్పుడు గోవుల మృతికి చంద్రబాబు కారణం అయ్యారని దుయ్యబట్టారు..

## నేడు హనుమత్ జయంతి

### కొండగట్టులో ప్రత్యేక పూజలు



శ్రీ రాముని భక్తుడైన హనుమంతుడిని పూజిస్తూ హనుమాన్ జయంతి వేడుకలను జరుపుకుంటారు. హిందువులు జరుపుకునే ముఖ్యమైన పండగలలో ఒకటి ఇది.ఏప్రిల్ 12వ తేదీ శనివారం హనుమాన్ జయంతిని ఎంతో ఉత్సాహంగా జరుపుకోవడానికి భక్తులు సిద్ధం అవుతున్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రం కొండట్టులో హనుమత్జయంతిని ఘనంగా నిర్వహిస్తారు. దీక్షాపరులు ఇప్పటికే కొండట్టుకు చేరుకున్నారు. ఈ రోజు తన అసమానమైన శారీరక బలం, అచంచలమైన భక్తి , నిస్వార్థ సేవకు ప్రసిద్ధి చెందిన హనుమంతుడి జన్మదినోత్సవం. కేసరి అంజన దేవిల తనయుడు ఆంజనేయుడు. హనుమంతుడు కేసరి అని కూడా పిలుస్తారు. ఆంజనేయస్వామి ధైర్యం, నిస్వార్థ సేవ అంకితభావానికి ప్రతీక. మన దేశంలోని హిందువులు మాత్రమే కాదు ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులు ఈ రోజును హనుమతుండిని అత్యంత భక్తిశ్రద్దలతో పూజిస్తారు. ఈ రోజున భక్తులు బజరంగ బలి ఆశీర్వాదం కోసం రామలయలను, హనుమంతుడి ఆలయాలను సందర్శిస్తారు. ఉపవాసం ఉంటారు. హనుమాన్ చాలీసాను జపిస్తారు. అయితే ఈ ఆధ్యాత్మిక వేడుకను జరుపుకోవడానికి అనుసరించాల్సిన నిర్దిష్ట సంప్రదాయాలు, నిబంధనలు ఉన్నాయి. అలాగే నివారించాల్సిన పద్ధతులు కూడా ఉన్నాయి. దృక్ పంచాంగం ప్రకారం చైత్ర మాసం పౌర్ణమి తిథి శనివారం, ఏప్రిల్ 12వ తేదీ హనుమంతుడి జయంతిని పౌర్ణమి రోజు జరుపుకోనున్నారు. హిందూ మతంలో ముఖ్యమైన పంగడ కనుక చాలా మంది ఈ రోజు ఉపవాసం ఉంటారు. హనుమంతుడిని అత్యంత భక్తిశ్రద్దలతో పుజిస్తారు.

# వైభవంగా కొల్హాపూర్ మహలక్ష్మి రథోత్సవం

కొల్హాపూర్ మహలక్ష్మి రథోత్సవం ప్రతి సంవత్సరం చైత్ర మాసంలో చైత్ర పౌర్ణమి రోజున ఈ ఉత్సవం జరుగుతుంది. ఈ ఏడు ఏప్రిల్ 23వ తేదీన మంగళ వారం లక్ష్మీ దేవి మూర్తిని కలిగి ఉన్న రథాన్ని రాత్రి 7:30 నుండి ఊరేగింపుగా తీసుకు వెళతారు.. ఈ సందర్భంగా వెండి రథాన్ని ప్రత్యేక దీపాలు, పూలతో అలంకరించారు. హిందూ సాంప్రదాయంలో లక్ష్మీదేవిని పూజించడం సర్వత్రా కనిపించే దయినా, అనునిత్యం పూజలందుకునే శ్రీమహలక్ష్మికి మన దేశంలో విడిగా వున్న ఆలయాలు తక్కువే. లక్ష్మీదేవికి ప్రత్యేకించి వున్న ఆలయాలలో కొల్హాపూర్ ఆలయం ముఖ్యమయినది. ఈ ఆలయం మహారాష్ట్రలోని కొల్హాపూర్ లో పంచగంగ నది ఒడ్డున బెంగళూరు మరియు పూణే మధ్య జాతీయ రహదారిపై ఉంది. ఇది అమ్మవారి అష్టాదశ శక్తి పీఠాలలో ఏడవది. స్కాంద పురాణం, దేవీ భాగవతాలలోఈ క్షేత్రాన్ని కరవీర నగరమని, దేవిని కరవీర మహలక్ష్మి అని ప్రస్తుతించారు. పరమశివుడికి కాశీ ఎలా అవిముక్త క్షేత్రమో, శ్రీ మహావిష్ణువుకి, లక్ష్మీదేవికి ఇది అవిముక్త క్షేత్రం. వారీ క్షేత్రాన్ని ఎప్పుడూ విడవకుండా వుంటారు. అగస్త్య మహాముని అచంచల శివభక్తుడు. ఏటా కాశీ వెళ్లి విశ్వనాథుణ్ణి దర్శించుకునేవాడు. వృద్ధాప్యంలో అగస్త్యుడికి సుదూరంలో ఉన్న కాశీ నగరాన్ని దర్శించుకోవడం కష్టమనిపించి, శివుడి గురించి తపస్సు చేయగా, శివుడు ప్రత్యక్షమై, వరం కోరుకోమన్నాడు. అగస్త్యుడు తాను వయోభారంతో ఏటా కాశీలో ఉన్న విశ్వనాథుణ్ణి దర్శించుకోలేకపోతున్నానని, కాశీకి ప్రత్యామ్నాయంగా తనకో క్షేత్రాన్ని చూపిస్తే, అక్కడే తాను శివుణ్ణి దర్శిస్తానని కోరాడు. కాశీతో సమానమైన ప్రాశస్త్యం గల నగరం కొల్హాపురమని, అక్కడ శ్రీ మహాలక్ష్మి అమ్మవారు కొలువై ఉన్న క్షేత్ర సందర్శనం తనను కాశీలో దర్శించుకున్నంత పుణ్యఫలాలనిస్తుందని చెప్పాడట. శివుని ఆనతిమేరకు అగస్త్యుడు కొల్హాపూర్‌లో మహాలక్ష్మిని, అతిబలేశ్వరస్వామిని దర్శించి పునీతుడయ్యాడని ఇక్కడి స్థలపురాణాల ద్వారా స్పష్టం అవుతున్నది. ప్రళయకాలంలో శివుడు తన త్రిశూలంతో కాశీ పట్టణాన్ని ఎత్తి రక్షిoచినట్లు, మహాలక్ష్మి ఈ క్షేత్రాన్ని తన కరములతో ఎత్తి రక్షిoచింది. అందుకే ఆమె కరవీర మహాలక్ష్మి అయింది అంటారు. భృగు మహర్షి చేసిన అవమానాన్ని తట్టుకోలేని మహాలక్ష్మి వైకుంఠాన్ని విడిచి సహ్యాద్రి పర్వత ప్రాంతంలోని కొల్హాపూర్‌లో వెలిశారని ఒక కథ. శంకరాచార్యులవారు ఈ ఆలయాన్ని దర్శించి ఇక్కడ శ్రీ చక్రాన్ని స్థాపించారు. తర్వాత విద్యాశంకర భారతి ఈ క్షేత్ర వైశిష్ట్యాన్ని గుర్తించి ఇక్కడ ఒక మఠం నిర్మించారు. దత్తాత్రేయుడు ప్రతి రోజూ మధ్యాహ్నం ఇక్కడ భిక్ష చేస్తారని ప్రతీతి. దానికి చిహ్నంగా ఇక్కడ ఆయనకి ఉపాలయం వున్నది. షుమారు 6 వేల సంవత్సరాల క్రితం ఆలయంగా భావిస్తారు. తర్వాత అనేక రాజుల సమయాలలో అభివృద్ధి చెందిన ఈ మందిరం విశాల ప్రాంగణంలో హేమాడ్ పంత్ శైలిలో, శిల్ప కళా నైపుణ్యంతో నిర్మింపబడింది. 7 వ శతాబ్దం లోని ఈ దేవాలయాన్ని చాళుక్య వంశ రాజైన కరన్దేవ్ తిరిగి చాలాకాలం తరువాత దీని నిర్మాణాన్ని చేపట్టారు. ఈ పవిత్ర స్థల నిర్మాణ శైలి హేమండ్ పతి ప్రేరణతో చేయబడింది. ఈ ఆలయాన్ని యాదవ వంశీయులు 8 వ శతాబ్దంలో మరింత అందంగా తీర్చిదిద్దారని చెపుతారు. ఈ నగరాన్ని కోల్‌పూర్ అని కోల్‌గిరి అని, కొలదిగిరి పట్టణ్ అని



పిలిచేవారు. 'కొల్లా' అంటే 'లోయ'అని, 'పూర్' అంటే పట్టణమనే అర్థంలో ఈ క్షేత్రం విలసిల్లిందని చెబుతారు. కొల్హాపూర్ క్షేత్రాన్ని 1359వ సంవత్సరం వరకు శివాజీ మహారాజు పూర్వీకులు పాలించగా, 17వ శతాబ్దంలో ఛత్రపతి శివాజీ ఏలుబడిలో దినదిన ప్రవర్ధమానమైందని తెలుస్తోంది. నాలుగు దిక్కులా ముఖద్వారాలు కలిగి ఆలయం 5 గోపురాలకింద వుంటుంది. మధ్యలో ఒక గోపురం, నాలుగు దిక్కులా నాలుగు గోపురాలు. తూర్పు గోపురం కింద మహాలక్ష్మి, మధ్య కుమార మండపం, పడమర గణపతి, ఉత్తర దక్షిణ గోపురాల కింద మహాకాళి, మహా సరస్వతి కొలువుతీరి వున్నారు. ఉపాలయాలలో వెంకటేశ్వరస్వామి, నవగ్రహాలు, రాధా కృష్ణ, కాలభైరవ, వినాయకుడు, సింహవాహిని, తుల్జాభవాని వగైరా అనేక దేవీ దేవతలున్నారు. గర్భగుడిలో అమ్మవారి విగ్రహం సుమారు ఆరడుగుల చదరంగా ఉన్న ఎత్తైన వేదిక మీద రెండడుగుల పీఠం, దానిమీద మహాలక్ష్మి కూర్చొని ఉన్న భంగిమలో ఉంటుంది. చతు ర్భుజి. నాలుగు చేతులలో పండు, గద, డాలు, పానపాత్ర ధరించి వుం టుంది మూడడుగుల ఎత్తున్న మూర్తి, అనేక ఆభరణాలతో సుసజ్జిత. చాలా అందంగా ఆకర్షణీయంగా ఉంటుంది. వెనుక సింహ వాహ నము కనబడుతుంది. మూలవిరాట్ పడమటి ముఖంగా వుంటుంది. ఇక్కడ సూర్యకిరణాలు ప్రతిరోజూ దేవతా విగ్రహానికి బంగారు సొగ సులు అందిస్తూ తాకే విధంగా ఈ ఆలయం నిర్మించబడింది. సంవత్సరానికి 2, 3 సార్లు...సూర్యాస్తమయం అయినపుడు సూర్యుని కిరణాలు ఈ కిటికీ గుండా ప్రతి సంవత్సరం 21 మార్చి, 21 సెప్టెంబరు లలో మూడు రోజులపాటు విగ్రహంపై పడతాయి. పడమటి దిక్కులోగల చిన్న కిటికీగుండా అమ్మవారి ముఖాన్ని తాకుతాయి. ఈ ప్రత్యేక దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తారు. గర్భగుడి గోడపై శ్రీచక్రం వుండటం ఇక్కడ ప్రత్యేకం... మొదట ఒక్క మహాలక్ష్మినే ప్రతిష్టించారు. తర్వాత 11వ శతాబ్దంలో గండరాదిత్య హయాంలో మరమ్మత్తులు, ప్రదక్షిణబాట, మహాకాళీ, మహాసరస్వతి ప్రతిష్ట జరిగాయి. మూలవిరాట్ కి మహాకాళికి మధ్య మహలక్ష్మి యంత్రం స్థాపించ బడింది. దీనిపైన గాజుపలక వుండటంతో భక్తులు దర్శించుకోవటానికి వీలుగా వుంటుంది. మహారాష్ట్రీయులకు కొల్హాపూర్ మహాలక్ష్మి అత్యంత పవిత్ర యాత్రాస్థలం. వీరు అమ్మవారిని 'అంబాబాయి' అని పిలుస్తారు. అమ్మవారికి రోజూ అయిదు సార్లు అర్చన జరుగుతుంది. ఉదయం అయిదు గంటలకు శ్రీ మహా లక్ష్మీ దేవికి సుప్రభాత సేవ చేస్తారు. కాకడ హారతి ఇస్తారు. ఉదయం ఎనిమిది గంటలకు షోడశోపచార పూజ నిర్వహిస్తారు. మధ్యాహ్నం, సాయంత్రాలలో పూజ, శేజ్ హారతి జరుపుతారు. అమ్మవారికి ప్రతి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. చైత్రమాసంలో వచ్చే పౌర్ణమితో పాటుగా నవరాత్రులపుడు అమ్మవారికి వేడుకలు జరుపుతారు. ప్రతి శుక్రవారం సాయంత్రాలలో, పౌర్ణమి నాడు, అమ్మవారిని ఆలయం వెలుపల ఊరేగిస్తారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494**

# గోశాల గోవుల మృతి ఆరోపణలు వాస్తవం కాదు

- అత్య ప్రచారాలుగా కొట్టిపారేసిన టిటిడి



**తిరుమల, ఏప్రిల్11(నినాదం న్యూస్):** గోశాలలో ఇటీవల గోవులు మృతి చెందాయంటూ కొద్దిమంది సోషల్ మీడియాలో చేస్తున్న ప్రచారం వాస్తవం కాదని టిటిడి ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. మృతి చెందిన గోవుల ఫొటోలు అంటూ సోషల్ మీడియాలో వైరల్ అవుతోన్న ఫొటోలు అసలు గోశాలకు సంబంధించినవి కావు, దురుద్దేశంతో కొద్ది మంది మృతి చెందిన గోవుల ఫొటోలను టిటిడి గోశాలలో మృతి చెందినవిగా చూపించి.. భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా చేస్తున్న ప్రచారం అని కొట్టిపారేసింది.. గోవుల చనిపోయా యంటూ చేస్తున్న ప్రచారాన్ని ఖండించిన టిటిడి, ఇలాంటి అవాస్తవ ప్రచారాన్ని నమ్మవద్దని విజ్ఞప్తి చేసింది.. టిటిడి ముఖ్య ప్రజా సంబంధాల అధికారిచే ఈ ప్రకటన విడుదల చేసింది. తిరుమల తిరుపతి దేవస్థానం నకు చెందిన గోశాలలో గోవులు మృతిచెందాయంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి.. ఇక, ఈ వ్యవహారంపై టిటిడి మాజీ చైర్మన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత భూమన కరుణాకర్‌రెడ్డి.. ఆరోపణలు గుప్పించారు.. హిందూ ధర్మ పరిరక్షణ ధ్యేయం అంటున్న ఎన్డీఏ ప్రభుత్వంలో వందకు పైగా గోవులు చనిపోయాయని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన.. స్వీ గోశాలలో గత మూడు నెలలుగా వందకుపైగా ఆవులు చనిపోతున్నా.. పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.. అయితే, ఎస్వీ గోశాలలో గోవులు మృతిచెందాయంటూ జరుగుతోన్న ప్రచారంపై స్పందించిన టిటిడి గోశాలలో గోవులు మృతి చెందాయంటూ వస్తున్న వార్తలు అవాస్తవం అని కొట్టిపారేసింది..

# మంగళగిరిలో తొలి ప్రభుత్వ లీప్ పాఠశాల

- అత్యున్నత ప్రమాణాలతో ఏర్పాటు
- ఇళ్ల పట్టాలు పంపిణీలో నారా లోకేష్ వెల్లడి



**అమరావతి, ఏప్రిల్11(నినాదం న్యూస్):** లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ పేరిట నూతన విద్యా విధానానికి శ్రీకారం చుడుతున్నామని విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. అత్యున్నత ప్రమాణాలతో తొలి ప్రభుత్వ లీప్ పాఠశాలను మంగళగిరిలో ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. ఎన్డీఏ కూటమి ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని ఓ క్రమపద్ధతిలో నెరవేరుస్తోందని అన్నారు. ఇచ్చిన ప్రతీ హామీ నిలబెట్టుకుంటామని మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. మంగళగిరికి మంజూరైన ఆంధ్రప్రదేశ్‌లో తొలి వందపడకల ప్రభుత్వ ఆస్పత్రికి 13వ తేదీన శంకుస్థాపన చేస్తున్నామని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. ప్రతిపక్షంలో ఉండగానే మంగళగిరి కోసం సొంత ఖర్చులతో 26 సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తే... అధికారంలో ఉండగా ఇంకెంత చేయగలనో ఆలోచించాలని అన్నారు. మంగళగిరిలో పోటీ చేయాలని 2019లో తీసుకున్న నిర్ణయం తన జీవితాన్నే మార్చేసిందని చెప్పారు. మంగళగిరిలో నాల్గో రోజు 'మన ఇల్లు-మన లోకేష్' కార్యక్రమం చేపట్టారు. పేదలకు మంత్రి నారా లోకేష్ శాశ్వత ఇంటి పట్టాలు అందజేస్తున్నారు. రత్నాల చెరువుకు చెందిన 600 మందికి, తాడేపల్లిలోని మహానాడు ప్రాంతానికి చెందిన 430 మంది పేదలకు శాశ్వత పట్టాలు పంపిణీ చేశారు. మొత్తం 1030 పేద కుటుంబాలకు శాశ్వత ఇంటి పట్టాలను మంత్రి నారా లోకేష్ పంపిణీ చేశారు.

# విశాఖలో మేయర్‌పై.. అవిశ్వాస తీర్మానం

- మారుతున్న రాజకీయ సమీకరణం
- టిడిపిలోకి చేరుతున్న 74వ వార్డుసభ్యుడు తిప్పల

**విశాఖపట్టణం, ఏప్రిల్11(నినాదం న్యూస్):** గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అవిశ్వాస పరీక్షకు సమయం దగ్గర పడుతోన్న వేళ.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఊహించని షాక్ తగిలింది. 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీ రెడ్డి.. తెలుగుదేశం పార్టీ కండువా కప్పేసుకోవడానికి సిద్ధం అయ్యారు. గాజువాక ప్రాంతానికి చెందిన వంశీ.. వైసీపీకి గుడ్‌బై చెప్పి.. పార్టీ మారడం ఆసక్తికర పరిణామం. అయితే, తిప్పల వంశీ రెడ్డి తండ్రి తిప్పల నాగిరెడ్డి 2019 ఎన్నికల్లో.. గాజువాక నియోజకవర్గం నుంచి జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై విజయం సాధించారు. గత ఎన్నికలో టిక్కెట్ లభించకపోయినా జగన్మోహన్ రెడ్డి వెన్నంటే వున్నారు. ప్రస్తుతం వంశీ సోదరుడు దేవన్.. గాజువాక వైసీపీ ఇంఛార్జ్‌గా ఉన్నారు. మరో ముగ్గురు కార్పొరేటర్లను తమవైపు తిప్పుకో గలిగితే కూటమి మ్యాజిక్ ఫిగర్‌కు చేరువయినట్టే లెక్క. మరోవైపు, వైఎస్ఆర్‌సీపీ నుంచి ఇటీవల కూటమిలో చేరిన వాళ్లకు టచ్‌లోకి వెళ్లింది. మారుతున్న సమీకరణాల నేపథ్యంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ ఆసక్తికరమైన కామెంట్ చేశారు. అధికారంలో ఉన్న పార్టీ కావడంతో ఎటువంటి ఒత్తిళ్లు లేకుండానే కార్పొరేటర్లు.. తమ పార్టీలో చేరుతున్నారని చెప్పారు. మేయర్ పీఠం మారుతుందనే నమ్మకం తమకు ఉందన్నారు. కార్పొరేటర్ తిప్పల వంశీ రెడ్డితో ఉదయం నుంచి ఓ హోటల్లో టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్., ఎమ్మెల్యేలు వెలగపూడి, వంశీ యాదవ్.. మంతనాలు సాగించారు. మేయర్ పీఠం ఖచ్చితంగా కూటమిదే అని ధీమా వ్యక్తం చేస్తున్నారు.. కాగా, గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పై అవిశ్వాసం తీర్మానం చుట్టూ రాజకీయం రసకందాయంలో పడింది. అవిశ్వాసం నెగ్గితే మేయర్, డిప్యూటీ- మేయర్ పంపకాలపై కూటమిలో ఏకాభిప్రాయం కుదరడం లేదని తెలుస్తోంది.. డిప్యూటీ మేయర్ పై క్లారిటీ రాకుండా క్యాంప్ రాజకీయాలకు వెళ్లలేమని జనసేనలో సగం మంది కార్పొరేటర్లు తేల్చేశారట.. దీంతో అటు టీడీపీ, ఇటు- జనసేన నాయకత్వం మల్లగుల్లాలు పడుతోంది. ఇక, ఈ నెల 19వ తేదీన జీవీఎంసీ కౌన్సిల్ ప్రత్యేక సమావేశం జరుగుతుంది. మేయర్ హరి వెంకట కుమారి అవిశ్వాస పరీక్షలో నెగ్గుతారా.. లేదా.. అనేది అప్పుడు తేలనుంది..మరోవైపు., క్యాంప్ రాజకీయాలు దేశం దాటేయడంతో రాజకీయ ఉత్కంఠ పెరుగుతోంది. టీడీపీ కార్పొరేటర్లు మలేషియాలో మకాం వేస్తే.. వైసీపీ తన వర్గాన్ని శ్రీలంకలో మోహరించింది. కమ్యూనిస్టు పార్టీలకు ఇద్దరు సభ్యులు ఉండగా.. అవిశ్వాసం ఓటింగ్‌కు దూరంగా ఉంటారని సమాచారం.

# బీసీల అభ్యున్నతికి.. అందరం కృషి చేస్తున్నాం






- టిడిపికి ముందునుంచీ బిసిల వెన్నుదన్ను
- పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన సీఎం చంద్రబాబు

**ఏలూరు, ఏప్రిల్11(నినాదం న్యూస్):** టిడిపికి మొదటి నుంచి వెన్నెముక బీసీ వర్గాలేనని ఎపి సిఎం చంద్రబాబు అన్నారు. తనతో పాటు ప్రధాని మోడి, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ కలిసి వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని చెప్పారు. ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం వడ్లమానులో బీసీ వర్గాలతో నిర్వహించిన ప్రజావేదికలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ ... బీసీలకు కార్పొరేషన్లు పెట్టి ఆయా వర్గాలకు మేలు చేస్తున్నామన్నారు. ఎన్టీఆర్ హయాంలో బీసీ గురుకులాలు వచ్చాయని తెలిపారు. విదేశాల్లో చదువుకునే వారికి రూ.15 లక్షల సాయం అందిస్తున్నామన్నారు. సివిల్స్, గ్రూప్స్ రాసేవారికి అండగా ఉన్నామన్నారు. అమరావతిలో సివిల్స్ కోచింగ్ కేంద్రం ఏర్పాటు- చేస్తున్నామని వెల్లడించారు. బ్యాచ్‌కు 500 మందికి చొప్పున శిక్షణ ఇస్తామన్నారు. ఆదరణ-3 కింద ఏటా రూ.వెయ్యి కోట్లు- ఖర్చు చేస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. నేతన్నలకు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నామన్నారు. ఇల్లు కట్టుకునే వెనుకబడిన వర్గాలకు అదనంగా రూ.50వేలు ఇస్తామన్నారు. ఎస్సీల ఇళ్లకు ఉచితంగా సోలార్ ప్యానల్స్ మంజూరు చేస్తున్నామని చంద్రబాబు ప్రసంగించారు. మహాత్మా జ్యోతిరావు ఫులే జయంతి కార్యక్రమంలో భాగంగా సీఎం అక్కడికి వెళ్లారు. గ్రామంలో కులవృత్తులు చేసుకునేవారి ఇళ్లకు వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన నక్కబోయిన కోటయ్య ఇంటితో పాటు ఆయన పశువుల పాకను పరిశీలించారు. అనంతరం బీసీ వర్గానికి చెందిన బత్తుల జగన్నాథం క్షౌరశాలను చంద్రబాబు పరిశీలించి ఆయనతో మాట్లాడారు. జగన్నాథం ఆర్థిక పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అత్యాధునిక పరికరాలతో కూడిన కిట్‌ను ఆయనకు సీఎం బహూకరించారు. అనంతరం ఆగిరిపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులోని ప్రజావేదిక వద్దకు సీఎం చంద్రబాబు చేరుకున్నారు. మహాత్మా జ్యోతిబా ఫులే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ తర్వాత అక్కడ వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. మంత్రి పార్థసారథి ఆధ్వర్యంలో యాదవ సంఘం నేతలు సీఎంకు గొర్రె పిల్లను బహూకరించారు. అంతకుముందు హెలిప్యాడ్ వద్ద సీఎంకు మంత్రులు పార్థసారథి. సవిత, పలువురు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. సీఎంను చూసేందుకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు.

# నేడు ఏపీ ఇంటర్ ఫలితాల ప్రకటన

- మంత్రి నారా లోకేష్



**అమరావతి, ఏప్రిల్11(నినాదం న్యూస్):** ఏపీలో శనివారం ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు విడుదల కానున్నాయి. ఈ మేరకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సోషల్ విరీడియా వేదికగా పేర్కొన్నారు. శనివారం ఉదయం 11 గంటలకు ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాల పరీక్షల ఫలితాలు విడుదల చేస్తామన్నారు. విద్యార్థుల తమ ఫలితాలను ఆన్‌లైన్‌లో చూసుకోవచ్చునని తెలిపారు. మన మిత్ర వాట్స్ యాప్ నంబర్‌కు 9552300009లో కూడా ఫలితాలు తెలుసుకోవచ్చునని చెప్పారు. అందరికి మంచి ఫలితాలు రావాలని కోరుకుంటూ మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు చెప్పారు. కాగా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు మార్చి1న ప్రారంభం అయ్యాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించారు.మార్చి 20వ తేదీ వరకు పరీక్షలు జరిగాయి. ఇప్పటికే ఇంటర్ పరీక్షల మూల్యాంకనం వేగంగా కొనసాంది. ఏప్రిల్ 6 నాటికి మూల్యాంకనం పూర్తి చేశారు. ఆ తర్వాత ఫలితాలను కంప్యూటరీకరణ చేసేందుకు 5-6 రోజుల సమయం పట్టింది. తొలిరోజు మొదటి సంవత్సరం విద్యార్థులకు ద్వితీయ భాషపై పరీక్ష నిర్వహించారు. ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాల విద్యార్థులకు రోజు మార్చి రోజు పరీక్షలు జరిగాయి. ఈ క్రమంలో అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా 1,535 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. 10.58 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమేరాలు ఏర్పాటు- చేసి ఆన్‌లైన్‌లో ఉన్నతాధికారుల కార్యాలయాలకు అనుసంధానం చేశారు. పరీక్షా కేంద్రాలను 'నో మొబైల్ జోన్'గా ప్రకటించారు. ఈ సంవత్సరం -టె-న్త్, ఇంటర్ హాల్‌టికెట్లు- విడుదల చేసినట్టుగానే వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఫలితాలు కూడా విడుదల చేసేందుకు సన్నాహాలు చేశారు. అధికారిక వెబ్‌సైట్ ద్వారా విద్యార్థులు తమ ఫలితాలను చూసుకోవచ్చు. ఇకపోతే తెలంగాణలో ఇంటర్ పరీక్షలు మార్చి 5న మొదల్కె 25వ తేదీతో ముగిసాయి. ప్రస్తుతం మూల్యాంకన పక్రియ వేగంగా కొనసాగుతోంది. ఏప్రిల్ చివరి వారంలో ఫలితాలు విడుదల చేయనున్నట్లు- తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి అధికారిక వర్గాల సమాచారం. లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ పేరిట నూతన విద్యా విధానానికి శ్రీకారం చుడుతున్నామని విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. అత్యున్నత ప్రమాణాలతో తొలి ప్రభుత్వ లీప్ పాఠశాలను మంగళగిరిలో ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. ఎన్డీఏ కూటమి ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని ఓ క్రమపద్ధతిలో నెరవేరుస్తోందని అన్నారు. ఇచ్చిన ప్రతీ హామీ నిలబెట్టుకుంటామని మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. మంగళగిరికి మంజూరైన ఆంధ్రప్రదేశ్‌లో తొలి వందపడకల ప్రభుత్వ ఆస్పత్రికి 13వ తేదీన శంకుస్థాపన చేస్తున్నామని మంత్రి నారా లోకేష్ వెల్లడిరచారు. ప్రతిపక్షంలో ఉండగానే మంగళగిరి కోసం సొంత ఖర్చులతో 26 సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తే... అధికారంలో ఉండగా ఇంకెంత చేయగలనో ఆలోచించాలని అన్నారు. మంగళగిరిలో పోటీ చేయాలని 2019లో తీసుకున్న నిర్ణయం తన జీవితాన్నే మార్చేసిందని చెప్పారు. మంగళగిరిలో నాల్గో రోజు 'మన ఇల్లు-మన లోకేష్' కార్యక్రమం చేపట్టారు. పేదలకు మంత్రి నారా లోకేష్ శాశ్వత ఇంటి పట్టాలు అందజేస్తున్నారు. రత్నాల చెరువుకు చెందిన 600 మందికి, తాడేపల్లిలోని మహానాడు ప్రాంతానికి చెందిన 430 మంది పేదలకు శాశ్వత పట్టాలు పంపిణీ చేశారు. మొత్తం 1030 పేద కుటుంబాలకు శాశ్వత ఇంటి పట్టాలను మంత్రి నారా లోకేష్ పంపిణీ చేశారు.

# తిరుమల మాదిరిగా ఒంటిమిట్టలోనూ.. ప్రతిరోజు అన్నదానం



**తిరుమల, ఏప్రిల్11(నినాదం న్యూస్):** తిరుమల మాదిరిగా ఒంటిమిట్టలోనూ ప్రతిరోజు అన్నదానం కార్యక్రమం నిర్వహించాలని సీఎం చంద్రబాబు నాయుడు టీటీడీ బోర్డును కోరారు. ఒంటిమిట్ట రాములోరి కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు దంపతులు పాల్గొన్నారు. స్వామి అమ్మ వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. సీతారాముల కల్యాణోత్సవం ముగిసిన తర్వాత సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడారు. తిరుమలలో మొట్టమొదటి సారిగా నందమూరి తారకరామారావు అన్నదాన కార్యక్రమం చేపట్టారని గుర్తు చేశారు. ఈ రోజు 2200 కోట్ల రూపాయల డబ్బులు ఉన్నాయని, ప్రతి రోజూ లక్ష మందికి తిరుమలలో అన్నదాన కార్యక్రమం చేస్తున్నారని తెలిపారు. తిరుమల మాదిరిగా ఇక నుంచి ఒంటిమిట్టలోనూ భక్తులకు అన్న ప్రసాదం అందించాలని టీటీడీని కోరారు. ఇందుకు బోర్డులో చర్చించి త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని టీటీడీ చైర్మన్ బదులిచ్చారు. ఒంటిమిట్ట కూడా పవిత్రమైన గుడి అని చెప్పారు. ఒంటిమిట్టకు వచ్చిన భక్తులు ఆకలితో వెళ్లకూడదని తెలిపారు. తిరుమలలో ఎంత పవిత్రంగా ఉచిత అన్న ప్రసాదం పెడుతున్నారో.. ఒంటిమిట్టలో కూడా పెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఒంటి మిట్టలో అన్ని సౌకర్యాలు కల్పించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చస్తామని చెప్పారు. సీతారాముల కల్యాణం చూసి పరవశించిపోయామని చంద్రబాబు తెలిపారు. "ఒంటిమిట్టను టెంపుల్ టూరిజంగా తయారు చేస్తాం. పక్కనే ఉన్న చెరువును బ్యూటిఫికేషన్ చేస్తాం. భక్తులు రెండు, మూడు రోజులు ఇక్కడే ఉండేలా టూరిజాన్ని ఏర్పాటు చేస్తాం. దేవాలయాలు లేకపోతే కుటుంబ వ్యవస్థ ఉండేదికాదు. ప్రపంచంలో ఏ దేశానికి లేనటువంటి గొప్ప వారసత్వ సంపద కుటుంబ వ్యవస్థ. కుటుంబం కోసం ఆలోచిస్తాం. ఒకరికొకరికి భద్రత ఇస్తాం. కష్టాల్లో ఉంటే ఆదుకుంటాం. ఇలాంటి వ్యవస్థ ప్రపంచంలో ఏ దేశంలోనూ లేదు. అలాంటి వ్యవస్థను కాపాడుకుని మన తర్వాత వారసులకు అప్పగించాల్సిన బాధ్యత మనకుంది. రామరాజ్యం తీసుకురావడమే నా ఆకాంక్ష. శ్రీరాముడు నాకు స్ఫూర్తి. రాముడి పాలన ఇవ్వాలి. ప్రతి ఒక్కరికి మేలు చేయాలని శ్రీరాముడి సాక్షిగా చెబుతున్నా" అని చంద్రబాబు పేర్కొన్నారు.

# పొలిటికల్ సీరియస్ గురించి మీరే మాట్లాడాలి..

- ఎమ్మెల్సీ కవితపై జనసేన నేత ఫైర్



**అమరావతి, ఏప్రిల్11(నినాదం న్యూస్):** ఎమ్మెల్సీ కవితపై ఏపీ జనసేన నేత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై తెలంగాణ బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. పవన్ కళ్యాణ్ సీరియస్ పొలిటీషియన్ కాదని, దురదృష్టవశాత్తు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి డిప్యూటీ సీఎం అయ్యారన్న తెలంగాణ ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలపై జనసైనికులు తీవ్ర స్థాయిలో భగ్గుమంటున్నారు. ఏ మాత్రం పొలిటికల్ నాలెడ్జ్ లేకుండానే పవన్ కళ్యాణ్ గత ఏడాది జరిగిన ఎన్నికల్లో పోటీ చేసిన అన్ని స్థానాల్లో విజయం సాధించారా? అంటూ ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ఈ క్రమంలో పవన్ కళ్యాణ్ రాజకీయానికి మీ రాజకీయానికి చాలా తేడా ఉందంటూ జనసేన సైనికులు సెటైర్లు పేల్చుతున్నారు. ఈ క్రమంలో తాజాగా జనసేన నేత, ప్రముఖ కమెడియన్ పృథ్వీరాజ్ ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యల పై స్పందించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సీరియస్ పొలిటీషియన్ కాదా?.. పొలిటికల్ సీరియస్ గురించి మేడం మాట్లాడటం బాగుందని ఎద్దేవా చేశారు. ఇచ్చిన శాఖకు 200 శాతం న్యాయం చేసిన పవన్ కళ్యాణ్ ఎక్కడ, పదవి అడ్డుపెట్టుకుని మద్యం కుంభకోణం చేసిన మీరెక్కడ అంటూ జనసేన నేత పృథ్వీ రాజ్ మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ట్విట్టర్ వేదికగా వెల్లడించారు.


బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, కేరాఫ్ బజాజ్ ఆటో లిమిటెడ్ కాంప్లెక్స్ ముంబై పూణే రోడ్ అకుర్డి పూణే 411035, కార్పొరేట్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, పూణే-అహ్మద్ నగర్ రోడ్ ఆఫ్, విమన్ నగర్, పూణే 411014, బ్రాంచ్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్. 1వ అంతస్తు 4-2-24 సునీల్ భవనం ఎ నుండి జెడ్ వరకు మెగా ఎంపోరిమ్ ప్రకాశం రోడ్ మెయిన్ రోడ్ తుని 533401 ఆంధ్రప్రదేశ్. అధీకృత అధికారి వివరాలు: పేరు: విష్ణు కైమల్, ఇమెయిల్ ఐడి: vishnu.kaimal@bajajfinserv.in మొబైల్ నెం. +91 7972125519

BAJAJ FINSERV

అనుబంధం-4-ఎ (రూల్ 8 (6)లోని నిబంధనలను చూడండి)
SARFAESI చట్టం 2002 కింద ఇ-వేలం అమ్మకపు ప్రకటన
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("యాక్ట్") క్రింద స్థిరాస్తుల అమ్మకం

ఈ నోటీస్ ద్వారా సాధారణ ప్రజానీకానికి మరియు రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/ తనఖాదారు(లు)కు తెలియజేయునది ఏమనగా బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("BFL") వద్ద తనఖా పెట్టబడిన దిగువ తెలిపిన సెక్యూర్డ్ ఆస్తికి సంబంధించి, చట్టంలోని నిబంధనల క్రింద దిగువ సంతకందారు అయిన అధీకృత అధికారి ద్వారా స్వాధీనము చేసుకొని, దిగువ తెలిపిన మొత్తము మరియు వర్తించు తదుపరి వడ్డీ, చార్జీలు మరియు వ్యయాలు వగైరా రాబట్టు కొనుటకు వేలం ద్వారా విక్రయించబడును. క్రింద వివరించిన సెక్యూర్డ్ ఆస్తిని సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ ("ది రూల్స్") యొక్క రూల్ 8 & 9 ప్రకారం క్రింద వివరించిన బకాయిల రాబట్టుకొనుటకు "ఎలా ఉన్నది అలానే, ఏది ఎలా ఉన్నదో అది అలానే(( మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన విక్రయించబడును.

ఇ-వేలం యొక్క వివరాలు

| | |
|---|---|
| రుణగ్రహీత పేరు & చిరునామా | 1. రమణ ఏజెన్సీస్ మరియు ప్రొప్రైటర్ పాలూరి శివ, నివాసం: సర్వే నెం 145, షాప్ నెం 01, శ్రీ ప్రకాష్ స్కూల్ ఎదురుగా, పి.ఎల్.పురం విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-531126 మరియు ఎస్. నెం. 58/11, హనుమాన్ విగ్రహం దగ్గర, ఉద్దండపురం (గ్రా & పం), నక్కపల్లి (మం), విశాఖ జిల్లా, ఆంధ్రప్రదేశ్-531126. 2. పాలూరి శివ తండ్రి పాలూరి దొంగబాబు 3. రెడ్డి స్వాతి అలియాస్ పాలూరి స్వాతి భర్త పాలూరి శివ, ఇరువురి 2 & 3 నివాసం: 3-78, ఉద్దండపురం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్- 531126. సంప్రదించండి:- 9948084823 ఇమెయిల్: Email:sivajames823@gmail.com |
| రుణ ఖాతా నెంబర్ | P613PBL3306635 |
| సెక్షన్ 13(2) క్రింద చట్టబద్ధమైన డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం | నోటీసు తేదీ 21-అక్టోబర్-2023 డిమాండ్ మొత్తం రూ.33,37,978/- |
| 10.04.2025 నాటికి బకాయి మొత్తం | 10.04.2025 నాటికి రూ.41,70,118.75/- (రూపాయలు నలభై ఒక లక్షల డెబ్బై వేల నూట పద్దెనిమిది మరియు పైసలు డెబ్బై ఐదు మాత్రమే) |
| స్థిరాస్తి వివరణ | ఆం.ప్ర., విశాఖ జిల్లా, నక్కపల్లి (మం), ఉద్దండపురం (గ్రా & పం), హనుమాన్ విగ్రహం దగ్గర, ఎస్.నెం. 58/11 వద్ద ఉన్న భూమి యావదాస్తి. ఏరియా 272 చ.గ.లు. సరిహద్దులు- తూర్పు-రోడ్డు, పడమర- పి శ్రీను & దివానం యొక్క స్థలం, ఉత్తరం- రోడ్డు, దక్షిణం:- రామల మన్నియ్య ఇల్లు. |
| రిజర్వ్ ధర రూ.లలో | రూ.53,30,520/- |
| బయానా | రూ.5,33,052/- |
| ఇ-వేలం తేదీ మరియు సమయం | 29/04/25న ఉ. 11:00 గం.ల నుండి మ. 1:00 గం.ల వరకు |
| ఇ-వేలం పోర్టల్ | https://bankauctions.in |
| బయానా దాఖలుకు ఆఖరి తేదీ | 28/04/2025 |
| బిడ్ పెరుగుదల మొత్తం రూ.లలో | రూ.25,000/- |
| సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తెలిసిన తాకట్టు రుణభారాలు | తెలియదు |
| ఆస్తి తనిఖీ తేదీ | 12/04/25 నుండి 28/04/25 వరకు పని దినాలలో ఉ. 10 గం.ల నుండి సా. 5 గం.ల మధ్య ముందస్తు అపాయింట్‌మెంట్‌తో. |

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీతలకు తెలియజేయునది ఏమనగా దిగువ షెడ్యూల్ చేసిన తేదిన వేలం ఏదేని కారణముచేత విఫలమైనచో, అప్పుడు సెక్యూర్డ్ క్రెడిటార్ విచక్షణ మేరకు ప్రైవేట్ ఒప్పందం ద్వారా అమ్మకం రూపములో సెక్యూరిటీ ఇంటరెస్ట్ అమలు చేసుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ ముందుకు సాగెదరు. అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కొరకు https://bankauctions.in మరియు https://www.bajajfinserv.in/sarfaesi-auction-notices లింక్‌ను రెఫర్ చేయగలరు.

తేదీ: 10.04.2025
ప్రదేశం:- పూణే

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
అధీకృత అధికారి

NEOGROWTH
Lending simplified. Growth amplified.

మెస్సర్స్ నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: టైమ్స్ స్క్వేర్, టవర్ ఇ, 9వ అంతస్తు, అంధేరి కుర్లా రోడ్, మరోల్, అంధేరి ఈస్ట్ 400059

డిమాండ్ నోటీసు

కింద పేర్కొన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు మెస్సర్స్ నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయం వినియోగించుకున్నారని మేము తెలియజేస్తున్నాము. ఆర్థిక సహాయం పొందినప్పటికీ, రుణగ్రహీతలు/తనఖాదారులు గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించడంలో పలుమార్లు విఫలమైనారు, కావున రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం ఈ ఖాతా క్రింద పేర్కొన్న తేదీలలో నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడింది, అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI చట్టం) కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3తో చదవబడిన అధికారాలను వినియోగించుకుని, క్రింద పేర్కొన్న తేదీలలో డిమాండ్ నోటీసులు జారీ చేశారు, ఈ క్రింది రుణగ్రహీతలు/తనఖాదారులు నోటీసులలో పేర్కొన్న మొత్తాన్ని మరియు నోటీసులలో పేర్కొన్న మొత్తంపై ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీతో పాటు తిరిగి చెల్లించాలని మరియు నోటీసుల తేదీ నుండి 60 రోజులలోపు చెల్లింపు తేదీ వరకు నోటీసులు మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొదలైన వాటిని తిరిగి చెల్లించవల్సిందిగా కోరబడుతున్నారు.

**వారి చివరిగా తెలిసిన చిరునామాలలో వారికి జారీ చేయబడిన నోటీసులు అందించబడలేదు మరియు అందువల్ల వారికి వాటి గురించి బహిరంగ నోటీసు ద్వారా తెలియజేయబడుతుంది.**

| క్ర. సం. | రుణగ్రహీత పేరు/ చిరునామా & ట్రస్ట్ పేరు | నోటీస్ తేది & ఎన్‌పిఎ తేది | నోటీస్ మొత్తం |
|---|---|---|---|
| 1. | **1. గుడివాడ ఆటో ఏజెన్సీలు (వ్యాపారి) (దాని ప్రొప్రైటర్లు/ అధీకృత సంతకం దారు ద్వారా ఒక యాజమాన్య సంస్థ),** డి.నెం. 1-3-3, 5వ రోడ్, ఆటోనగర్, గుడివాడ, కృష్ణా, పిన్‌కోడ్: 521301, కృష్ణ - 521301, మరియు డోర్ నెం. 13/34సి, అస్సెస్‌మెంట్ నెం. 1068013280, రీ సర్వే నెం. 144/1, వార్డ్ నెం.13, గుడివాడ మున్సిపల్, గుడివాడ కెడిసిసి బ్యాంక్ వెనుక వైపు, కృష్ణ-521301 ఆంధ్రప్రదేశ్. **2. వెలగల హరి కృష్ణ మూర్తి (రుణగ్రహీత/ప్రొప్రైటర్/అధీకృత సంతకందారు),** కేరాఫ్ వెలగల సత్యనారాయణ, డి.నెం. 13/34-సి, పాటి మేడ, గుడివాడ, మాగంటి హాస్పిటల్ దగ్గర, గుడివాడ, కృష్ణా- 521301 ఆంధ్రప్రదేశ్. | 28.03.2025 / 13.03.2025 | Rs. 62,04,385.44/- (రూపాయిలు అరవై రెండు లక్షల నాలుగు వేల మూడు వందల ఎనభై ఐదు మరియు పైసలు నలభై నాలుగు మాత్రమే) |

**సెక్యూర్డ్ ఆస్తుల వివరణ: లోన్ అకౌంట్/ఒప్పందం నం. 1270153-1296524-1301731**
**షెడ్యూల్ 2-** ఆంధ్ర ప్రదేశ్, కృష్ణా- 521301, కృష్ణా జిల్లా, ఎస్ఆర్ఓ గుడివాడ, గుడివాడ మున్సిపల్ ఏరియా, అస్సెస్‌మెంట్ నెం. 1068013280, డి.నెం. 13/34సి, ఆర్ఎస్ నెం. 144/1లో ఉన్న భవనముతో పాటు 73.0 చ.గ.ల విస్తీర్ణము గల స్థలం యావదాస్తి. **సరిహద్దులు:-తూర్పు:-** ఉమ్మడి గోడ, **పశ్చిమం:-** ఉమ్మడి గోడ, **ఉత్తరం:-** మున్సిపల్ బజార్, **దక్షిణం:-** కృష్ణ కోఆపరేటివ్ బ్యాంక్ ఆస్తి.

| క్ర. సం. | రుణగ్రహీత పేరు/ చిరునామా & ట్రస్ట్ పేరు | నోటీస్ తేది & ఎన్‌పిఎ తేది | నోటీస్ మొత్తం |
|---|---|---|---|
| 2. | **1. లక్ష్మీ శ్రీనివాస గోల్డ్ వర్క్స్ (వ్యాపారి), (దాని ప్రొప్రైటర్లు/ అధీకృత సంతకం దారు ద్వారా ఒక యాజమాన్య సంస్థ),** డి.నెం. 27-32-22/1, దున్నా వారి వీధి, గవర్నర్‌పేట్, విజయవాడ-520002 ఆంధ్రప్రదేశ్, మరియు డోర్ నెం. 5-165/బి-24, వార్డ్ నెం. 5, ఆర్.ఎస్. నం. 232/1ఇ, ఇందిరా నగర్, మంగళగిరి మున్సిపల్ ఏరియా మంగళగిరి సబ్ జిల్లా ఎల్లక, గుంటూరు, రామాలయం వీధి, గుంటూరు-522503 ఆంధ్రప్రదేశ్. **2. సత్యనారాయణ రాపర్తి (రుణగ్రహీత/ప్రొప్రైటర్/అధీకృత సంతకందారు),** నివాసం: డి.నెం. 5-165/బి/24, ఇంద్రా నగర్, మంగళగిరి, గుంటూరు-522503 ఆంధ్రప్రదేశ్. **3. రాపర్తి మాణిక్యాలరావు (సహ-దరఖాస్తుదారు/సహ-రుణగ్రహీత/ప్రొప్రయిటర్/అధీకృత సంతకందారు)** నివాసం: డి.నెం. 5-165 బి 24, ఇందిరా నగర్, మంగళగిరి, గుంటూరు-522503 ఆంధ్రప్రదేశ్. | 19.03.2025 / 05.03.2025 | Rs. 36,66,567.51/- (రూపాయలు ముప్పై ఆరు లక్షల అరవై ఆరు వేల ఐదు వందల అరవై ఏడు మరియు పైసలు యాభై ఒక్కటి మాత్రమే) |

**సెక్యూర్డ్ ఆస్తుల వివరణ: లోన్ ఖాతా/ఒప్పందం నం. 1292132-1311327**
**షెడ్యూల్ 2-** ఆంధ్ర ప్రదేశ్, గుంటూరు- 522003, గుంటూరు జిల్లా, ఎస్ఆర్ఓ మంగళగిరి, మంగళగిరి మున్సిపల్ ఏరియా, ఇందిరా నగర్, అస్సెస్‌మెంట్ నెం. 1023002474, డి.నెం. 5-165-బి-24, ఆర్ఎస్ నెం. 232/1ఇలో ఉన్న భవనముతో పాటు 116.6 చ.గ.ల విస్తీర్ణము గల స్థలం యావదాస్తి. మరియు **సరిహద్దులు:- తూర్పు:-** బజార్, **పడమర:-** దిబ్బయ్య ఆస్తి, **ఉత్తరం:-** ఆర్ సత్యనారాయణ బి షెడ్యూల్ ఆస్తి, **దక్షిణం:-** కంచెర్ల రోశయ్య ఆస్తి.

పైన పేర్కొన్న పరిస్థితులలో, పైన పేర్కొన్న రుణగ్రహీతలకు, సహ-రుణగ్రహీతలకు, పైన పేర్కొన్న విధంగా బకాయిలను భవిష్యత్తు వడ్డీ మరియు వర్తించే ఛార్జీలతో పాటు ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 60 రోజులలోపు చెల్లించమని ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. లేనిచో ఈ నోటీసు గడువు ముగిసిన 60 రోజుల తర్వాత SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) మరియు దాని కింద వర్తించే నియమాల ప్రకారం రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకోవడంతో సహా సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకోబడతాయి. SARFAESI చట్టంలోని సెక్షన్ 13 (13) ప్రకారం, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, నోటీసులో సూచించబడిన అతని సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతర విధముగా బదిలీ చేయరాదని గమనించగలరు.

సం/-
అధీకృత అధికారి
మెస్సర్స్ నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్

తేదీ: 12.04.2025
ప్రదేశం: కృష్ణా/గుంటూరు, ఆంధ్రప్రదేశ్


# వైభవంగా ఒంటిమిట్ట కళ్యాణోత్సవం

- పట్టువస్త్రాలు సమర్పించిన చంద్రబాబు దంపతులు



**కడప, ఏప్రిల్11(నినాదం న్యూస్):** వైఎస్సార్ కడప జిల్లా ఒంటిమిట్టలో శ్రీకోదండరామస్వామి కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. వేలాదిగా భక్తులు హాజరై రామయ్య కళ్యాణాన్ని తిలకించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు ఒంటిమిట్టకు చేరుకొని రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. స్వామివారి కల్యాణం చూసేందుకు భారీ సంఖ్యలో భక్తులు ఒంటిమిట్టకు చేరుకున్నారు. కల్యాణోత్సవం నిర్వహణకు తితిదే, జిల్లా యంత్రాంగం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. 52 ఎకరాల విస్తీర్ణంలో కల్యాణ వేదికను ఏర్పాటు- చేశారు. ఈ వేదికకు ఎదురుగా రెండు వైపులా భక్తులు కూర్చోవడానికి 147 గ్యాలరీలు సిద్ధం చేశారు. భక్తులు కల్యాణాన్ని వీక్షించేందుకు 13 భారీ ఎల్ఈడీ తెరలు అమర్చారు.

# చేబ్రోల్ కిరణ్‌కు 14 రోజుల రిమాండ్

**గుంటూరు, ఏప్రిల్11(నినాదం న్యూస్):** మాజీ సీఎం జగన్ సతీమణి వైఎస్ భారతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తెదేపా కార్యకర్త చేబ్రోలు కిరణ్‌కు మంగళగిరి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. శుక్రవారం మంగళగిరి రూరల్ పోలీస్‌స్టేషన్‌లో అతడికి ప్రభుత్వ వైద్యులతో పరీక్షలు నిర్వహించారు. అనంతరం భారీ బందోబస్తు మధ్య కోర్టుకి తరలించారు. వాదనలు విన్న న్యాయస్థానం.. నిందితుడు కిరణ్‌కు రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. విచారణ సందర్భంగా మంగళగిరి గ్రామీణ సీఐపై న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. చేబ్రోలు కిరణ్‌పై 111 సెక్షన్ పెట్టడంపై జడ్జి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇష్టానుసారం సెక్షన్లు పెట్టి చట్టాన్ని అవహేళన చేస్తున్నారని మండిపడ్డారు. ఓ యూట్యూబ్ ఛానెల్ ఇంటర్వ్యూలో వై.ఎస్.భారతిని ఉద్దేశించి కిరణ్ చేసిన అసభ్య వ్యాఖ్యలను తెదేపా అధిష్ఠానం తీవ్రంగా పరిగణించిన విషయం తెలిసిందే. అతడిని తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరింది. ఆ వెంటనే మంగళగిరి రూరల్ పోలీసుస్టేషన్‌లో కిరణ్‌పై బెయిల్‌కు వీల్లేని కఠిన సెక్షన్ల కింద కేసు నమోదైంది. రంగంలోకి దిగిన పోలీసులు సెల్‌ఫోన్ టవర్ లొకేషన్ ఆధారంగా విజయవాడ-ఇబ్రహీంపట్నం మధ్యలో కిరణ్‌కుమార్ ఉన్నట్లు- గుర్తించి గురువారం అరెస్ట్ చేశారు.

# బలహీనవర్గాల అభ్యున్నతికి మార్గదర్శి పూలే

• అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్



రంగారెడ్డి, ఏప్రిల్ 11 (నినాదం) : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, మహిళా విద్యకు మార్గదర్శకులు మహాత్మా జ్యోతిబా పూలే అని నేటితరం వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని మహిళా విద్యకు పెద్ద పీట వేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. మంగళవారం మహాత్మా జ్యోతిబాపూలే 199వ జయంతి సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మహాత్మా జ్యోతిబా పూలే చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కుల వివక్షకు వ్యతిరేకంగా సమాజం కోసం పోరాడిన, బహుజన తత్వవేత్త సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిబా పూలే అని, ఆయన దేశానికి ఎన్నో సేవలు అందించారని, వర్ణ వివక్షను రూపుమాపడం కోసం, దళిత బహుజన మహిళా వర్గాల అభ్యున్నతి కోసం, జ్యోతి రావు పూలే ఆచరించిన కార్యాచరణ మహోన్నతమైనదని తెలిపారు. కుల, లింగ వివక్షకు తావు లేకుండ విద్య, సమానత్వం ద్వారానే సామాజిక, ఆర్థిక సమున్నతికి బాటలు పడతాయనే జ్యోతిబా పూలే ఆలోచన విధానాన్ని అందరు స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఆయన సహచరి సావిత్రి బాయి పూలేకు గురువుగా మారి ఉన్నత విద్యావంతురాలిగా తీర్చిదిద్ది, ఎంతో మంది మహిళలకు సావిత్రి బాయిచే విద్య నేర్పించారని, చరిత్రలో సావిత్రిబాయి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా నిలిచి పోయారని తెలిపారు. మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాలను పూర్తి చేసే క్రమంలో ప్రతి ఒక్కరు పునరంకితం కావలసిన అవసరం ఉందని అన్నారు. బాలికలకు, మహిళలకు చదువుకునేందుకు ప్రత్యేకంగా పాఠశాలలను నెలకొల్పారని ఈ విషయంలో ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని, కులవివక్షకు వ్యతిరేకంగా, మహిళలకు అండగా ఉంటూ ప్రస్తుతం అందరికీ విద్యనందించేందుకు కృషి చేసిన ఘనత మహాత్మా జ్యోతిబా పూలేకు దక్కుతుందని అన్నారు. నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించడానికి ఆయన చేపట్టిన సంస్కరణలు ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి బి.రమేష్ గీసిన మహాత్మా జ్యోతిబాపూలే చిత్ర పటానికి పూలమాల వేశారు. చిత్ర పటాని గీసిన బి.రమేష్ ను వక్తలు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, బిసి సంక్షేమ అధికారి బి. కేశురాం, పిడి మెప్మా మల్లీశ్వరి, జిల్లా సివిల్ సప్లయ్ అధికారి శ్రీనివాస్, ఈడీ ఎస్.సి కార్పొరేషన్ పద్మావతి, డిపిఆర్ఓ పి.సి.వెంకటేశం, బీసీ ఫ్రంట్ చైర్మన్ జి.మల్లేష్ యాదవ్, వడ్డెర సంఘం ప్రతినిధి బోసు రవి, కల్లు గీత కార్మిక సంఘం ప్రతినిధి సుధాకర్ గౌడ్, జిల్లా రజక సంఘం ప్రతినిధి అజయ్, బిసి సంఘం నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వాడవాడలా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



అల్వాల్, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్): అల్వాల్ సర్కిల్ పరిధిలోజ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మల్కాజ్గిరి మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ లో ఈ కార్యక్రమంలో డోలి రమేష్, అనిల్ కిషోర్, వెంకటేష్ యాదవ్, హరిత ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## భావితరాలకు స్ఫూర్తి ప్రదాత మహాత్మ జ్యోతిరావు పూలే

• ఎస్ఎఫ్ఐ నాయకులు చరణ్ గౌడ్



చేవెళ్ల ఏప్రిల్ 11(నినాదం న్యూస): బడుగు బలహీన వర్గాల దీన జన బంధువు నిర్మాణ కృషివల్లుడు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాత "లిజ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల్ అధ్యక్షుడు చరణ్ గౌడ్‌లి" మాట్లాడుతూ జ్యోతి రావు గారి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నారు ఉన్నతి కోసం వారి ఆశయాల కోసం స్త్రీలకు చదువు నేర్పించడంలో ముందు బాగానే ఉన్నాడని ఆయన పేర్కొన్నారు ఆశయాల కోసం నేటితరం పోరాటం చేయాలని వారు కోరారు ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల్ అధ్యక్షుడు చరణ్ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జ్యోతిరావు పూలే ఆశయాలు అమలుపరచడంలో శ్రద్ధ తీసుకొని ఆచరించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ నాయకులు రేశ్వంత్, గుర్రాల దిలీప్, రాహుల్, మైసని లోకేష్, రామ్ చరణ్, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తి తీర్చేందుకు చల్లివేంద్రాలు దోహదం

• మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



అల్వాల్, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్): వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకుగాను చలివేంద్రాలు ఎంతగానో దోహదపడతాయని. ఈ తరుణంలో వాటిని ఏర్పాటు చేయడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మైనంపల్లి హనుమంతరావు వెల్లడించారు. సఫిల్ గుడా చౌరస్తాలో ఎంఎస్ స్ ఓ పిట్టల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రమును మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్,రాజ్ జితేంద్ర నాథ్, మల్కాజ్ గిరి ఇంచార్జ్ లక్ష్మీకాంత్ రెడ్డి, బి బ్లాక్ ప్రెసిడెంట్ వెంకటేష్ యాదవ్, డీకే శ్రీనివాస్, పిట్టల సాయికిరణ్, పిట్టల నాగరాజు,గుండా నిరంజన్,ఎస్ ఆర్ ప్రసాద్, బాబు సత్యనారాయణ, సంతోష్, రాందాస్, సీనియర్ నాయకుడు చంద్రశేఖర్, డివిజన్ ప్రెసిడెంట్లు సంపత్ గౌడ్, వినోద్ యాదవ్,ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు చరంజీత్ గౌడ్,ఫరీద్, ఫైజల్,సయ్యద్ మబ్బు,అగమయ్య,మంద భాస్కర్,ఇస్తారి,అరుణ్కుమార్,ఆశా,ప్రభ,శారద,లాస్య, తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్‌పై తీవ్ర వ్యతిరేకత

• గుమ్మడిదలలో రిలే నిరాహార దీక్షలో దోమడుగు గ్రామస్తులు



జిన్నారం/పటాన్‌చెరు, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్): గుమ్మడిదల మండలంలోని నల్లవల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్యారా నగర్‌లో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్‌కు ప్రజల వ్యతిరేకత రోజురోజుకూ ఉధృతంగా మారుతోంది. నల్లవల్లి, కొత్తపల్లి గ్రామాల ప్రజలు సంఘటితంగా ముందుకొచ్చి, ఈ ప్రణాళికపై గట్టిగా తమ అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. తహసిల్దార్ కార్యాలయం ప్రజాభిప్రాయం సేకరించేందుకు నోటీసులు జారీ చేయగా, గ్రామస్తులు తమ వ్యతిరేకతను వినతుల రూపంలో సమర్పించేందుకు భారీ సంఖ్యలో తరలివచ్చారు. అయితే, ఈ క్రమంలో పోలీసులు వారిని అడ్డుకోవడంతో నల్లవల్లిలో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ప్రజాభిప్రాయం కోరుతూ అధికారులే నోటీసులు ఇచ్చారని... అలాంటి సందర్భంలో మేం వినతి పత్రాలు అందించడాన్ని ఎందుకు అడ్డుకుంటున్నారు? అంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమయంలో పోలీసులు - ప్రజల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ఆర్డీవో రవీందర్ రెడ్డి, తహసిల్దార్ పరమేశం, అదనపు ఎస్పీ సంజీవరావు నేతృత్వంలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నారు. అడ్డంకులను అధిగమించిన గ్రామస్తులు పెద్ద ఎత్తున ఎమ్మార్వో కార్యాలయానికి చేరుకొని తమ వ్యతిరేకతను అధికారులకు వినతుల రూపంలో అందజేశారు. ఈ ఆందోళనలో వృద్ధులు, మహిళలు, వికలాంగులు సైతం పాల్గొనడం గమనార్హం. ఈ కార్యక్రమంలో మండల జేఏసీ నాయకులు చిమ్ములగోవర్ధన్ రెడ్డి,జయపాల్ రెడ్డి, మురళియాదవ్,కుమార్ గౌడ్ కొత్తపల్లిప్రభాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నరసింహారెడ్డి, శంకర్,శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్, పొన్నబోయినవేణు, తుపాకులరాజు, దోమడుగు బాల్రెడ్డి, మద్దులబాల్ రెడ్డి,ఉదయ్ కుమార్, దేవేందర్ రెడ్డి,కరుణాకర్, రాజు గౌడ్, రామకృష్ణ, లక్ష్మణ్,కుమ్మరి అంజి,మల్లేష్ గౌడ్, సత్తయ్య, మురళి,జేఏసీ నాయకులు, మహిళలు, యువకులు, పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## నిమ్నవర్గాల మహామనిషి జ్యోతిరావు పూలే



• తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి



జవహర్ నగర్ ఏప్రిల్ 11 (నినాదం న్యూస్): మెజారిటీ ప్రజలైన నిమ్న జాతి వర్గాల ప్రజలకు మహామనిషి మహాత్మా జ్యోతిరావు పూలే అని తెలంగాణ ఉద్యమ కారుల జాయింట్ ఆక్షన్ కమిటీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి కొనియాడారు. శుక్రవారం రోజు మేడ్చల్ మల్కాజిగిరి, కాప్రా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ధళిత సంక్షేమం భవన్ లో జ్యోతిరావు పూలే 199 వ జయంతి సభ జరిగింది. తెలంగాణ ఉద్యమ జాయింట్ ఆక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఆ సంస్థ రాష్ట్ర నాయకులు బండకింది సింగరాయ్య గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలకు చెందిన నేతలు పాల్గొని ప్రసంగించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సుల్తాన్ యాదగిరి ప్రసంగిస్తూ ఎన్నో వేల సంవత్సరాలుగా పంచములకు విద్య అందని ద్రాక్షపండుగా ఉన్న సమయంలో వారిలో అక్షర జ్ఞానాన్ని అందించిన మహాయోదుడు జ్యోతిరావు పూలే అని పేర్కొన్నారు. మహిళల ఉనికికి, వారి అభివృద్ధికి పూలే దంపతుల క్రుషి, పట్టుదల నేటి సామాజిక అభివృద్ధి లో వారి పాత్రను మరువలేమని అన్నారు. పూణేలో బాలిక పాఠశాల ఏర్పాటుతో దేశ భవిష్యత్తుకు బాటలేశారని అన్నారు. సతీసహగమనాన్ని, అంటరాని తనాన్ని వ్యతిరేకంగా ఉద్యమించారని గుర్తుచేశారు. వితంతు వివాహాలను ప్రోత్సహించి, సమానత్వం కోసం పరితపించిన వ్యక్తి మహాత్మా జ్యోతిబాపూలే అని కీర్తించారు. ఇలాంటి క్రమంలో అసమానతలు, బాల్య వివాహాలు, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాటం జరిపిన పూలే దంపతుల ఆశయాల సాధనలో సమసమాజ స్థాపనలో నడుం కట్టాలని సుల్తాన్ యాదగిరి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం శ్రీనివాస్, సిపిఎం శివన్నారాయణ, నగేష్, బీఎస్పీ బిర్రు యాకస్వామి, సుప్రియ రెడ్డి, పీఓడబ్ల్యూ(విముక్తి) పి.సునీత, మహనీయుల ఉత్సవ కమిటీ సాక్షి సురేందర్, పరుశు రాం, టియుజేఏసి ప్రఫుల్ రాంరెడ్డి, చర్చల చంద్రన్న ప్రసాద్, తెలంగాణ ఉద్యమ కళాకారుల వేధిక ఏ.యాదగిరి, డోలక్ యాదగిరి, తెలంగాణ ఉద్యమ మహిళా వేధిక బాకారం లావణ్య, సిజి, బహుజన రక్షణ సమితి విజయ్ శంకర్ ఐ.ఎఫ్.టి.యు. షేక్ షావలి తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు. అనంతరం జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించారు.

## పూలే దంపతులకు భారతరత్న ఇవ్వాలి





• బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్): మహాత్మా జ్యోతిరావు పూలే దంపతులకు భారతరత్న ఇవ్వాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మహాత్మా జ్యోతిరావు పూలే 199 వ జయంతిని పురస్కరించుకుని వనపర్తి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకలకు ఆయన హాజరై ఆ మహనీయునికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ సామాజిక ఉద్యమాలకు మార్గదర్శి, వివక్షలపై పోరాడి, మహిళా విద్యకు విశేష కృషి చేసిన సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. పూలే గారి స్ఫూర్తితో సామాజిక సాధికారత కోసం తెలంగాణలో సమగ్ర కుల గణన చేపట్టి, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బీసీల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నామని చెప్పారు. ఎన్నో ఏళ్లుగా హైదరాబాద్ నడిబొడ్డున పూలే దంపతుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసినా గత పాలకులు పట్టించుకోలేదని, కానీ సీఎం రేవంత్ రెడ్డి ఇవాళ నెక్లెస్ రోడ్డులో విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన చేసి అవసరమైన ప్రణాళికను అందించాలని అధికారులను ఆదేశించడం శుభ పరిణామమని అన్నారు. విద్య పట్ల జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, బీసీ హాస్టల్ విద్యార్థుల వసతి, తదితర సమస్యలపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే వాటిని పరిష్కరించారన్నారు. జిల్లా కేంద్రంలో పూలే దంపతుల విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు అవసరమైన ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని కోరారు. సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు ను రాచాల సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పాండురంగ యాదవ్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు అరవిందా చారి, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శి అక్కల మల్లేష్ గౌడ్, మ్యాదరి రాజు, రామన్ గౌడ్, ధర్మేంద్ర, రమేష్ పాల్గొన్నారు

## డివిజన్‌ల వారీగా అభివృద్ధి చేస్తా..

• ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



అల్వాల్, ఏప్రిల్ 11(నినాదం న్యూస్): మల్కాజ్గిరి నియోజకవర్గం ను డివిజన్ల వారీగా అభివృద్ధి పరుస్తానని పార్టీలకతీతంగా పని చేస్తున్నామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అల్వాల్ సర్కిల్‌లోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. భూదేవి నగర్ లో 25 లక్షలతో మచ్చ బొల్లారం డివిజన్ తుర్కపల్లి శ్రీ దాం కాలనీ వద్ద 88 లక్షల వ్యయముతో బాక్స్ డ్రైన్ పనులకు కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి డివిజన్ ను అభివృద్ధి పరుస్తూ మల్కాజ్గిరి నియోజకవర్గంలో అభివృద్ధి విషయంలో ముందంజలో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్, డోలి రమేష్, అనిల్ కిషోర్ గౌడ్, శోభన్ బాబు, లక్ష్మణ్ యాదవ్, చారి ,సంతోష్, నరేష్, తిరుపతిరావు, రాజు, కరణ్ గౌడ్, కృష్ణ, సులోచన, శ్రీదేవి, కాలనీవాసులు పాల్గొన్నారు

## విద్యతోనే అభివృద్ధి చెప్పిన వ్యక్తి మహాత్మ జ్యోతి పులే



మహేశ్వరం, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్): మహాత్మ జ్యోతిబాపూలే 198వ జయంతిని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పరిపాలన భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జ్యోతిబాపూలే చిత్రపటానికి ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య పూలదండ వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి ద్వారానే సమాజంలోని అన్ని వివక్షలను రూపుమాపవచ్చని తెలియజేసిన గొప్ప సంఘసంస్కర్త జ్యోతిబాపూలే అని అన్నారు. విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని గుర్తించి మహిళలకు విద్యను అందజేస్తే సమాజమంతా అభివృద్ధి చెందుతుందని నమ్మిన వ్యక్తి అని తెలిపారు. తన భార్యకు చదువు చెప్పించి దేశంలోని తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దారన్నారు. బాలికలకు విద్యను అందించేందుకు 150 ఏళ్ల కిందటే బాలికల పాఠశాల ఏర్పాటు చేశారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఇదే స్ఫూర్తితో విద్యకు అత్యంత ప్రాధాన్యత నిచ్చి అంతర్జాతీయ స్థాయితో కూడిన సమగ్ర గురుకుల విద్యాలయాలు స్థాపించి పేదవారిని విద్య ద్వారానే అభివృద్ధి పరచవచ్చని నమ్మి అమలు చేస్తున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ఉపకులపతి ప్రొఫెసర్ జానయ్య కృతజ్ఞతలు తెలియజేశారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ రచనలో జ్యోతిబా పూలే సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకొని వాటిని చేర్చారన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ %+.జు.జు% విద్యాసాగర్ తో పాటు విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు పాల్గొని జ్యోతిబాపూలే చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు. బోధన, బోధనేతర సిబ్బంది, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు కూడా జ్యోతిబాపూలే చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.

## పూలే ఆశయాల కోసం పనిచేద్దాం

• పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ మల్కాజిగిరి,ఏప్రిల్ 11(నినాదం న్యూస్): మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా ఈటల రాజేందర్ సైనికపురి చౌరస్తాలో. పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జై పూలే అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ మహాత్మా అనే బిరుదు పొందిన మొదటి వ్యక్తి జ్యోతిబా పూలే అన్నారు. సమాజ ఉద్ధారకుడు, అణగారిన జాతుల హక్కులకోసం, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన మహనీయులు జ్యోతిభా పూలే, సావిత్రిభా పూలే అని ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ దేశంలో అంటరానితనం చెల్లదని చాటిచెప్పారు. ఎంతటి అణచివేత ఉన్నా ఆనాటి దుర్మార్గానికి వ్యతిరేకంగా బరిగీసి కొట్లాడిన మహనీయుడు ఆయన అని పేర్కొన్నారు. దేశంలో మొట్టమొదటి బాలికల పాఠశాల ఏర్పాటుచేసింది కూడా ఆయనే.. స్వయంగా సావిత్రా భా పూలే స్వయంగా ఆడపిల్లలకు పాఠాలు చెప్పారు. వారి జయంతి ఉత్సవాలను దేశవ్యాప్తంగా అణగారిన వర్గాలు, సమసమాజం కోసం పరితపించే వారు, సమాజ శ్రేయస్సు కోరుకొనేవారు పార్టీలకు, జెండాలకు, రాజకీయాలకు అతీతంగా జరుపుకోవడం సంతోషం అని ఈటెల పేర్కొన్నారు. నా గురువు పూలే అని భారత దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ గారే ప్రకటించారు. అంటే పూలే గొప్పతనం అర్థం చేసుకోవచ్చు. అంబేద్కర్ కంటే ముందే అనేక అంశాలమీద కొట్లాడిన మహనీయుడు.. పేద, పీడిత ప్రజలకు అండగా ఉన్న ఇలాంటి గొప్ప వ్యక్తిని గుండెల్లో పెట్టుకొని పూజించుకుందాం, ఆయన ఆశయాల అమలుకు కృషిచేద్దాం అని ఈ సందర్భంగా ఈటెల పిలువునిచ్చారు.

## రజతోత్సవ సభకు పట్నం అవినాష్ రెడ్డి రూ.25 లక్షల విరాళం

• కేటీఆర్‌కు చెక్కు అందించిన అవినాష్



చేవెళ్ల ఏప్రిల్ (నినాదం న్యూస్): బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా ఈనెల 27 న వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో నిర్వహించే రజోతోత్సవ సంబురం సభకు పార్టీ రంగారెడ్డి జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పట్నం అవినాష్ రెడ్డి తన వంతు సహకారాన్ని అందిస్తున్నారు. ఇందులో భాగంగా తన వంతుగా పార్టీ కోసం రూ. 25 లక్షల చెక్కును ఆయన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావుకు అందించారు. ఈ సందర్భంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అవినాష్ రెడ్డిని అభినందించారు. పార్టీ కార్యకర్తగా కెసిఆర్ అడుగుజాడల్లో నడుస్తూ కేటీఆర్, హరీష్ రావు, సబిత ఇంద్రారెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి,కార్యకర్తల తదితరుల తో కలిసి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అవినాష్ రెడ్డి అన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి



అల్వాల్, ఏప్రిల్ 11( నినాదం న్యూస్): భారత సామాజిక చరిత్ర జ్యోతిరావు పూలే కి సామాజిక పునర్నిర్మాణ వేతగా సముచిత స్థానం ఉందని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. శుక్రవారంఓల్డ్ ఆల్వాల్ లో ని అంబేద్కర్ నగర్లో జ్యోతిరావు పూలే విగ్రహానికి మాజీ మల్కాజిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుపూలమాలవేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిఎల్ యాదగిరి, రాజన్న, కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్,నిమ్మ అశోక్ రెడ్డి , లక్ష్మీకాంత్ రెడ్డి, వీనస్ మేరీ, రాజసింహారెడ్డి, నల్ల బలవంత రెడ్డి,నాగేశ్వరరావు, సంతోష్ రెడ్డి, కృష్ణ గౌడ్, శేఖర్, సాయిరాం గౌడ్ , కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, అంబేద్కర్ యువజన సంఘ నాయకులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేసేది డబ్ల్యూ జే ఐ

- రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరి కరుణాకర్
- నూతన కమిటీ నియామకం
- అధ్యక్ష కార్యదర్శులు అంబాల ప్రభాకర్, అయిత రాధాకృష్ణ





**జమ్మికుంట, ఏప్రిల్ 11 :** జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేది వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూ జే ఐ) మాత్రమే అని ఆ సంఘం రాష్ట్ర నాయకులు తాడూరి కరుణాకర్, శివనాథుని ప్రమోద్ కుమార్ అన్నారు. శుక్రవారం జమ్మికుంట లో ఏర్పాటు చేసిన సమావేశంలో జమ్మికుంట మండల నూతన కమిటీని వారు ఎంపిక చేశారు. డబ్ల్యూఐజే జమ్మికుంట మండల అధ్యక్షుడిగా సీనియర్ పాత్రికేయులు అంబాల ప్రభాకర్ , ప్రధాన కార్యదర్శిగా నినాదం దినపత్రిక హుజురాబాద్ ఆర్సి ఇంచార్జ్ అయిత రాధాకృష్ణను వారు నియమించారు. అనంతరం వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా ముందు వరుసలో ఉంటుందని జర్నలిస్టుల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు పోరాటాలు చేస్తూ వారి సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ స్థాయిలో ఉన్న జర్నలిస్టుల పరిస్థితి దారుణంగా ఉందని ఒకవైపు యాజమాన్యాల ఒత్తిడి ఉంటే ఎలాంటి ఆదాయం లేకుండా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిలా పనిచేస్తున్న జర్నలి స్టులకు రక్షణ లేకుండా పోతుందని వారు అన్నారు. గతంలో ఏ జర్నలిస్టు సంఘం కూడా పూర్తిస్థాయిలో జర్నలిస్టు న్యాయం చేయలేదని రాబోయే రోజుల్లో వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత జర్నలిస్టులతో పాటు పట్టణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల కూడా ప్రభుత్వం అందించే అన్ని ప్రయోజనాలలో ప్రతిఫలం వచ్చే విధంగా డబ్ల్యూ జేయు ఉంటుందని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఈ సంఘాన్ని నూతన కమిటీ ఆధ్వర్యంలో మరింత బలోపేతం చేసి ముందుకు సాగాలని అందరూ కలిసికట్టుగా పనిచేస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని వారు సూచించారు. అనంతరం నూతన కమిటీకి వారు శుభాకాంక్షలు తెలిపారు.

**జర్నలిస్టు సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తాం..**

**జమ్మికుంట మండల అధ్యక్ష కార్యదర్శులు..**

వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా జమ్మికుంట మండల అధ్యక్ష కార్యదర్శిగా ఎన్నికైన అంబాల ప్రభాకర్ అయిత రాధాకృష్ణ మాట్లాడుతూ, మాకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలుపుతున్నామని వారు అన్నారు. జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ సంఘం సభ్యులందరినీ ఏకం చేసి సంఘం అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి మోరె ప్రశాంత్, జిల్లా అధ్యక్షులు ఎన్. కేదారి, సీనియర్ పాత్రికేయులు పబ్బు శ్రీనివాస్ మండల ఉపాధ్యక్షులు, మద్దె ర్ల,కుమార స్వామి, ఎన్.సతీష్, సహాయ కార్యదర్శులు నేదురు సమ్మయ్య, పసునూటి శ్రీకాంత్,కొంగల కుమార్ యాదవ్, కమిటీ సభ్యులు కె. విజయ్, ఎన్.శంకర్, శ్రీనివాస్, దేవేందర్, రాజు, రవి, సుజాత, ఉన్నారు.

## బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరం

- ఆన్లైన్ మోసాలపై జాగ్రత్తగా ఉండండి
- ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం సహాయ అధికారి బి.వెంకటస్వామి




**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్) :** బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాలను ఎవరు కూడా ప్రోత్సహించవద్దని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం సహాయ అధికారి బి.వెంకట స్వామి కోరారు. శుక్రవారం వనపర్తి మండలం చందాపూర్ గ్రామంలో వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కో-ఎడ్యుకేషన్) కు చెందిన ఎన్ఎస్ఎస్ యూనిట్స్ 3,4 ఆధ్వర్యంలో సమ్మర్ స్పెషల్ క్యాంప్ ఐదవ రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ప్రతి వార్డుకు వెళ్లి డ్రగ్స్, మత్తు పదార్థాల దుర్వినియోగం, ఆన్లైన్ మోసాలు, బాల్యవివాహాలు, బెట్టింగ్, ప్లాస్టిక్ నిషేధం, మొక్కల సంరక్షణ, ఓటు హక్కు యొక్క విలువపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామ వీధుల గుండా తిరుగుతూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ దాంసింగ్, పంచాయతీ కార్యదర్శి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** 33/11కెవి వేమన కాలనీ సబ్ స్టేషన్, 11 కెవి భవానిపురం ఫీడర్ లో సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు రాజేందర్ రెడ్డి కాలనీ, అమీన్‌పూర్ మెయిన్ రోడ్, పద్మజ కాలనీ, 33/11కెవి జెటిపిఎల్ సబ్ స్టేషన్, 11 కెవి కెపిహెచ్ఆర్ ఎక్స్టెన్ ఫీడర్ లో ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు కెపిహెచ్ఆర్ ఎక్స్టెన్ (జనప్రియ టౌన్‌షిప్) నుండి అయ్యప్ప స్వామి దేవాలయం వరకు), పిజెఆర్ రోడ్ నెం: 2, 4, 6, 8, 11 కెవి ఎక్సిప్ ప్లాంట్ ఫీడర్ లో మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఎక్సిప్ ప్లాంట్, భవానిపురం రెడ్డి కాలనీ, బలహీన వర్గాల కాలనీ, శంకర్ నగర్, 11 కెవి ఇజ్రి రిసాట్ కాలనీ ఫీడర్ ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు ఆర్ వి నిర్వాణ్ అపార్ట్మెంట్, గ్రీన్ హిల్స్ అపార్ట్మెంట్, కెపిహెచ్ఆర్ ఏరియా (అయ్యప్ప స్వామి దేవాలయం నుండి అపర్ణ రోడ్ వరకు), ఇజ్రి రిసాట్ కాలనీ, 11 కెవి సురక్ష ఫీడర్ ఉదయం 9:00 గంటల నుండి ఉదయం 11:00 గంటల వరకు విద్యా నగర్, సురక్ష ఎక్స్టెన్, రాజేందర్ రెడ్డి నగర్, సత్య ఎక్స్టెన్, శుభోదయ కాలనీ, అపర్ణ హైట్స్ సర్కిల్, 11 కెవి ఫ్రెండ్స్ కాలనీ ఫీడర్ ఉదయం 9:00 గంటల నుండి ఉదయం 11:00 గంటల వరకు ఫ్రెండ్స్ కాలనీ, శిల్పా ఎన్క్లేవ్, అర్జున్ రెడ్డి కాలనీ, వెస్ట్ మెట్రో అపార్ట్మెంట్స్ అలాగే 11 కెవి బిక్షపతి ఎన్క్లేవ్ ఫీడర్ లో సాయంత్రం 4:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు బిక్షపతి ఎన్క్లేవ్, జవహర్ కాలనీ రోడ్ నెం: 4, 5, 6, కైలాష్ నగర్ (శ్రీదేవి థియేటర్ దగ్గర), ఎస్ఎస్ ఇన్‌ఫ్రా లిమిటెడ్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, వినియోగదారులు సహకరించాలని, ఈ అంతరాయం వలన కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నామని విద్యుత్ అధికారులు తెలియజేశారు.

## యువకుడు మృతి.. ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్):** వనపర్తి జిల్లా గోపాల్ పేట్ మండలం పోలికె పహాడ్ గ్రామానికి చెందిన మిట్టలడుపుల హన్మంతు ఆకస్మాత్తుగా మృతి చెందాడు. ఈ విషయాన్ని గ్రామ మాజీ సర్పంచ్, ఉమ్మడి గోపాల్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మంద సత్యశీలరెడ్డి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తేచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే మానవతా దృక్పథంతో ఆ కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయాన్ని పార్టీ నాయకుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వర్ధమాన్ వెంకటస్వామి,ఉపాధ్యక్షులు ఎదుట్ల రవి, సింగారపు చరణ్, నాయకులు వర్ధమాన్ శివ, వర్ధమాన్ స్వామి, గువ్వల చెన్నయ్య, చెన్నగళ్ల స్వామి, మహేష్, శేషు, ఎల్లస్వామి, కార్యకర్తలు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సామాజిక ఉద్యమకారుడు జ్యోతిరావు పూలే

**- సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**



**ఖమ్మం, ఏప్రిల్11( నినాదం న్యూస్):** అట్టడుగు వర్గాల కోసం అసమాన వ్యవస్థపై మొట్టమొదటిసారిగా తిరుగుబాటు చేసిన గొప్ప విప్లవ కారుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు అన్నారు స్థానిక సుందరయ్య భవనంలో జరిగిన పూలే జయంతి కార్యక్రమంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా సిపిఎం డివిజన్ కార్యదర్శి కార్యదర్శి వై విక్రమ్ అధ్యక్షతన జరిగిన జయంతి సభలో నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేని కుల జాడ్యం మన దేశంలో ఉందని కులం పేరుతో ఆధిపత్యం చేస్తూ సామాజిక ఆర్థిక దోపిడీ కొనసాగిందని దానికి వ్యతిరేకంగా తన జీవితాంతం పోరాడిన గొప్ప సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతి రావు పూలే అని అన్నారు. విద్యాపై దృష్టి పెడితే దేశం అన్ని రంగాల్లో ముందు వుంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనువాసురావు నాయకులు మెరుగు సత్యనారాయణ దొంగలు తిరుపతిరావు ఎంఎ జబ్బార్, ఎస్ మనోహర్ పి రమ్య, భూక్య శ్రీను, బోడపట్ల సుదర్శన్ వై శ్రీనివాసరావు, సదానందం, నెల్లూరి వీరబాబు నాగుల్ మీరా, నర్రా రమేష్, జే వెంకన్న బాబు తుడుం ప్రవీణ్ సుధాకర్, అమరావతి, పగడాల నాగేశ్వరరావు, గుమ్మడి బిక్షం రెడ్డి బి సాగర్ పాల్గొన్నారు.

# పూలే మార్గం అందరికీ ఆదర్శం

**యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుడిగె శ్రీకాంత్**

**జమ్మికుంట, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్):** జ్యోతిరావు పూలే మార్గం అందరికీ ఆదర్శం అని యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షుడు బుడిగే శ్రీకాంత్ అన్నారు.మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా జమ్మికుంట మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివా ళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూలే సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. స్త్రీల అభ్యున్నతికి, స్త్రీ విద్యకు మహనీయుడు పూలే కృషిచేశారని తెలిపారు. తొలి బాలికల పాఠశాలను ప్రారంభించిన విద్యావేత్త పూలే అని అభివర్ణించారు. సమ సమాజ స్థాపనే జ్యోతిరావు పూలే లక్ష్యమని చెప్పారు.

మహాత్మా జ్యోతిరావు పూలే త్యాగాలను, సమాజానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేశారని అన్నారు. అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం పూలే అలుపెరుగని పోరాటం చేశారని తెలిపారు. సమసమాజ నిర్మాణంలో జ్యోతిరావు పూలే కీలక పాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అభివర్ణించారు. పూలే ఆశయ సాధనకు కృషి చేయడమే మనం అర్పించే ఘన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షుడు బుడిగె శ్రీకాంత్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి




సంధ్య, తెలంగాణ ఉద్యమకారులు అన్నం ప్రవీణ్, ఫిషరీస్ విభాగం రాష్ట్ర కార్యదర్శి పింగిలి రాకేష్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పాతకాల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శి యేబుషి అజయ్, దొడ్డ నవీన్, పాతకాల ప్రవీణ్, రాజ్ కుమార్, పచ్చిమట్ల భాను, జావిద్, అస్రఫ్, సతీష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ విద్యను ప్రోత్సహించిన మహనీయుడు పూలే

**డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ విజయ్ కుమార్**



**మహాదేవపూర్ ఏప్రిల్ 11, ( నినాదం న్యూస్ ):** స్త్రీ విద్యను ప్రోత్సహిస్తూ స్త్రీకి విద్య నేర్పితే కుటుంబం మొత్తం విద్యనందిస్తుందని సమాజానికి తెలియజేసిన గొప్ప మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే అని పూర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ విజయ్ కుమార్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని డిగ్రీ కళాశాలలో జ్యోతిబాపూలే 199వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ విజయ్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో పేరుకుపోయిన అంటరానితనం, కుల వివక్ష, బాల్య వితంతు వివాహాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప సామాజిక సంస్కర్త మహాత్మ జ్యోతిబా పూలే అని కొనియాడారు.ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వంగపల్లి పరశురాములు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బందితో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ సమక్షంలో సమీక్ష సమావేశం



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం శేరిలింగంపల్లి సర్కిల్, చందానగర్ సర్కిల్ పరిధిలోని పలు డివిజన్లలో నెలకొన్న సమస్యలు, చేపట్టవల్సిన పలు అభివృద్ధి పనుల పై శుక్రవారం వివేకానంద నగర్ లోని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అన్ని విభాగాల అధికారులు కలిసి సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా పనిచేయాలని, ప్రజలకు ఎల్లవేళలలో అందుబాటులో ఉండలని, ప్రజా సమస్యలపై అధికారులు నిర్లిప్తతను విడాలని సూచించారు. అధికారుల దృష్టికి ప్రజల నుండి వచ్చిన ప్రజా సమస్యలపై స్పందించే అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అదేవిధంగా జిహెచ్ఎంసి అధికారులు, అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యలే పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళ్లాలని తెలియచేసారు. ప్రజా అవసరాల దృష్ట్యా కాలనీ లలో నెలకొన్న రోడ్ల సమస్యలను ప్రథమ ప్రాధాన్యతగా పరిగణలోకి తీసుకొని త్వరిత గతిన పరిష్కారం అయ్యేలా కృషి చేయాలన్నారు. పనులలో వేగం పెంచాలని అలసత్వం ప్రదర్శిచకూడదని, పెండింగ్ రోడ్ల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, అవసరం ఉన్న చోట కొత్త ప్రతిపాదనలు తీసుకోవాలని తెలిపారు. వర్షాకాలం వచ్చే లోపు అన్ని పనులు పూర్తి చేసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఎస్ ఈ శంకర్ నాయక్, ఈఈ జి కే డి ప్రసాద్, ఈ ఈ ఇంద్ర బాయి, డి ఈ ఆనంద్, డి ఈ దుర్గ ప్రసాద్, డి ఈ విశాలాక్షి, ఏఈ ప్రశాంత్, ఏఈ ప్రతాప్, ఏఈ సంతోష్, ఏ ఈ సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమానికి విశేష స్పందన




**కోరుట్ల, నినాదం న్యూస్(ఏప్రిల్ 11):** ఐసీసీ మరియు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు ఆదేశాలతో మేరకు కోరుట్ల మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కోరుట్ల మండలం కల్లూరు, సర్ప రాజ్ పూర్, మాదాపూర్ గ్రామాలలో నిర్వహించిన జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.

కోరుట్ల నియోజకవర్గం పరిధిలోని జై బాపు.. జై భీమ్.. కార్యక్రమంలో భాగంగా కల్లూరు, సర్పరాజ్ పూర్ మరియు మాధపూర్ గ్రామాలలో పార్టీ నాయకులు కలిసి పాద యాత్రలో చేశారు. ఈ సందర్భంగా కోరుట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజంగారు మాట్లాడుతూ బీజేపీ పార్టీ మహాత్మ గాంధీ వారసత్వాన్ని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని అవమానపరచడం అంటే యావత్ మన దేశాన్ని అవమానపరిచినట్లే అని అన్నారు. బీజేపీ పార్టీ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, ప్రజాసామ్య విలువలను కాలరాస్తూ రాజకీయ మనుగడ కోసం విద్వేషాలను రెచ్చగొడుతుందాన్నారు. మండల స్థాయి, బూత్ స్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలు జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం తో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ అంజిరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుల్లూరి వెంకటేష్, బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్, కిషన్ సేల్ అధ్యక్షుడు బొల్లె నర్సయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు మంథని గంగ నర్సయ్య, జనరల్ సెక్రటరీ రసూల్, మాజీ ఎంపిటిసి రమేష్, కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్, మహేష్, అశోక్, మహేష్, గ్రామ శాఖ అధ్యక్షులు తోట నర్సయ్య, మాజీ జెడ్పిటిసి తోట గంగాధర్, మాజీ సర్పంచ్ మల్లన్న, తిరుపతి రెడ్డి, మాదాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం మల్లారెడ్డి, ఉపసర్పంచ్ కృష్ణారెడ్డి, ఎంపిటీసి వాడాల లచ్చన్న, మారంపల్లి భూమయ్య, రాజేష్, శంకర్,గార్లతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను సమర్పించండి: ఎంపీడీవో వెంకటేశ్వర్లు

**మహాదేవపూర్ ఏప్రిల్ 11, ( నినాదం న్యూస్):** రాజీవ్ యువ వికాసం పథకానికి మీ సేవలో అప్లై చేసుకున్న దరఖాస్తులను వెంటనే మండల పరిషత్ కార్యాలయంలోని కౌంటర్లో సమర్పించాలని మహాదేవపూర్ ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. భూపాల్ పల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ తదితర అభ్యర్థులు ఆన్లైన్లో అప్లై చేసిన తర్వాత మండల పరిషత్ కార్యాలయంలోని రాజీవ్ యువ వికాసం కౌంటర్ లో తమ దరఖాస్తు ఫారాలను అందజేయాలని, అలాగే శని ఆది సోమవారాలు సెలవు దినములు అయినప్పటికీ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం కౌంటర్ తెరిచి ఉండబడుతుందని, అంతేకాకుండా కౌంటర్లో నేరుగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని వివరించారు. ఈనెల 14 చివరి తేదీ ఉందని ఈ అవకాశాన్ని దరఖాస్తుదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

# 607 లబ్ధిదారులకు రూ.6.07 కోట్ల చెక్కుల పంపిణీ

**తులం బంగారానికి మోక్షం ఎప్పుడో...?**

**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**జమ్మికుంట, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్):** హుజురాబాద్ నియోజకవర్గం లోని కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చెక్కుల పంపిణీ చేశారు.. హుజురాబాద్ నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన 607 మంది లబ్ధిదారులకు

రూ. 6,07,70,412 విలువగల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులలో హుజురా బాద్ మండలం 167 చెక్కులు,జమ్మికుంట మండలం %-% 233 చెక్కులు, వీణవంక మండలం145 చెక్కులు,ఇల్లందకుంట మండలం 62 చెక్కులు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే




మాట్లాడుతూ ఎన్నికల ముందు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్, ఇప్పటికీ ఒక్క గ్రామానికైనా ఇచ్చిందా అని సూటిగా ప్రశ్నించారు.. ప్రజలను మోసం చేస్తూ, అమలు చేయని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తులం బంగారానికి మోక్షం ఎప్పుడో చెప్పాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలే ప్రజలకు ఊరట ఇస్తున్నాయని అన్నారు.కేసీఆర్ మీద కోపం ఉంటే పథకాల పేర్లు మార్చండి కానీ ప్రజలకు మేలు చేసే పథకాల్ని మాత్రం కొనసాగించండి అని హితవు పలికారు.ఆరోగ్యశ్రీ, కేసీఆర్ కిట్ వంటి జనహిత పథకాలు కూడా నిలిపివేయడం దారుణం అని ఎద్దేవా చేశారు.ప్రజల సంక్షేమాన్ని పక్కన పెట్టి కమిషన్లకు కేంద్రంగా రాష్ట్ర పరి పాలన నడుస్తోందని తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పీఎసిఎస్ చైర్మన్ పోనగంటి సంపత్,వీణవంక పీఎసిఎస్ చైర్మన్ విజయ్ భాస్కర్,జమ్మికుంట మార్కెట్ చైర్మన్ స్వప్న - సదానందం, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి వివిధ గ్రామాల నుండి లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రత్యేక డ్రైవ్‌తో పిల్లలకు టీకాలు ఇవ్వాలే..

**ములుగు ప్రతినిధి, (నినాదం):** ఐదు సంవత్సరాల్లోపు పిల్లలు, గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక డ్రైవ్ ద్వారా వ్యాధినిరోధక టీకాలు ఇవ్వాలనిజిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాల్‌రావు సూచించారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సూపర్వైజర్లతో ప్రత్యేక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం గురించి నిర్వహించిన జూమ్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ వ్యాధినిరోధక టీకాల ప్రత్యేక కార్యక్రమం ఏప్రిల్, మే, జూన్ మాసాలలో వారం రోజులపాటు నిర్వహించబడుతుందని తెలిపారు. వ్యాధి నిరోధక టీకాలు వేసుకోలేని పిల్లలకు, షెడ్యూల్ ను ప్రకారం పూర్తిగానీ పిల్లలకు, షెడ్యూల్ ప్రకారం డ్యూ ఉన్న పిల్లలకు వారితో పాటు ఇతర ప్రాంతాల నుండి పనుల నిమిత్తం వలస వచ్చిన కుటుంబాలలోని గర్భిణీ స్త్రీలను, ఐదు సంవత్సరాల లోపు పిల్లలను ఈ ప్రత్యేక డ్రైవ్ ద్వారా గుర్తించి వ్యాధి నిరోధక టీకాలను ఇవ్వాలని అన్నారు. జిల్లా వ్యాధి నిరోధక టీకాల నియంత్రణ అధికారి డాక్టర్ రణధీర్ మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు ఇంటింటి సర్వేన నిర్వహించి ,గర్భిణీ స్త్రీలను, 0-5 సంవత్సరాల పిల్లలను గుర్తించి, వ్యాధి నిరోధక టీకాల డ్యూ ఉన్న వారి వివరాలను నమోదు చేసుకుని డ్యూ లిస్టును తయారు చేసుకొని, ఉప కేంద్రాల వారిగా గ్రామాలలో వ్యాక్సిన్ వేసే పిల్లల ఆధారంగా మైక్రో ఆక్షన్ ప్లాన్ ను తయారు చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ చంద్రకాంత్, డాక్టర్ పవన్ కుమార్, డెమో సంపత్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ పూర్ణ సంపత్ రావు, డిడిఎం ప్రవీణ్ పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు పూలే




**మహాముత్తారం, ఏప్రిల్ 11(నినాదం):** సంఘ సంస్కర్త, ఆదర్శప్రాయుడు మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలను మహాముత్తారం మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించి పూలే చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజాన్ని అభ్యుదయం వైపు నడిపించాలంటే విద్య ఆయుధంగా పనిచేస్తుందని గ్రహించిన పూలే ప్రతి ఒక్కరికి అక్షర జ్ఞానం నేర్పించారన్నారు. విద్యను క్రింది కులాలకు అందించుటకు ఎనలేని కృషి చేశారని ఆయన గుర్తు చేశారు. సామాజిక అసమానతలు రూపుమాపటానికి ఉద్యమించారని, ఆయన స్ఫూర్తితో యువత పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి జ్యోతిరావు పూలే చేసిన చేసిన సేవలు మరువలేనివి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
- ఘనంగా పూలే జయంతి వేడుకలు



**భూపాలపల్లి, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్):** విద్యాభివృద్ధికి, సామాజిక, సమానత్వ సాధన కోసం కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ పూలే చేసిన పోరాటాలు, పాఠశాలల స్థాపన ద్వారా విద్యాభివృద్ధికి ఆయన చేసిన కృషిని కొనియాడారు. పూలే దూరదృష్టి, సామాజిక సేవా దృక్పథం నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. ఏదైనా మార్పు మనలో వచ్చాకే సమాజంలో మార్పు వస్తుందని విస్వసించిన వ్యక్తి జ్యోతీరావు పూలే అని అందుకే ఆయన అందరికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. మహిళలకు విద్య ఎంతో అవసరమని భావించి తన భార్యను విద్యావంతురాలిని చేసి ఆమె ద్వారా మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త అని అన్నారు. ఆ రోజుల్లోనే సామాజిక న్యాయం అనే కొత్త ఆలోచన విధానాన్ని తీసుకువవచ్చి మార్పు కోసం కృషి చేశారని అన్నారు. ఈనాటికి ఆయన ఆశ యాలను స్ఫూర్తితో ముందుకు వెళ్లాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అందరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది ఆయన జీవితాన్ని, సేవలను స్మరించుకున్నారు. మహాత్మ పూలే ఆలోచనలను అనుసరిస్తూ సమాజంలోని వెనుకబడిన వర్గాల అభివృద్ధికి అందరూ కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి శైలజ, డీఈఓ రాజేందర్, పరిశ్రమల శాఖ జిఎం.సిద్దార్థ, డిఆర్డీఓ నరేష్, ఇతర శాఖల జిల్లా అధికారులుతో పాటు వివిధ కుల సంఘాల నాయకులు, పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజం కోసం పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిబా పూలే

**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్) :** సమాజంలో అన్ని వర్గాల సమానత్వం కోసం పోరాడిన మహనీయులలో మహాత్మా జ్యోతిబా పూలే ఒకరని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా ములుగు రోడ్డు జంక్షన్ లోని మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి కె ఆర్ నాగరాజు, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఆనాటి సమాజంలోని రుగ్మతలను పారద్రోలడానికి ఉద్యమిస్తూ భవిష్యత్ తరాలకు మార్గం చూపిన మహనీయుల్లో జ్యోతిబాపూలే ఒకరని పేర్కొన్నారు. జనాభా దామాషా ప్రకారం బీసీలకు హక్కులు కల్పించాలనే సంకల్పంతో తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులగణన చేపట్టి అమలు చేస్తున్నామని అన్నారు. మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ ఆర్డీవోలు రాథోడ్ రమేష్, సత్యపాల్ రెడ్డి, హనుమకొండ జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రామ్ రెడ్డి, ఇతర అధికారులతో పాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు పై రైతులకు అవగాహన సదస్సు



చెన్నూర్ ఏప్రిల్ 11 ( నినాదం న్యూస్ ) యాసంగి సీజన్ కి గాను వరి ధాన్యం కొనుగోలు విషయంలో శుక్రవారం జైపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా అధికారులు రైతులకు అవగాహన సదస్సు చేపట్టారు. స్థానిక మండల రైతులతో పాటు భీమారం, మందమర్రి మండలాల రైతులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఫైజాన్ మోతిలాల్ మాట్లాడుతూ వరి ధాన్యం పూర్తి పక్వత చెందిన తర్వాత రైతులు వరి పంట కోతలను నిర్వహించి,పొలం దగ్గర ధాన్యం ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలించాలన్నారు.వరి ధాన్యం నాణ్యత ప్రమాణాల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తరలించి,రైతులు మద్దతు ధరతో పాటు సన్నరకం వడ్లకు అదనంగా రూ 500 బోనస్ పొందాలని పేర్కొన్నారు.వరి ధాన్యం తూకం చేసిన తర్వాత,ఆధార్,బ్యాంక్ పాస్ బుక్,పట్టా పాస్ బుక్,ఫోన్ నెంబర్ వివరాలను కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు అందజేయాలని రైతులకు సూచించారు. ధాన్యం కొనుగోలు చేసిన అనంతరం సంబంధిత పత్రాలను రైతులకు అందజేయాలని సెంటర్ నిర్వాహకులను ఆదేశించారు. ఓ పి ఎం ఎస్ ట్యాబ్ లో రైతు వివరాలు నమోదు చేసిన వెంటనే 48 గంటల్లో వారి ఖాతాల్లో నగదు జమ అయ్యేటట్లు చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిఎం శ్రీకళ, సివిల్ సప్లై డిసిఎస్ఓ బ్రహ్మా రావు, తాసిల్దార్ వనజ రెడ్డి, అగ్రికల్చర్ చెన్నూరు ఏడీఏ ప్రసాద్, తదితర వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

మణికంఠ స్టోర్స్ ఆధ్వర్యంలో

# అన్నదాన కార్యక్రమం

గత 15 ఏళ్లుగా అన్నదానం.



కోదాడ,ఏప్రిల్ 11(నినాదం న్యూస్): అయ్యప్ప స్వామి జన్మదిన పురస్కరించుకొని కోదాడ పట్టణంలోని మణికంఠ స్టోర్ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మణికంఠ స్టోర్స్ నిర్వాహకులు అర్వపల్లి మణి నాగేందర్ మాట్లాడుతూ.... హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆశీస్సులతో గత 23 సంవత్సరాలుగా పట్టణంలో షాప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అయ్యప్ప స్వామి ఆశీర్వాదంతో గత 15 సంవత్సరాలుగా అన్నదాన కార్యక్రమం సొంత ఖర్చులతో నిర్వహిస్తున్నామని వారు పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం అయ్యప్పస్వామి జన్మదినోత్సవం రోజు సుమారు వెయ్యి మంది అన్నదాన కార్యక్రమంలో పాల్గొంటున్నట్లుగా తెలిపారు. భవిష్యత్తులో కూడా కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న మణి కంఠ స్టోర్స్‌ను పట్టణ ప్రజల ప్రత్యేకంగా అభినందిస్తున్నారు. కార్యక్రమంలో అర్వపల్లి మణి నాగేందర్, శ్రీదేవి,కూతురు రాగమాలిక, వంగవీటి గురునాథం, నల్లపాటి శ్రీను,తాళ్లూరు వెంకటేశ్వర్లు, కందిబండ శ్రీనివాస్, కంది బండ వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు కందిబండ నాగేశ్వరరావు, బోనగిరి నాగేశ్వరరావు,అర్వపల్లి నాగేశ్వరరావు,మంగా రావు, రాంబాబు, రాంబాబు, నారాయణ, లాల్,పద్మ,జ్యోతి,కుమారి పాల్గొన్నారు.

# పూలే దంపతులకు భారతరత్న ఇవ్వాలి

ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి



నేరేడుచర్ల ఏప్రిల్ 11(నినాదం న్యూస్) భారతదేశంలో అత్యున్నత గౌరవ పురస్కారమైన భారత రత్న అవార్డు ను పూలే దంపతులకు ఇవ్వాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రంలో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ....ఈ గౌరవ పురస్కారానికి పూలే దంపతులు తప్ప భారతదేశ చరిత్రలో మరో జంట దొరకదని అసలు ప్రపంచంలోనే రెండు శరీరాలు ఒకే మనసుతో జీవితాంతం మానవ మార్పుకు కృషి చేసిన మహోన్నతమైన జంట మరొకటి ఈ భూమి మీద లేదని అటువంటి ఈ పూలే జంటకు మాత్రమే సార్థకమైనదని వారికి భారతరత్న ఇచ్చి కేంద్ర ప్రభుత్వం తమ గౌరవాన్ని చాటుకోవాలని ఆయన అన్నారు.వెనుకబడ్డ బీసీ కులంలో పుట్టడం వల్లనే జ్యోతిరావు పూలే కు ఇంతవరకు భారతరత్న ఇవ్వలేదని అగ్ర కులాలకు చెందిన అనేక మందికి ఈ దేశంలో భారతరత్న అవార్డు ఇచ్చారని, శూద్రుడైన ఛత్రపతి శివాజీని దేశం ముందు పెట్టింది పూలే అన్న విషయాన్ని అందరూ గ్రహించాలని అన్నారు.జ్యోతిరావు పూలే కు భారతరత్న ఇవ్వాలని కర్ణాటక మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు అసెంబ్లీలో తీర్మానం పాస్ చేసి కేంద్రానికి పంపారని,అనాటి సంఘసంస్కర్తలు పేర్కొందని అనేక మంది అగ్రకులాల వారు తమ భార్యలను ఎలాంటి చదువు చెప్పించలేదని కానీ జ్యోతిరావు పూలే తన భార్యను మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దిన ఘన చరిత్ర ఆయనది అని పేర్కొన్నారు.కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి కొదమ గుండ్ల నగేష్,బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్,కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మద్రి నాగేశ్వరరావు,బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి సుందరయ్య,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఇంజమూరి మల్లయ్య,ఇంజమూరి వెంకటయ్య,వాసా పల్లయ్య,సయ్యద్, అవిరేండ్ల నాగేందర్,హుస్సేన్,కొమ్మరాజు వెంకట్,అంబటి బిక్షం,మాజీ సర్పంచి ఆకారపు వెంకటేశ్వర్లు,సురోజు సీతారాములు,వడ్లమూడి ఉపేందర్,ముత్యాల భాస్కర్,బత్తిని శ్రీనివాసగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభం



కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 11(నినాదం న్యూస్) కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండలి చలివేంద్రాన్ని ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతటి ఎండ వేడిలో అలసిపోయే నిత్యం మార్కెట్ కి వచ్చే ప్రజల దాహం తీర్చడానికి సొంతంగా ఏర్పాటు చేసిన కౌటాల మండల కాంగ్రెస్ నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ గంగారాం, చింతలమానపల్లి కన్వీనర్ ఉమా మహేష్, నాయకులు నయిమ్, పారుపల్లి పోచం, కలీం, గట్టయ్య, యాదవ్, భారత్, బోర్కుట్ విఠల్, కోటేశ్, డొంగ్రే రవి, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూలే జయంతి వేడుకలు





కొమురం భీం ఆసిఫాబాద్ (ప్రతినిధి, ఏప్రిల్ 11(నినాదం న్యూస్) కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంతో సహా వివిధ మండల కేంద్రాలలో శుక్రవారం జ్యోతిబాపూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాలి సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు జ్యోతిబా పూలే విగ్రహాలకు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదే వసంతరావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నిమ్న వర్గాల కోసం వారి జీవితాలను త్యాగం చేసిన మహాత్మా జ్యోతిబా పూలే కాబట్టి పూలే దంపతులిద్దరికి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇచ్చి వారిని గౌరవించాలని కోరారు. అలాగే మాలి కులస్తులకు ఎస్టి హోదాను వెంటనే కల్పించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాలి సంఘం రాష్ట్ర ఉప అధ్యక్షులు ఆదే నందేవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి నీకాడే గంగారాం,మండల అధ్యక్షులు సెండే నాందేవ్, నీకోడె బాపూరావు, కుంచాల విజయ్, నీకోడే హనుమంతు,ఆదే బాపూరావు, మోర్లె రాము, సెండే ముక్తేశ్వర్, ఆదే చందు, మోర్లె పాండురంగ్, వశకే మొండి, లెండుగురే శంకర్, మోర్లే వేణు, సెండే శ్రీను,రాజు, అంజన్న, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో పూలే జయంతి



చేవెళ్ల ఏప్రిల్ 11(నినాదం న్యూస): మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చేయాల నియోజకవర్గంలో ఆయన చిత్రపటానికి పూలమాలు వేసే ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే రత్నం మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం కంచర్ల ప్రకాష్ మరియు ఎస్ ప్రభాకర్ రెడ్డి బిజెపి యువ నాయకుడు డాక్టర్ మల్లారి వైభవ రెడ్డి మొయినాబాద్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ మోర నర్సింహా రెడ్డి జ్ఞానేశ్వర్ తదితరులు పాలుగోన్నారు .

# అంగన్వాడీలో పోషణ్ అభియాన్ కార్యక్రమం



నేరేడుచర్ల ఏప్రిల్ 11(నినాదం న్యూస్) పోషణ్ అభియాన్ వారోత్సవాల సందర్భంగా శుక్రవారం రోజు నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డు నర్సయ్య గూడెం అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ నన్నెపంగ విజయ పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...అంగన్వాడి కేంద్రంలో అందించే పోషక ఆహార పదార్థాలని గర్భిణీ స్త్రీలు మరియు పిల్లలు,బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.పోషకాహార పదార్థాలు తీసుకోవడం వల్లనే గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పిల్లలకు మంచి ఆరోగ్యం అందుతుందని అన్నారు.కార్యక్రమంలో ఏఎన్ఎం రమణ,అంగన్వాడి ఆయా సమాధానం మరియు గర్భిణీ స్త్రీలు,బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్య వైశ్యుల సేవలు ప్రశంసనీయం

రామానుజన్, డిఎస్పి కాగజ్ నగర్



కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 11(నినాదం న్యూస్): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్ట ణంలోని రాజీవ్ చౌరసాలో గణేష్ బేకరీ ఎదుట శుక్రవారం జిల్లా ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేం ద్రాన్ని కాగజ్ నగర్ డిఎస్పి రామానుజం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారం భించారు. ఈ సందర్భం గా డిఎస్పీ మాట్లాడుతూ ఆర్య వైశ్యుల సేవలు ఎప్పటికి మరువలేనివని కొనియాడారు. వేసవి కాలంలో ప్రజలు త్రాగునీటికి ఇబ్బంది పడతారని, అటువంటి ఇబ్బందిని గుర్తించి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆర్. నాగేశ్వరరావు జిల్లా ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో దాతల సహకారంతో ప్రజల దాహార్తి తీర్చడానికి చల్లని త్రాగునీటిని అందించడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షించ దగ్గ విషయమన్నారు. జిల్లా అధ్యక్షు లు నాగేశ్వర రావు మాట్లాడుతూ మారుమూల గ్రామాలలో హెల్త్ క్యాంప్ నిర్వహించాలని డిఎస్పీని కోరారు. సానుకూలంగా స్పందించిన డిఎస్పి త్వరలో పోలీస్ ల ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహిస్తామని తెలిపారు. అదేవిదంగా ప్రయాణికుల సౌకర్యార్థం రాజీవ్ చౌరస్తా లో బస్సు షెల్టర్ నిర్మాణం వైశ్య సంగం, ఎస్బిఐ మేనేజర్ సౌజన్యం తో నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చిలువేరు సత్యనారాయణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాసం శ్రీనివాస్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాచకొండ గిరీష్, జిల్లా ఆర్య వైశ్య యువజన సంఘం అధ్యక్షులు పుల్లూరు సతీష్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కేశెట్టి శంకరయ్య, టౌన్ సిఐ రాజేంద్రప్రసాద్, ఎస్బిఐ మేనేజర్ సతీష్, వైశ్య సంఘం ఉపాధ్యక్షులు ఆనం తుల సురేష్, వైశ్య సంఘం నాయకులు పైడి శ్రీనివాస్, అయిత శ్రీనివాస్, సిహెచ్.రాజశేఖర్, కోడిప్యాక సంతోష్, బి.సందీప్,తూడూరు విజయకుమార్, చిలువేరు సుధాకర్, కుంద సుగుణాకర్, పట్టణ ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# పూలే జయంతి వేడుకలు



చెన్నూర్ ఏప్రిల్ 11 ( నినాదం న్యూస్): చెన్నూరు పట్టణ కేంద్రంలో 198వ మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మహాత్మ జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలకు పూల మాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన ఆశయాలను, ఆయన తీసుకొచ్చిన సామాజికచైతన్యాన్ని గుర్తుచేసుకుంటూ, ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సాధన బోయిన కృష్ణ, బి ఆర్ఎస్ నాయకులు రామ్ లాల్ గిల్డ, మహేందర్, ఖజా కమ్రుద్దీన్, ఆరిఫ్, చిరంజీవి భీమయ్య, భారతి మాజీ కౌన్సిలర్లు సీను తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న రాజ్యాంగ పరిరక్షణ యాత్ర




భీమదేవరపల్లి ఏప్రిల్ 11 (నినాదం న్యూస్): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపు పిలుపుమేరకు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ యాత్ర మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొనసాగుతుంది. గురువారం యాత్రలో భాగంగా మండలంలోని రంగయ్యపల్లి, వంగర గ్రామ లలో తలపెట్టిన జై బిమ్ జై బాపు జై సవిందాన్ కార్యక్రమంలో భీమాదేవరపల్లి మండల అధ్యక్షులు చిట్టంపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. జై భీమ్ జై బాపు జై సవిదాన్ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ , ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ పార్టీ పాలన కొనసాగిస్తూ గత బి ఆర్ ఎస్ 10 సంవత్సరాల పాలనలో జరిగిన రాచరిక నియంతృత్వ పాలన ఆనవాళ్లను లేకుండా చేస్తూ ప్రచారం చేయక పాలన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలోనే ప్రజలకు ఉపయోగపడే రైతు రుణమాఫీ, మహిళలకు ఫ్రీ బస్సు, గృహ జ్యోతి ద్వారా ఉచిత కరెంటు, సన్న బియ్యం పంపిణీ మొదలగు కార్యక్రమాలను దిగ్విజయంగా ప్రజల్లోకి తీసుకు వెళ్లిందని,రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేస్తుంది అన్ని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోలుగురి రాజు , ఊస కోయిల ప్రకాష్,చంద్ర శేఖర్ గుప్తా, గజ్జల రమేష్, గజ్జల సురేష్, రమేష్ శ్రీ రామోజు మెండయ , యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, యాదవ సంఘం నాయకుడు మద్రి దేవరాజ్ యాదవ్,సతీష్ సురేష్ శ్రీనివాస్ చంద్ర రెడ్డి సతీష్ రెడ్డి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# పీడిత జనబాందవుడు పూలే:

ప్రిన్సిపల్ డా. వెంకటేశులు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 ( నినాదం న్యూస్) పీడిత జనబాందవుడిగా స్త్రీ పురుష సమాన హక్కుల కోసం పోరాడిన గొప్ప సామాజిక యోధుడు మహాత్మ జ్యోతిబాపూలే అని



శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డాక్టర్ వి. వెంకటేశులు అన్నారు. శుక్రవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల లో నిర్వహించిన జ్యోతిబాపూలే 199 వ జయంతి వేడుకను పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... సమ సమాజ నిర్మాణంలో పూలే కీలకపాత్ర పోషించారని తమ జీవితాంతం స్త్రీ పురుష సమానత్వం కోసం కృషి చేశారని తెలిపారు. భారత జాతిపిత మహాత్మా గాంధీ కంటే ముందే మహాత్మాగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురువుగా భావించబడి జన నీరాజనాలు అందుకున్నారని గుర్తు చేశారు. ప్రతి పౌరుడు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ , కో ఆర్డినేటర్ సింగ్ మధుసుధన్,అధ్యాపకులు శాస్త్రి, కవిత, రాఘవ ,కృష్ణ, నరేష్, పిడి వెంకన్న, జానకిరామ్ రెడ్డి, ఎల్లయ్య, నళిని,మాధవి, రజిత, సతీష్, డా.రవి, శ్రీనివాస్ ,వెంకన్న, లింగయ్య, మధు ,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

టూరిజం చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి



సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 ( నినాదం న్యూస్) కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమవుతుందని తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు శుక్రవారం సూర్యాపేట మండలం దాసాయిగూడెం సన్న బియ్యం లబ్ధిదారుడు మాధవ్ హుస్సేన్ ఇంటిలో వారి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. ఆయన మాట్లాడుతూ దేశంలోనే సన్న బియ్యం పంపిణీ చేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అని కొనియాడారు. రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ పండుగలా నడుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీను, ముదిరెడ్డి రమణారెడ్డి, కట్కూరి మమతా రెడ్డి, సందీప్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వెంకన్న నాయక్, వల్లాస్ దేవేందర్, పిల్లల రమేష్ నాయుడు, తండు శ్రీనివాస్, యాట వెంకన్న, యాట ఉపేందర్, కరుణాకర్ రెడ్డి, ధర్మానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన తండాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి

కోదాడ/అనంతగిరి, ఏప్రిల్ 11(నినాదం న్యూస్): గిరిజన తండాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అనంతగిరి మండలం అజ్మీర తండా గ్రామంలో ఎన్ ఆర్ జి ఎస్ నిధులు ద్వారా మంజూరైన ఐదు లక్షల రూపాయలతో డ్రైనేజీ నిర్మాణ పనులను శుక్రవారం ఆయన మండల ముఖ్య నాయకులతో కలిసి ప్రారంభించారు. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తుందన్నారు. గిరిజన తండాలను సైతం ప్రత్యేక గ్రామపంచాయతీ అభివృద్ధిలో



భాగస్వామ్యాన్ని చేస్తుందన్నారు. ఈ క్రమంలోని అజ్మీర తండాను నూతన గ్రామపంచా యతీగా ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. భవిష్యత్తులో కూడా అనంతగిరి మండలం లో ఉన్న గిరిజన తండాలకు ప్రత్యేక నిధులను కేటాయించేలా స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్ , మండల ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ కోటేశ్వరరావు, ఖానాపురం గ్రామ శాఖ అధ్యక్షులు కనగాల వీరయ్య, మాజీ ఎంపిటిసి గింజుపల్లి రమేష్, మాజీ సర్పంచ్ గాదె వెంకన్న, పార్టీ అజ్మీర తండా ఇంచార్జ్ అజ్మీర రమేష్ బాబు, వార్డు నెంబర్ భూక్య సైదులు, పంచాయతీ కార్యదర్శి అక్షయ తేజ, బిల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు,

# ఏడాదిన్నర పాలనలోనే కాంగ్రెస్ పై వ్యతిరేకత

## ఉద్యమ ప్రాస్థానం ఉట్టిపడేలా రజతోత్సవ సంబరాలు ..సభ ఏర్పాట్లను పరిశీలించిన మాజీ మంత్రి దయాకర్ రావు

ఎల్కతుర్తి, ఏప్రిల్ 11(నినాదం న్యూస్):తెలంగాణ ఉద్యమ ప్రాస్థానం ఉట్టిపడేలా బి ఆర్ ఎస్ రజతోత్సవ సంబరాల ని జరపాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఈనెల 27 న ఎల్కతుర్తి లో నిర్వహించే భారీ బహిరంగ సభా స్థలాన్ని ఆయన గురువారం పరిశీలించారు. సభకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సభకు చేరుకునే రోడ్ మ్యాప్ ను, పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పాతికేళ్ల కిందట ఆవిర్భవించిన గులాబీ జెండా ప్రస్థాన సభకు ప్రజల్లో భారీగా స్పందన ఉందన్నారు. రజతోత్సవ సభకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా



సుమారు 10 లక్షలకు పైగా ప్రజలు రానున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనపై ప్రజలు విసిగిపోయారన్నారు. గత బి ఆర్ ఎస్ పాలనను, కాంగ్రెస్ పాలనను ప్రజలు పోల్చుకుంటున్నారన్నారు. అమరవీరుల త్యాగాలతో సాధించుకున్న తెలంగాణను కాపాడటం ఒక్క కేసీఆర్ తోనే సాధ్యమని ప్రజలు భావిస్తున్నట్లు చెప్పారు. కెసిఆర్ చేసిన అభివృద్ధి పనులను, కార్యక్రమాలను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారన్నారు. 25 సంవత్సరాల గులాబీ సంబరాల్లో ప్రజలందరూ పాలుపంచుకోవాలని, పార్టీలకతీతంగా భారీ బహిరంగ సభకు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యతిరేకులను తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలన్నారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యేలు ఒడితల సతీష్ కుమార్, పెద్ది సుదర్శన్ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు ఎల్. రమణ తదితరులు ఉన్నారు.

# మీ భద్రత మీ చేతుల్లోనే ..

సదా మీ సేవల్లో హుజూర్ నగర్ పోలీస్!!

సీఐ చరమంద రాజు

హుజూర్ నగర్ ఏప్రిల్ 11 ( నినాదం న్యూస్ ) సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ సర్కిల్ కార్యాలయంలో గురువారం సీఐ చరమంద రాజు సర్కిల్ పరిధి లోని అందరు ఎస్ఐ లతో సమావేశం నిర్వహించారు. హుజూర్ నగర్ పట్టణ గ్రామీణ ప్రాంతాలలో దొంగతనాల కట్టడికి అవసమైన కీలక సూచనలిచ్చారు. దొంగలబారి నుంచి తమ ఇండ్లను కాపాడుకోవడానికి ప్రజలు కొన్ని జాగ్రత్తలు పాటించాలని ఆటో క్యాన్వాసింగ్ ద్వారా విజ్ఞప్తి చేశారు.అందులో భాగంగా రాత్రి పూట ఆరుబయట నిద్రించేటప్పుడు మీ ఒంటిపై విలువైన ఆభరణాలను ధరించవద్దని ఇంటిలో విలువైన వస్తువులు ఆభరణాలు నగదు ఉంచవద్దని వాటిని బ్యాంక్ లాకర్ లో లేదా భద్రమైన చోట దాచుకోవడం ఉత్తమం అన్నారు ఇంట్లో లైట్లు వేసి వెళ్లాలని తాళం వేసిన సంగతి తెలియకుండా కర్టెన్ వేసి ఉంచాలని పక్కింటివారికి సమాచారం ఇవ్వాలని బీరువా తాళాలు ఇళ్లలో పెట్టవద్దని పేపర్ బాయ్ మరియు పాల వాడు రాకుండా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మీ టూర్ వివరాలను ఎట్టి పరిస్థితి లోనూ సోషల్ మీడియాలో షేర్ చెయ్యొద్దని ఊరెళ్లే వారు తమ అడ్రస్, ఫోన్ నెంబర్ స్థానిక పోలీస్ స్టేషన్ లో ఇవ్వాలని వాహనాలను రోడ్డు బయట కాకుండా ఇంటి ఆవరణలో పార్క్ చేసుకోవాలని ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని వాటి పనితీరును పరిశీలించు కోవాలని సీసీ కెమెరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో చూసుకుంటూ ఉండాలని సూచనలు చేశారు.మహిళలూ మీరు ఒంటరిగా బయటకు వెళ్ళినప్పుడు ఇంటి ముందు ముగ్గు వేస్తున్నప్పుడు మీ మెడలోని బంగారు వస్తువులు జాగ్రత్త మెడ చుట్టూ కొంగు లేదా దుపట్టా కప్పుకోండి, అపరిచితులు మీతో మాట్లాడడానికి దగ్గరగా వస్తే జాగ్రత్తగా ఉండండి దూరంగా నిలబడి మాట్లాడండి అనుమానం వస్తే ఇంట్లో వాళ్ళకు చెప్పండి. మీ బ్యాంక్




అకౌంటు ఏటీఎం కార్డ్ ఓటిపి వివరాలను ఎవరికీ చెప్పకండి. సైబర్ మోసాగాళ్ళ వలలో చిక్కకండి.ఏ బ్యాంక్ వారు కూడా ఈ వివరాలు అడగరని మీకు ఎవరి కదలికలమీదనైనా అనుమానం వస్తే 100 డైల్‌కు కాల్ చేసి చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ ఎస్సై ముత్తయ్య, మఠంపల్లి ఎస్సై బాబు, గరిడేపల్లి ఎస్సై నరేష్, నేరేడు చర్ల ఎస్సై రవీంద్ర నాయక్, పాలకీడు ఎస్సై లక్ష్మి నర్సయ్య పాల్గొన్నారు .

# ఘనంగా అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు



కోదాడ,ఏప్రిల్ 11(నినాదం న్యూస్): కోదాడ పట్టణంలోని అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దేవాలయ కమిటీ వారి సహకారంతో మణికంఠ భక్త బృందం సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులు పట్టణ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని స్వామి వారిని కోరుకున్నట్లుగా తెలిపారు. 1200 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు కౌన్సిలర్ బత్తిని హనుమంతరావు, దేవాలయ కార్యదర్శి చల్లారా మూర్తి, ఉపాధ్యక్షులు బొలిశెట్టి కృష్ణయ్య ,సహాయ కార్యదర్శి సురభి నరసయ్య ,మణికంఠ భక్త బృందం సభ్యులు రావెల్లి కృష్ణారావు చౌదరి, తూముల ప్రసాద్ గురుస్వామి, నిధుల పురం శ్రీను గురుస్వామి, తమ్మన వెంకట నాగ అవతారం, గడ్డం శ్రీనివాస్ రెడ్డి ,గజ్జి సోమేశ్వరరావు, ఓరుగంటి శ్రీను భక్తులు పాల్గొన్నారు.

# ముల్కనూర్‌లో చెప్యాల ప్రభాకర్ జయంతి వేడుకలు




భీమదేవరపల్లి,ఏప్రిల్ 11 (నినాదం న్యూస్): హనుమకొండ జిల్లా కింద వారి పల్లి మండలం ముల్కనూరులో బహుజన ఉద్యమ నాయకుడు చెప్యాల ప్రభాకర్ 56వ జయంతిని ఘనంగా దళిత ,బహుజన సంఘాల నాయకులు నిర్వహించారు ఈ సందర్భంగా చెప్యాల ప్రభాకర్ చేసిన పోరాటాలను గుర్తు చేసుకున్నారు. భీమదేవరపల్లి మండలంలో ఒక మారుమూల గ్రామంలో పుట్టి బహుజన రాజ్యాధికారం కోసం గర్జించిన నాయకుడు ఈ ప్రాంతంలో బహుజన ఉద్యమాలకు పునాదులువేసిన నాయకుడు,, ఆయన జీవితాంతం బహుజన వాదిగా అంబేద్కర్ సిద్ధాంతవాదిగా మహనీయుల ఆశయ సాధన కోసం కృషిచేసిన నాయకుడు, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బహుజన రాజ్యాధికారం కోసం కొట్లాడిన గొంతుక బహుజన సమాజ్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఈ ప్రాంతమంతా చైతన్యం నింపినటువంటి గొప్ప మహోన్నతమైన నాయకుడు ప్రభాకర్ అన్న, ఆనాడే యువతపై నక్సలైట్ ప్రభావం పడుతుందని గ్రహించి యువతను రాజకీయాల వైపు మళ్లించినటువంటి నాయాకుడు 2001, 2002 సమయంలో ఈ ప్రాంతంలో రానున్న రోజుల్లో కరువు ప్రాంతంగా ఉండబోతుందని గ్రహించి గోదావరి నీళ్లను మళ్లించాలని ఈ ప్రాంతమంతా పాదయాత్ర చేసినటువంటి ముందుచూపు కలిగినటువంటి నాయకుడు,,, మలిదశ తెలంగాణ ఉద్యమం మొదలైన నాటి నుండి రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు జిల్లా జేఏసీ కో.చైర్మన్ గా బాధ్యతలు చేపట్టి ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా మలిదశ తెలంగాణ ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసి,,రాష్ట్రం సిద్ధించే వరకు తన గొంతును వినిపించిన మహోన్నతమైన వ్యక్తి ప్రభాకర్ అదేవిధంగా తన భార్య చెప్యాల జ్యోతి గత సంవత్సర కాల క్రిందట అనారోగ్యం(క్యాన్సర్) బారిన పడి చాలా ఇబ్బందులు పడుతూ కుటుంబం అంతా కూడా ఆర్థికంగా నష్టపోయి ప్రభాకర్ తన భార్యను కోల్పోవడం జరిగింది. తన భార్య మరణించిన సందర్భాన్ని జీర్ణించుకోలేక అతికొద్ది కాలంలోనే తను కూడా ఈ లోకం వదిలి మనందరికీ దూరం అవడం బాధాకరమైనటువంటి విషయం కాబట్టి ఈరోజు తన పుట్టినరోజు సందర్భంగా బహుజన వాదులు, అంబేద్కర్ సంఘాల నాయకులు ,ప్రజా సంఘాల నాయకులు చెప్యాల ప్రభాకర్ అభిమానులు, ఉద్యమకారులు మేధావులు ఆయనను స్మరించుకుంటూ ఆయన సేవలను కొనియాడుతూ ఇలాంటి గొప్ప నాయకున్ని కోల్పోయినం దుకు అందరూ చింతిస్తూ ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోదామని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమములో ఎస్.డి షరీపోద్దీన్, మాడుగుల కొమరయ్య, కొలుగూరి రాజు, చెప్యాల ప్రకాష్, రేణిగుంట్ల బిక్షపతి, కండే సుధాకర్, మాట్ల వెంకటస్వామి, కండే రమేష్, ఎదులాపురం తిరుపతి, కొమ్ముల రమేష్, మాడుగుల సంపత్ , ఎల్తూరి ప్రేమ్ రాజ్, మాడుగుల రమేష్, పోగుల శ్రీకాంత్, సిరిగిరి సాంబయ్య, పుల్ల రామ్ కు,అరకాల అజయ్ కుమార్, గుడికందుల విజయ్, ఇల్లందుల బాబన్న, వేముల జగదీష్, నల్లగొండ నాగరాజు, తాళ్లపల్లి సురేందర్, ఎల్కపెల్లి శ్రీకాంత్, సాతురి నాగరాజు, గడిపే అరుణ్ కుమార్, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

# యువ వికాసం అమలుకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

**కలెక్టర్ కోయ శ్రీ.హర్ష**

**30 లోపు యువ వికాసం దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి**

**లాభదాయకమైన యూనిట్లు ఏర్పాటుకు చర్యలు**

**అధికారులతో కలెక్టర్ రివ్యూ**



**పెద్దపల్లి, ఏప్రిల్ 11 (నినాదం):** యువ వికాసం అమలు కు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని,జిల్లా కలెక్టర్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశం లోని కలెక్టర్ కోయ శ్రీ.హర్ష రాజీవ్ యువ వికాసం పై అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ.తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిరుద్యోగ యువతపై పెద్ద మొత్తంలో ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తూ రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశ పెట్టిందని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం పొందేందుకు గ్రామీణ ప్రాంతాల్లో తెల్ల రేషన్ కార్డు ఉన్నవారు అర్హులని, తెల్ల రేషన్ కార్డు లేని పక్షంలో ఆదాయ ధ్రువీకరణ పత్రం లో వార్షిక ఆదాయ పరిమితి గ్రామీణ ప్రాంతాలలో రూ,1,50,000 ల లోపు, పట్టణ ప్రాంతాలలో రూ,2 లక్షల లోపు ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ ఆధార్ కార్డు,రేషన్ కార్డు,లేదా ఆదాయ ధ్రువీకరణ పత్రం,కుల ధ్రువీకరణ పత్రం,రవాణా రంగ పథకాలకు శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్,వ్యవసాయ పథకాలకు పట్టాదారు పాస్ పుస్తకం, దివ్యాంగులు సైతం సర్టిఫికెట్లు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో తో ఆన్ లైన్ పోర్టల్ లో లేదా ఆఫ్ లైన్ లో దరఖాస్తు చేయాలని అన్నారు. ఏప్రిల్ 14 వరకు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద ఆఫ్ లైన్,ఆన్ లైన్ దరఖాస్తుల స్వీకరణ చేయాలని, ఆన్ లైన్ లో సమర్పించిన దరఖాస్తులను సైతం ప్రింట్ తీసుకొని పెట్టుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మండల స్థాయిలో ఎంపీడీవో,మండల ప్రత్యేక అధికారి, బ్యాంకర్లు,గ్రామీణ అభివృద్ధి శాఖ నుంచి ఒకరు కలుపుకొని బృందంగా ఏర్పాటు కావాలని అన్నారు. మండల బృందం దరఖాస్తులను స్క్రూటినీ చేసి అర్హులను గుర్తించి జిల్లా బృందానికి పంపాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 32 వేల దరఖాస్తులు వచ్చాయని, ఏప్రిల్ 14 వరకు మరో 3 వేల దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. ఏప్రిల్ 30 లోపు రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మండలంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలకు సంబంధించి మంజూరు చేసే యూనిట్ లక్ష్యాల వివరాలను ఏప్రిల్ 15 నాటికి సిద్ధం చేయాలని కలెక్టర్ గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారికి తెలిపారు. ఏప్రిల్ 30 వరకు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం దరఖాస్తులను పరిశీలించి అర్హుల ఎంపికకు ఎంపీడీఓ లు,మున్సిపల్ కమిషనర్లు బ్యాంకర్లతో చర్చించి తుది ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. యువ వికాసం లబ్ధిదారుల ఎంపికకు పాటించే విధి విధానాలు,షెడ్యూల్ పై మీడియా ద్వారా దరఖాస్తు దారులకు సమాచారం అందించాలని కలెక్టర్ తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి పారదర్శకంగా ఉండాలని అన్నారు. దరఖాస్తుల స్క్రూటిని తరువాత పథకానికి ఒక దరఖాస్తు ఎందుకు ఎంపిక చేస్తున్నాం,మరొకరి దరఖాస్తు ఎందుకు తిరస్కరిస్తున్నామో కారణాలు తెలియజేస్తూ జిల్లా కమిటీకి పంపాలని కలెక్టర్ తెలిపారు. ఒక గ్రామంలో ఒకే రకమైన యూనిట్లు స్థాపించకుండా జాగ్రత్తలు పాటించాలని, లాభదాయక యూనిట్ల ఏర్పాటు ప్రతిపాదనలకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్,జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య,జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జె.రంగా రెడ్డి, జిల్లా ఎస్సి సంక్షేమ అధికారి వినోద్ కుమార్, ఈడి ఎస్సీ కార్పొరేషన్,మున్సిపల్ కమిషనర్లు ఎంపిడిఓలు,సంబంధిత ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 11(నినాదం న్యూస్ ):** శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలో జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు చేయాలని, ప్రగతి స్టేడియం కి జ్యోతిరావు పూలే స్టేడియం గా నామకరణం చేయాలని సింగరేణి కాలరీస్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ ఏరియా ఉపాధ్యక్షుడు దేగల ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం శ్రీరాంపూర్ జీఎం శ్రీనివాస్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని సుమారు 100మంది సింగరేణి కార్మికులు రక్తదానం చేయడం జరిగింది. కార్యక్రమానికి శ్రీరాంపూర్ ఎస్సీ లైజన్ ఆఫీసర్ కిరణ్ కుమార్,చిరంజీవి,అసోసియేషన్బ్రాంచ్ సెక్రటరీలు అంధే వెంకటేష్, నక్క సుమన్, లక్షణ్, కుక్క శ్రీనివాస్, గుణగంటి నర్సింగరావు, గోపాల మురళి, కేమల్ విక్కీ, సుందిలా నరేష్, దేవి శ్రీనాథ్ శెట్టి శంకరయ్య, యుగేందర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సమానత్వం కోసం
# పోరాడిన యోధుడు

**పూలే 198 వ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే శ్రీగణేష్**



**మేడ్చల్ మల్కాజిగిరి,ఏప్రిల్11,(నినాదం న్యూస్):** కంటోన్మెంట్ నియోజక వర్గం బోయిన్ పల్లి చౌరస్తా లో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలలో ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు. మహాత్మా జ్యోతిరావ్ పూలే సంఘసంస్కర్త, విద్యావేత్త అని బడుగుల జీవితాలలో వెలుగులు నింపడానికి, సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన యోధుడని ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. దాదాపు 200 సంవత్సరాల క్రితమే ఆనాడు సమాజంలో ఉన్న అనేక వివక్షలపై, మూఢ ఆచారాలపై పోరాడారు. విద్యతోనే సమాజం మారుతుందని బలంగా నమ్మి ప్రతి ఒక్కరికి విద్యను అందించడానికి అనేక పాఠశాలలు ఏర్పాటు చేశారని అన్నారు. దేశంలో మొట్టమొదటి బాలికల పాఠశాల ఏర్పాటు చేసిన ఘనత కూడా పూలే దంపతులకే దక్కుతుందని అన్నారు. ఆయన సమాజంలో పేరుకు పోయిన కులవివక్ష, అంటరానితనం, మహిళల పట్ల వివక్ష, సతీసహగమనం లాంటి వాటిపై పోరాడారు. ఆయన చేసిన పోరాటాలతో స్ఫూర్తి పొందిన డా. బిఆర్ అంబేద్కర్ ఆయననే తన గురువుగా ప్రకటించుకున్నారని ఎమ్మెల్యే అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పూలే బాటలో నడుస్తూ ఆయన ఆశయసాధన కోసం కృషి చేస్తుందని అన్నారు. అందులో భాగంగానే రేవంత్ రెడ్డి సర్కారు కులగణన ఎస్సీ వర్గీకరణ లాంటి చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా కంటోన్మెంట్ కు చెందిన అనేక మంది నాయకులతో పాటు స్థానిక ప్రజలు పెద్దఎత్తున పాల్గొని మహాత్మా జ్యోతిరావ్ పూలేకు నివాళులు అర్పించారు.

## సూర్యాపేట కోర్టు సంచలన తీర్పు
# కన్న కూతురిని హత్య చేసిన తల్లికి ఉరి శిక్ష

**మోతె మండలం మేకపాటి తండాలో 2021లో ఘటన**

**క్షుద్రపూజలు చేసేందుకు చిన్నారిని బలి ఇచ్చిన తల్లి బానోతు భారతి..**

**గతంలో గుప్త నిధుల కోసం భర్త కృష్ణను చంపేందుకు కుట్ర**

**ముద్దాయి చనిపోయేంత వరకు ఉరి తీయాలని జిల్లా న్యాయ స్థానం తీర్పు...**

కోదాడ/మోతె,ఏప్రిల్11(నినాదం న్యూస్): మూఢనమ్మకాల మాయలో పడి నరబలి కోసం కన్న కూతురిని చంపిన తల్లిని చనిపోయేంతవరకు ఉరితీయాలని సూర్యాపేట జిల్లా మొదటి అదనపు సెషన్స్ కోర్టు సంచలన తీర్పునిచ్చింది. ఏప్రిల్ 2021 లో, కోదాడ పోలీస్ డివిజన్, మోతె పోలీస్ స్టేషన్ పరిధిలోని మేకపాటి తండాలో నివసిస్తున్న బానోతు భారతి అలియాస్ లాస్య (32), తనకున్న సర్పదోషాన్ని తొలగించుకునేందుకు క్షుద్ర పూజలు తన కన్నకూతురును నరబలిగా ఇచ్చేందుకు ఏడు నెలల వయస్సు గల ముక్కుపచ్చలారని తన కూతురును దారుణంగా కత్తితో గొంతు కోసి హత్య చేసింది. ఈ కేసులో అప్పటి మోతె ఎస్ ఐ ప్రవీణ్‌కుమార్ (ఇప్పుడు మునగాల ఎస్ఐ) ఫిర్యాదు వచ్చిన వెంటనే స్పందించి, పకడ్బందీగా ఎఫ్ ఐ ఆర్ నమోదుచేసి ప్రాథమిక దర్యాప్తు చేపట్టి తదుపరి అప్పటి మునగాల సి ఐ ఆంజనేయులుకు కేసును అప్పగించారు. తాను దర్యాప్తు పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ వేసారు. కేసులో సాక్షుల వాంగ్మూలాలు మరియు భౌతిక సాక్ష్యాధారాల్ని పరిగణన లోకి తీసుకొని ఈ కేసును అరుదైన కేసులలో బహు అరుదైనదిగా భావిస్తూ సూర్యాపేట జిల్లా మొదటి అదనపు సెషన్స్ కోర్టు జడ్జి డా. శ్యామా శ్రీ ,కన్న కూతురిని హతమార్చిన నిందితురాలైన భారతికి ఉరి శిక్ష విధిస్తూ తీర్పును ఇచ్చారు.

ప్రత్యేక శ్రద్ధ వహించిన పోలీసులు...

దారుణమైన ఈ సంచలనాత్మక కేసు విచారణ మొదలయినప్పటి నుండి కేసుకున్న ప్రాధాన్యత దృష్ట్యా, జిల్లా యస్ పి శ్రీ కొత్తపల్లి నరసింహ ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతీరోజు కోదాడ డి యస్ పి శ్రీధర్ రెడ్డి, మునగాల సి ఐ రామకృష్ణ రెడ్డి, మోతె యస్ ఐ యాదవేంద్రలకు తగు సూచనలు సలహాలు ఇస్తూ పబ్లిక్ ప్రాసిక్యూటర్ యస్ సవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో విజయవంతంగా ప్రాసిక్యూషన్ విచారణ చేసి కోర్టు ముందు పూర్తి సాక్ష్యాధారాలతో కేసును నిరూపించారు. నిందితురాలైన భారతికి శిక్షపడేలా కృషి చేసిన పోలీసులను అతి పెద్ద శిక్ష ఉరి శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ కేసు విచారణలో కోర్ట్ లైజన్ ఆఫీసర్ జి. శ్రీకాంత్, మోతె సి డి ఓ పిసి నాగరాజు ప్రత్యేక కృషి చేసారు. ఈ కేసు అనంతరం కూడా నిందితురాలైన భారతి మరోమారు తనభర్తపై హత్యాయత్నం చేసింది. అట్టి కేసులో కూడా హాజర్ నగర్ సబ్ కోర్టు సదరు నిందితురాలు భారతికి ఏడాది జైలు శిక్ష విధించింది.

ప్రజల మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలి....

ఆధునిక యుగంలో వేగంగా ముందుకు దూసుకెళ్తున్న ఈ కాలంలో ప్రజలు ఈ మూఢ నమ్మకాలకు దూరంగా ఉండాలని జిల్లా యస్ పి శ్రీ కొత్తపల్లి నరసింహ, ఐ పి యస్ కోరారు. పోలీస్ కళా జాతా బృందాలతో మారుమూల గ్రామాలు, ముఖ్యంగా గిరిజన తండాలలో " ప్రజా భరోసా " కార్యక్రమం ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేసే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.

# వైభవంగా శ్రీ మహమ్మాయిదేవి బ్రహ్మోత్సవాలు





**సుల్తానాబాద్,ఏప్రిల్ 11( నినాదం న్యూస్ ):** అంగరంగ వైభవంగా శ్రీ మహమ్మాయిదేవి బ్రహ్మోత్సవాలు జరుగుతు న్నాయని ఆలయ బ్రహ్మోత్స వ నిర్వాహకులు దేవరకొండ కృష్ణమాచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం దేవాలయం వద్ద ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా సుల్తా నాబాద్ మండలంలోని చిన్నకల్వల గ్రామపంచా యతీ పరిధిలోని శ్రీ మహమ్మా యిదేవి ఆలయం లో ప్రతీ ఏటా కన్నుల పండువగా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నామని మాట్లాడారు. ఈ బ్రహ్మోత్సవా లు ఈనెల 8 నుండి ప్రారంభమై 12 వరకు నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం మంటపారాధనలు, సహస్రనామ పూజ లు, కుంకుమార్చనలు, మహా మంత్రపుష్పములు, దంపతులచే హోమ కార్యక్రమాలు తదితర ప్రత్యే క పూజలు వేదపండితుల అర్చకులమంత్రోచ్ఛరా ల మధ్య నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం సమయంలో శ్రీ మహమ్మాయిదేవి అ మ్మవారిని పల్లకిలో ఉయ్యాల ఊపే కార్యక్రమం , డోలోత్సవం, భజన కార్యక్రమాలు ఘనంగా నిర్వ హించినట్లు చెప్పారు. అమ్మవారిని దర్శించుకోవ డానికి పెద్ద సంఖ్యలో భక్తులు తెలంగాణ, మహారాష్ట్ర,చత్తీస్ గడ్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి తరలివస్తున్నారని ఆయన మాట్లాడారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై క్యూలైన్ ద్వారా మొక్కు లు చెల్లించుకుంటున్నారు. అనంతరం భక్తులకు నిత్య అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆలయ బ్రహ్మోత్సవ నిర్వాహకులు తెలిపారు. మ హమ్మాయిదేవి అమ్మవారు భక్తులకు కొంగు బంగా రమై కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా వరాలు అంది స్తుందని, ఆలయానికి వచ్చిన భక్తులు తెలియ జే స్తున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్మాణీ తులు,ఆలయ బ్రహ్మోత్సవ నిర్వాహకులు దేవర కొండ కృష్ణమాచార్యులు, దేవరకొండ రాధాకృష్ణ మాచార్యులు, దేవరకొండ శ్రీధరాచార్యులు, ఈశ్వరచార్యులు, రాజబ్రహ్మాచార్యులు తదితరులు ఉన్నారు.

# అణగారిన వర్గాల కోసం పరితపించిన సామాజిక తత్వవేత్త పూలే

**మహనీయుల ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మండల సురేందర్**





**జవహర్ నగర్ ఏప్రిల్ 11 (నినాదం న్యూస్):** అణగారిన వర్గాల కోసం పరితపించిన సామాజిక తత్వవేత్త మహాత్మ జ్యోతిరావు పూలే అని చదువుతూనే పేదల జీవితాల్లో వెలుగులు నిండుతాయని యువత పూలే అడుగుజాడల్లో పయనించాలని మహనీయుల ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మండల సురేందర్ అన్నారు. శుక్రవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రధాన చౌరస్తాలో మహనీయుల ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మండల సురేందర్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ అంటరానితనం బాల్యవివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి అని కొనియాడారు. కుల లింగ వివక్షతకు తావు లేకుండా అన్ని వర్గాల వారికి విద్య అందించాలని అణగారిన వర్గాల అభివృద్ధిలో స్త్రీ పురుషులు వివక్ష కూడా ఒక కారణమని ఆయన భావించాడు. మహిళలకు సాధికారికత లభిస్తే వారు మంచి విలువలు కలిగిన సమాజానికి ఆలంమనగా నేరుస్తారని నమ్మాడు. 19వ శతాబ్దంలో మన దేశంలో మన దేశంలో బాల్యవివాహాలు ఎక్కువగా ఉండేవి భార్యాభర్తల మధ్య వయస్సు వ్యత్యాసం ఎక్కువగా ఉండటం వల్ల భర్తలు త్వరగా మరణించేవారు. మహిళలు వితంతువులుగా మారేవారు వీరి పట్ల సమాజంలో చాలా చులకన భావం ఉండేది వీరికి రెండో వివాహం చేయడానికి పూలే పూనుకున్నాడు. వితంతువు పునర్వివాహాల వల్ల అనేకమంది మహిళల జీవితాలు బాగుపడ్డాయి. అలాంటి మరో సున్నితమైన సమస్య వితంతువులు గర్భిణులు కావడం చాలా మంది వితంతువులు గర్భస్రావం చేయించుకోవడానికి ప్రయత్నించేవారు. వీరిలో చాలామంది మరణించే వారు కూడా. పూలే వీరికి అండగా నిలవడంతో పాటు వితంతు గర్భసరావు వ్యతిరేక కేంద్రాన్ని స్థాపించాడు. మానవ ప్రస్థానంలో సత్యం సమానత్వం అనేవి రెండు ప్రాథమిక సూత్రాలని అనగారిన ప్రజలు అభివృద్ధి చెందడానికి ఇవే ప్రాతిపదికలని భావించి సత్యశోధకు సమాజ్ అనే సంస్థను పూలే ప్రారంభించాడు. తన జీవితం మొత్తం నిమ్న కులాల ఆత్మగౌరవం కోసం పోరాడిన పూలే 1890 నవంబర్ 28న కన్నుమూశారు. వర్తమాన సమాజంలో జ్యోతిరావు పూలే ఆలోచనకు చాలా ప్రాధాన్యం ఉంది. చాలా కాలం వెనుకబడిన వర్గాల ను కేవలం ఓటు బ్యాంకుగా చూసే అలవాటు ప్రభలంగా ఉంది ఈ దృష్టి కోణాన్ని మార్చుకొని వారికి కూడా ప్రభుత్వ పథకాలు అందేలా చేయాలి. నిరుపేద బీసీలకు మోడల్ స్కూల్ ప్రారంభించాలి. ఉన్నత విద్యాసంస్థల్లో చదువుకునేలా స్కాలర్షిప్లు ఇవ్వడం సాంప్రదాయ వృత్తులలో ఉన్న వారికి అత్యాధునిక సాంకేతిక విజ్ఞానాన్ని అందించి వారి ఉత్పత్తులు అంతర్జాతీయ స్థాయికి చేరాలా చేయడం బ్యాంకులను రుణాలు అందించడం మొదలైన కార్యక్రమాలు ఇవన్నీ వెనుకబడిన వర్గాల వారికి ఉపకరణ అవుతాయి. వీటితో పాటు సమానత్వం అనేది అన్ని వర్గాల వారిలో ఒక ఓటు కుటుంబ విలువగా మార్చింది. పేద కూలి అని తారతమ్యం లేకుండా అందరిని సమానంగా చూడాలి. అప్పుడే పూలే కలలు కన్న సమానత్వం వర్ధిల్లుతుందని తెలిపారు. బలహీనవర్గాలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూలు శ్రీకాంత్ యాదవ్, నాయకం భాస్కర్ పటేల్, సీనియర్ నాయకులు కల్లెపల్లి సదానందం, ఎర్రగుడ్ల వెంకటేశ్వర్లు, పద్మారావు వినయ్ కుమార్ శ్రీనివాస్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్య సామాజిక సమానత్వం కోసం
# పోరాడిన మహనీయుడు పూలే



**మేడ్చల్ మల్కాజిగిరి,ఏప్రిల్11,(నినాదం న్యూస్):** మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహాత్మా జ్యోతిరావా పూలే జయంతి వేడుకలు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అడవి రాజు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాత్మా పూలే అడుగుజాడల్లో నడుచుకుంటూ ప్రతి ఒక్కరు సమాజ అభ్యున్నతికి పని చేయాలి అనే సందేశాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో మాట్లాడిన డాక్టర్ వెంకట రెడ్డి, పూలే జీవిత విశేషాలు, సమాజ సేవలో ఆయన చేసిన విస్తృత కృషిని వివరించారు. డాక్టర్ యాదగిరి మాట్లాడుతూ విద్యా, సామాజిక సమానత్వం కోసం పూలే చేసిన పోరాటం నేటి యువతకు ప్రేరణగా నిలుస్తుంది అన్నారు. డా. అహల్య మాట్లాడుతూ ఆ రోజుల్లోనే సమాజంలోని మూఢనమ్మకాల నిర్మూలనకు పూలే నడుంకట్టారు. నేడు మనం ఆయనను స్మరించుకుంటే, ఆయన కలలుగన్న సమాజాన్ని నిర్మించగలమన్న విశ్వాసం కలుగుతుంది అని పేర్కొన్నారు. కార్యక్రమంలో గుణాకర్, డా. రాజేశ్ కుమార్, డా. ప్రదీప్, డా. హరిత, డా. లలిత, డా. స్వాతి, శైలజ తదితర అధ్యాపక బృందం, అలాగే కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నాం: ఎమ్మెల్యే కెపి





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను కలిసి వారింట జరిగే శుభకార్యాలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్నామని వివరించారు.

## అనగనగారిన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన మహోన్నతుడు పూలె

**పూలే జీవితం నేటి యువతకు ఆదర్శం.**

**బిజెపి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు.**



**చేవెళ్ల ఏప్రిల్11(నినాదం న్యూస):** అగారిన వర్గాలకు ఆదర్శప్రాయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం పేర్కొన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు అత్తెల్లి అనంత్ రెడ్డిఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండ విశేశ్వర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కే ఏ సంఘం స్థానిక నాయకులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలు వేసే ఘనంగా నివాళులు అర్పించార. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూలే గారు అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసాడు. 1873 సెప్టెంబరు 24న, ఫులే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్) ను ఏర్పాటు చేశాడు%ళ1రిళ2రి% అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరవచ్చు. లాగ్రేంజ్‌లోని సామాజిక సంస్కరణ ఉద్యమంలో ఫులే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డాడు. అతను, అతని భార్య సావిత్రిబాయి ఫులే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులు. అతను మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందాడు. ఫులే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించాడు. అతను వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడు. భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి స్థానిక భారతీయులలో ఈ జంట ఉన్నారు. విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా ఆయనే. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ నెంబర్ ప్రభాకర్ రెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ శర్వలింగం బిఎస్ఎన్ఎల్ బోర్డు మెంబర్ మాణిక్య రెడ్డి బీజేపీ నాయకులు అడేట్ల శ్రీనివాస్ కుంచం శ్రీనివాస్ ఇంద్రసేన రెడ్డి కృష్ణ రెడ్డి మధుసూదన్ రెడ్డి అభిలాష్ కృష్ణ ప్రవీణ్ మల్ల రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వెంకటేష్ రవీందర్ ప్రకాష్ భాస్కర్ మధుకర్ సుధాకర్ రెడ్డి మహేందర్ హర్షిత్ జయసింహ చాకలి శ్రీనివాస్ హన్మంత్ యాదయ్య నవీన్ శ్రీశైలం మరియు భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూలే జయంతి వేడుకలు



**చెన్నూర్ ఏప్రిల్ 11(నినాదం న్యూస్ ):** చెన్నూరు పట్టణ కేంద్రంలో 198వ మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవా లను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మహాత్మ జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు చేన్న సూర్యనా రాయణ మాజీ మండల అధ్యక్షులు అంక గౌడ్ పాతర్ల నాగరాజ్ చెన్నూరి శ్రీధర్ లింగంపల్లి మహేష్ చెన్నూరు రాజేష్ చింతల శ్రీను ఇస్మాయిల్ తిరుపతి కరీం తుంగ పిండి అనిల్ తగరం కృష్ణ జక్కుల సత్తన్న మదన్న చింతల లక్ష్మణ్ రాజా గౌడ్ లచ్చన్న కాటంరాయుడు మల్లక్క లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జీవితంలో యువత ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

## జిల్లా కలెక్టర్

**ఖమ్మం ఏప్రిల్11( నినాదం న్యూస్ ):** నిరంతరాయ శ్రమతో జీవితంలో మనం నిర్దేశించుకున్న ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

శుక్రవారం స్థానిక బొమ్మ విద్యా సంస్థల్లో నిర్వహించిన 12వ జాతీయ స్థాయి సాంకేతిక, సాంస్కృతిక ఉత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ యువతకు తమ లక్ష్యంపై స్పష్టత అవసరమని అన్నారు. చిన్నతనం నుంచి ఇతరుల గైడెన్స్ తో మనం ఈ స్థాయికి వచ్చామని, ప్రస్తుతం మనకు ఏం కావాలి, మనం ఏం సాధించాలి అనే ప్రశ్న వేసుకుని ఆ దిశగా ప్రయాణం ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. యువత జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, చిన్న, చిన్న సాధనలకు సంతృప్తి చెందవద్దని, శాస్త్రవేత్త అయితే ఇస్రోలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని, ఐటీ రంగంలో ఎదగాలి అనుకుంటే గొప్ప కంపెనీల సీఈఓ స్థాయికి చేరుకోవాలనీ, ఐఏఎస్, ఐపీఎస్, ఉన్నతమైన




స్పెషలిస్ట్ వైద్యులు, మరో నలుగురికి ఉపాధి కల్పించేలా పెద్ద పరిశ్రమ ఏర్పాటు వంటి లక్ష్యాలను పెట్టుకోవాలని అన్నారు. యవ్వనంలో మనకు సంపూర్ణ శక్తి ఉంటుందని, వీటిని సంపూర్ణంగా వినియోగించుకుని గొప్ప స్థాయికి ఎదగాలని కలెక్టర్ తెలిపారు. జీవితంలో శ్రమ లేకుండా మనకు ఏదీ రాదని, ధైర్యం దృఢ సంకల్పంతో పాటు శ్రమ కలిస్తేనే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. ఒకే రోజు ఏది సాధించలేమని, ప్రతి రోజు నిరంతరాయంగా కృషి చేస్తే మంచి ఫలితాలు లభిస్తాయని అన్నారు. యువత కాంపౌండింగ్ కాన్సెప్ట్ పై అవగాహన పెంచుకోవాలని, ప్రతి రోజు కొంత అదనపు శ్రమ మనం నిరంతరాయంగా పెడితే అద్భుత ఫలితాలు వస్తాయని అన్నారు. మనందరికీ 35 నుంచి 40 సంవత్సరాల వరకు మాత్రమే పని చేసే అవకాశం ఉంటుందని, దీనిని సరిగ్గా వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. మనం చేసే పని శాశ్వతంగా ఉండి పోతుందని, అదే మనకు గుర్తింపు తీసుకొని వస్తుందని అన్నారు. మనం గొప్ప స్థాయి చేరుకున్న తర్వాత మరో 10 మందికి సహాయం చేయాలని, మన గ్రామాన్ని, ఊర్లను అభివృద్ధి చేసేందుకు మరింత తోడ్పాటు అందించాలని అన్నారు. ఈ సందర్భంగా ఇస్రో మాజీ సీనియర్ శాస్త్రవేత్త డా. గంజి వెంకట నారాయణ ను కలెక్టర్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బొమ్మ విద్యాసంస్థల చైర్మన్ బొమ్మ రాజేశ్వర రావు, వైస్ చైర్మన్ బొమ్మ సత్య ప్రసాద్, ఇస్రో మాజీ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ గంజి వెంకట నారాయణ, సైకాలజిస్ట్ డాక్టర్ అశోక్ పరికిపండ్ల, బొమ్మ కళాశాల ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బిక్షం, బొమ్మ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయ్ భాస్కర్, బొమ్మ అకడమిక్ డీన్ ప్రొఫెసర్ కిరణ్ జ్యోతి, బొమ్మ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రంజిత్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పోషణ పక్షం ఆరోగ్యం పౌష్టికాహారంపై సిబ్బంది ప్రతిజ్ఞ



**మల్లాపూర్, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్) :** మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామంలో శుక్రవారం రోజున మొదటి అంగన్వాడి సెంటర్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అంగన్వాడి సంఘం అధ్యక్షురాలు అల్లాడి శ్యామల మాట్లాడుతూ మహిళలు తమ ఆరోగ్యం పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని అప్పుడే వారి కుటుంబం పిల్లలు ఆరోగ్యంగా ఎలా ఉంచాలో తెలిసే అవకాశం ఉంటుందని ముఖ్యంగా గ్రామ సంఘాల సభ్యులు వీఐలు మహిళలు గర్భవతి మహిళలకు అవగాహన కల్పించాలని గ్రామాల్లో జరిగే పోషణ అభియాన్ కార్యక్రమంలో మండలంలో కలిసి పాల్గొని విజయవంతం చేయాలన్నారు. మహిళల ఆరోగ్యమే మా అధ్యయమని ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సౌజన్య, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు మదీనా బేగం, పుష్ప, రజిత, ఆశా కార్యకర్తలు లలిత, విజయలక్ష్మి, ప్రేమలత నవ్య తదితరులు పాల్గొన్నారు

# పోషణ మాసం.. ఆరోగ్య రక్షణే లక్ష్యం



**మల్లాపూర్, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్) :** పోషణ మాసం.. ఆరోగ్య రక్షణే లక్ష్యం అని మల్లాపూర్ మండలంలోని కుస్తాపూర్-1 అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసంలో భాగంలో గర్భిణీలకు, బాలింతలకు, కిషోర బాలికలకు, రక్తహీనత మిల్లెట్స్ పై అవగాహన కార్యక్రమాన్ని అంగన్వాడీ ఉపాధ్యాయురాలు వనిత శుక్రవారం నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రంలోని 3 నుండి 6 సంవత్సరాల పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఆరోగ్యమైన ఎదుగుదలకు పోషకాహారం తో పాటు పరిశుభ్రత పాటించాలి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మురళి, ఏఎన్ఎం భాగ్యం, ఆశ గంగామని, ఏడబ్ల్యుహెచ్ అమ్మాయి, పిల్లలు గర్భిణీలు, బాలింతలు, కిషోర్ బాలికలు పాల్గొన్నారు

# ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**భీమదేవరపల్లి ఏప్రిల్ 11 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో భరతమాత మండల సమాఖ్య ఆధ్వర్యంలో కొత్తకొండ, వంగర గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏపీఎం దేవానంద్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు పండించిన ధాన్యమును కొనుగోలు సెంటర్లకు తీసుకొచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని తెలిపారు. ప్రైవేట్ దళారులను నమ్మి రైతులు మోసపోవదని సూచించారు. వరి గ్రేడ్-ఏ కి క్వింటాలు రూ.2320, వరి సాధార ణ రకం క్వింటాలుకు రూ.2300, కనీస మద్దతు ధర తో పాటు సన్నాలకు రూ.500 బోనస్ ఇవ్వనున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిసి సదానందం,ఏఈఓ సుమలత, వివో అధ్యక్షురాలు తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ముల్కనూరులో పూలే జయంతి వేడుకలు



**భీమదేవరపల్లి ఏప్రిల్ 11 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లోని ప్రజా గ్రంథాలయంలో శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.
ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం నిర్వహించిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, మహాత్మా జ్యోతిరావు పూలే సామాజిక విప్లవ కారుడు అని విద్య ద్వారానే నిమ్న వర్గాలలో మార్పు వస్తుందని నమ్మి ముఖ్యంగా మహిళ విద్య ద్వారానే మార్పు సాధ్యం అని నమ్మి మహిళ విద్య నిమ్న వర్గాల విద్య కొరకు అనేక పాఠశాల నెలకొల్పిన సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని అన్నారు. మహనీయుని స్ఫూర్తితో నేటి యువత సమాజంలో మార్పు కొరకు పాటుపడాలని అన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభకు లక్షలాదిగా తరలిరండి

- రజతోత్సవ సభ వాల్ పోస్టర్ విడుదల
- మాజీ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్



**హుస్నాబాద్ /భీమదేవరపల్లి,ఏప్రిల్ 11 (నినాదం న్యూస్):** బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయ వంతం చేయాలని హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. హుస్నాబాద్ బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నీళ్లు,నిధులు, నియామకాల్లో జరుగుతున్న అన్యా యాలకు వ్యతిరేకంగా 25 ఏళ్ల క్రితం తెలం గాణ రాష్ట్ర సమితి ఆవిర్భవించిం దన్నారు. కేసీఆర్ ఆధ్వర్యంలో స్వరాష్ట్రం కోసం అలు పెరుగని పోరాటాలు చేసిందన్నారు. మిలియన్ మార్చ్, సకల జనుల సమ్మెతో కేంద్రాన్ని కదిలించిం దన్నారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలం గాణ పునర్ నిర్మాణంలో భాగంగా టీఆర్ ఎస్, బీఆర్ఎస్‌గా ఆవిర్భవిం చిందన్నారు. ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో అనేక విప్లవాత్మ కమైన మార్పులు తీసుకువచ్చిందని, రైతు లకు, బడుగు, బలహీనవర్గాలకు, దళి తులకు ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. దేశంలోనే తెలంగాణను అగ్రగామి రాష్ట్రంగా నిలిపిన ఘనత కేసీఆర్‌దన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం లోని ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరుగనున్న బి ఆర్ ఎస్ పార్టీ రజతోత్సవ సభలో కేసీఆర్ తెలంగాణ ప్రజలకు భవిష్యత్ గుర్తించి దిశా నిర్దేశం చేయనున్నారని, ఈ సభకు హుస్నాబాద్ నియోజకవర్గం లోని ప్రజలు , పార్టీ కార్యకర్తలు హాజరై 27 నా జరగనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ



**హుజూర్ నగర్ ( గరిడేపల్లి) ఏప్రిల్ 11(నినాదం న్యూస్)** గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిఎంహెచ్ఓ డా,కోటాచలం తనిఖీ చేశారు.తనిఖీలో భాగంగా సబ్ సెంటర్ వారీగా అన్ని జాతీయ కార్యక్రమాలపై,ఆసుపత్రులలో జరిగిన కాన్పులపై రివ్యూ చేశారు.ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు చేసుకునే విధంగా గర్భిణీ స్త్రీలను ప్రోత్సహించాలన్నారు. ఎన్ సి డి (నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్) కార్యక్రమంలో భాగంగా 30 సంవత్సరాల పైబడిన వారందరూ తప్పనిసరిగా బి.పి,షుగర్ పరీక్షలు చేయించుకోవాలి అన్నారు.ప్రస్తుత వేసవి కాలంలో ప్రతి ఒక్కరూ వారి యొక్క పనులను ఉదయం 11 గంటల లోపు మరియు సాయంత్రం నాలుగు గంటల తర్వాత చేసుకోవాలని, మధ్యాహ్నం బయటకు వెళ్లకుండా అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్ళకూడదు అన్నారు.ఓఆర్ఎస్ పాకెట్లను(ఓఆర్ఎస్ కార్నర్స్) అందుబాటులో ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు. ఉపాధి హామీ కూలీలకు వేసవికాలంలో తీసుకునే జాగ్రత్తల గురించి అవగాహన కల్పించి ఓఆర్ఎస్ పాకెట్లను అందజేయాలన్నారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు చిన్నపిల్లలు,వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు జాగ్రత్తగా ఉండాలన్నారు. వేసవికాలంలో తీసుకునే జాగ్రత్తల గురించి సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డా,నాజియా ఏవో డా, శ్రీశైలం,డాక్టర్ నరేష్,ఎస్.ఓ వీరయ్య,ఎంటమాలజిస్ట్ సతీష్,పి హెచ్ఎన్ఎం శారద, ఎన్.అంజయ్య గౌడ్, వెంకటరమణ, సి, సి,సి రవితేజ, ఎం ఎల్ హెచ్ పి ఎస్ అశోక్,సాయి స్టాఫ్ నర్స్ యశోద,ఎల్.టి ఉపేందర్ ఏఎన్ఎంలు సరస్వతి,కవిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి పేదింటికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

**- ఎమ్మెల్యే , నేనావత్ బాలు నాయక్**

చింతపల్లి, ఏప్రిల్ 11(నినాదం న్యూస్) ప్రతి పేదింటికి సంక్షేమ ఫలాలను అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నట్లు స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శు క్రవారం ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రతి పేదవాడు లబ్ధి పొందాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమని అన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా 384 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి ప్రభుత్వం ప్రకటించిన సాధారణ ధాన్యం రకానికి ప్రకటించిన మద్దతు ధర రూ.2300, గ్రేడ్ ఏ రకానికి రూ. 2320,సన్న ధాన్యానికి రూ.500 బోనస్ పొంది కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తాలు, తేమ లేకుండా ధాన్యాన్ని తీసుకువచ్చి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సహకరించాలని ఆయన కోరారు.కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు పంపించాలని,రైతులకు రెండు, మూడు రోజుల్లో ధాన్యం అమ్మిన రైతుల ఖాతాలలో జమ అయ్యే విధంగా చూడాలని అధికారులకు సూచించారు.మిల్లర్లు, రైతులకు తాలు, తేమ సమస్యలు రాకుండా ఆటోమేటిక్ ప్యాడి క్లీనింగ్ మిషన్లు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు.కొనుగోలు కేంద్రాలలో రైతులకు కావల్సిన సౌకర్యాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనితీరు పట్ల ప్రజల్లో సంతృప్తి కనిపిస్తుందని ఆయన తెలిపారు. సుమారు 27 సంక్షేమ పథకాలను ఆయన పేద ప్రజల కోసం ప్రారంభించినట్లు తెలిపారు. దేవరకొండ నియోజకవర్గంలో 45 వేల మంది రైతులకు 458 కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేసినట్లు ఆయన తెలిపారు. ఒక్క చింతపల్లి మండలంలోని 65 కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతి పేదవాడు సన్న బియ్యంతో భోజనం చేయాలన్న సత్సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యాన్ని పంపిణీ చేయడం దేశంలో ఎక్కడా లేదని ఆయన తెలిపారు. ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు ఖచ్చితంగా నిర్మించి ఇవ్వడం జరుగుతుందని ఆయన చెప్పారు. ప్రతి కార్యకర్తకు తాను అండగా ఉండాలని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించడంలో మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, కృషి చేయాలని ఆయన కోరారు. సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రతి గ్రామంలో ప్రతి రేషన్ షాపు వద్ద పండుగ వాతావరణం లో పంపిణీ చేయాలని ఆయన ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలకు పాల్పడిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మండలంలో కురుమేడు, తేదేడు, చింతపల్లి గ్రామాల్లో ఏర్పాటుచేసినకొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కురుమేడు, వి టి నగర్ , ప్రాంతాల్లో మరొక పిఎసిఎస్.ను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం ఆయన జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి, పిఎసిఎస్. చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్,మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం,మాజీ జడ్పీటీసీ హరి నాయక్,మాస మంజుల భాస్కర్, జంగిడి నర్సింహా,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటయ్య గౌడ్,జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి ,మాజీ వైస్ ఎంపీపీ. యాచారం యాదయ్య గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ కోశాధికారి గుండెమోని కొండల్ యాదవ్, వైస్ చైర్మన్ నల్ల సుధాకర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీలు కాసారపు శ్రీను, ఎలిమినేటి నర్సింహా, చెట్టుపల్లి రాములు, మాజీ సర్పంచులు జితేందర్ రెడ్డి, ఉజ్జిని హేమలత నరేందర్ రావు ,కేశగోని రవీందర్ గౌడ్, సి ఇ ఓ. రాజశేఖర్ రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు జహంగీర్, రియాజ్ పాషా, డైరెక్టర్లు మల్లేష్, ఎండి. ముషి,వెంకటయ్య , తహసీల్దార్ రమాకాంత్ శర్మ, ఎంపీడీవో సుజాత, మండల వ్యవసాయ శాఖాధికారి శ్రావణ కుమారి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సునీత పాల్గొన్నారు.

# గుమస్తాల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు...
- గుమస్తా సంఘం అధ్యక్షుడిగా మాతంగి రాజ మల్లు, ప్రధాన కార్యదర్శిగా కందునూరి భగవా న్



**సుల్తానాబాద్,ఏప్రిల్ 11(నినాదం న్యూస్ ):** రైస్ మిల్ గుమస్తాల సమస్యలు వెంటనే పరిష్క రిం చాలని, సమస్యల కోసం ప్రతి గుమస్తా పోరా టం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎర్ర వెల్లి ముత్యంరావు అన్నారు.సుల్తానాబాద్ రైస్ మిల్లు గుమస్తాల యూనియన్ ఆధ్వర్యంలో ము ఖ్య సమావేశం పూసాల పెద్దమ్మ గుడి వద్ద నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐటియూ జిల్లా కార్యదర్శి ఎర్రబెల్లి ముత్యంరావు పాల్గొన్నారు. మొదటగా మహాత్మ జ్యోతిరావు పూలే 198 జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాజిక తత్వవేత్త, సంఘసేవకుడు, ఉద్యమ కారుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని కొని యాడారు. అనంతరం 15 మందితో నూతన కమి టీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ఎరవెల్లి ముత్యంరావు, పురం హరికిషన్ రావు, అధ్యక్షులు గా మాతంగి రాజమల్లు,ప్రధాన కార్యదర్శిగా కం దునూరి భగవాన్, ఉపాధ్యక్షులుగా వేగోళం అని ల్ గౌడ్, ఉస్తే%శీ% వినయ్, కోశాధికారిగా పెగడ కిషన్, కార్యదర్శులు, చొప్పరి అనిల్, కుదు దులగౌతం ప్రశాంత్ వడ్డబోయిన చాణిక్య, ప్రచార కా ర్యదర్శులు, కోడూరి మహేష్, కంకణాల రాజ్ కు మార్, కార్యవర్గ సభ్యులు, మ్యాడ గోండ రమేష్, కందునూరి సదయ్య,కొల్లూరి కొమురయ్య,వేగోళం వినోద్, కో ఆప్షన్ మెంబర్ గడ్డం శంకర్, ఉండాటి నవీన్ , ఓగుల శ్రీనివాస్ లను నియమించారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ సుల్తానాబాద్ మండల కన్వీనర్ తాండ్ర అంజయ్య మరియు వేగోళం శ్రీధ ర్, అఖిల్, శ్రీనివాస్ పోచవేని బాలు, సంపత్ ,అనిల్,శ్రీకాంత్,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం వివరాలను

# విధిగా నమోదు చేయాలి



**చింతపల్లి, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్) :** రైస్ మిల్లర్ యజమానులు తమ రికార్డుల్లో వరి ధాన్యపు వివరాలను విధిగా నమోదు చేయాలని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తాహశిల్దార్ మాచన రఘునందన్ సూచించారు. మండల కేంద్రంలోని రైస్ మిల్లులను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు సందర్భంగా ఆయన రైస్ మిల్ యజమానులకు పలు సూచనలు చేశారు.మిల్లర్ లు ప్రైవేటు గా వరి ధాన్యాన్ని కొనుగోలు చేసినా,కనీస మద్దతు ధర తో ధాన్యం స్వీకరించినా గాని ఎప్పటికప్పుడు నిర్ణీత రిజిస్టర్ల లో వివరాలను విధిగా నమోదు చేయాలని అన్నారు. ఆయన వెంట ఆర్ ఐ వెంకటేశ్ ఉన్నారు.

# ఘనంగా గావ్, బస్తీ చలో అభియాన్



**చింతపల్లి, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్) :** జేపీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు సంస్థాగతంగా గ్రామాల్లో, బస్తీలలో ప్రజలకు పార్టీ మరింత చేరువ అవ్వాలన్న లక్ష్యంతో గావ్ చలో ,బస్తీ చలో రూపొందించిన కార్యక్రమాన్ని మండల కేంద్రంలో శుక్రవారం మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలోని 35వ బూత్ లోని శ్రీ గట్టు లక్ష్మి మైసమ్మ మాత ఆలయాన్ని బిజెపి నాయకులు ఎంతో భక్తిశ్రద్ధలతో శుభ్రపరిచారు అనంతరం బూత్ లో పర్యటించి ప్రజలకు పార్టీ యొక్క నిబద్ధత పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు సముద్రాల నగేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, మాజీ అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్ గౌడ్, బూత్ అధ్యక్షుడు గజ్జ అభి రామ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు కుందేళ్ళ శ్రీశైలం యాదవ్, పాల్గొన్నారు.

## కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా

# చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి



**కోదాడ,ఏప్రిల్ 11(నినాదం న్యూస్):** కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి పాలేటి నాగేశ్వరరావు అధ్యక్షుడు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి తో పాటు కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఉపాధ్యక్షుడిగా ఉయ్యాల నరసయ్య, ప్రధాన కార్యదర్శిగా రామిశెట్టి రామకృష్ణ, జాయింట్ సెక్రెటరీ ఎండి నయీమ్, లైబ్రరీ సెక్రటరీ, షేక్ కరీముల్లా, ట్రెజరర్ కోడూరి వెంకటేశ్వరరావు, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ బండారు రమేష్ బాబు, లేడీ రిప్రజెంటివ్ ధనలక్ష్మి, ఈసీ మెంబర్లు ఎన్ కృష్ణమూర్తి, వెంకటాచలం, ఎడ్లపల్లి వెంకటేశ్వర్లు, హుస్సేన్, నవీన్ కుమార్, కే మురళి లతో ఎన్నికల అధికారి పాలేటి నాగేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేయించి ధ్రువపత్రాలను అందజేశారు. అనంతరం నూతన వర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ పలువురు శాలువా పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కేఎల్ఎన్ ప్రసాద్, మాజీ అధ్యక్షులు ఎస్ ఆర్ కె మూర్తి, సుధాకర్ రెడ్డి, నాలం రాజన్న, కందుల కోటేశ్వరరావు, షేక్ బషీర్, వంటి పులి వెంకటేష్, గట్ల నరసింహారావు, రామిరెడ్డి,గాలి శ్రీనివాస్ నాయుడు, ఈదుల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుక



**నేరేడుచర్ల ఏప్రిల్ 11(నినాదం న్యూస్) :** స్థానిక నేరేడుచర్ల పట్టణంలో ని ప్రధాన కూడలిలో మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకలను శుక్రవారం రోజు బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా...బహుజన్ సమాజ్ పార్టీ హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షులు అమారారపు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...అణగారిన వర్గాల అభ్యున్నతికి,స్త్రీల విద్యకు చేయూతనిచ్చినటువంటి మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని వారి యొక్క ఆశయ సాధనకు బహుజన్ సమాజ్ పార్టీ ఎప్పుడు తోడ్పాటును ఇస్తుంది అని అన్నారు.తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని పెట్టాలని బహుజన్ సమాజ్ పార్టీ తరపున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమీది నరసింహారావు,హుజూర్ నగర్ కోశాధికారి సురేష్ బాబు,బిఎస్పి నాయకులు అమరవరపు ప్రేమ్ కుమార్,సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఐదేళ్ల బాలికపై అత్యాచారం

**పెద్దపల్లి రూరల్ మార్చి 11(నినాదం):** ఏలిగేడు మండలం రాములపల్లి గ్రామంలో ఐదేళ్ల బాలికపై హత్యాచార ఘటన చోటు చేసుకుంది.వివరాలకి వెళితే,ఎలిగేడు మండలం రాములపల్లి గ్రామానికి చెందిన తిట్ల నవదీప్,22 సం,,లు అనునతడు గురువారం రోజున మధ్యాహ్నం సమయంలో అత్యాచార యత్నం జరిగిందని,బాధ్యతరాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అత్యాచారానికి పాల్పడిన నిందితుడికి ఫోక్ షో చట్టం క్రింద కేసు నమోదు చేయడం జరిగింది.శుక్రవారం ఈరోజు నిందితుని పోలీసులు అదుపులోకి తీసుకొని సుల్తానాబాద్ కోర్టు నందు హాజరు పరిచి రిమాండ్ కు తరలించారని జూలపల్లి ఎస్ఐ సనత్ కుమార్ తెలిపారు.

# మహనీయుల జీవితాలు ఆదర్శ ప్రాయం

**పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**సొంత నిధులతో జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాల ఏర్పాటు..**



**జిన్నారం/పటాన్ చెరు ఏప్రిల్ 11 (నినాదం న్యూస్)** సామాజిక ఉద్యమాలకు మార్గదర్శి, బహుజన చైతన్య దీప్తి, మహిళల విద్య కోసం విశేష కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. భవిష్యత్తు తరాలకు వారి ఆశయాలను అందించాలన్న సమున్నత లక్ష్యంతో సొంత నిధులతో పటాన్ చెరు పట్టణంలో ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి సమీపంలో జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలను ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. జ్యోతిరావు పూలే జయంతి పురస్కరించుకొని.. పటాన్ చెరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని.. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 18వ శతాబ్దంలో సమాజంలో అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ ఏర్పాటు చేసిన మహోన్నత వ్యక్తి జ్యోతిరావు పూలే అని కొనియాడారు. దేశంలో మహిళా విద్యకు బాధ్యులైన సావిత్రిబాయి పూలే అని అన్నారు. వారి ఆశయాల సాధనకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణ, స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ కార్పొరేటర్ సపన దేవ్, కొమరగూడెం వెంకటేష్, నరసింహారెడ్డి, రుద్రారం శంకర్, పృథ్వీరాజ్, అశోక్, ప్రకాష్ రావు, నర్రా బిక్షపతి, శంకర్, కుమార్, నిరంజన్, చంద్రశేఖర్, దళిత సంఘాల ప్రతినిధులు, సీనియర్ నాయకులు, పట్టణ పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## గాంధీ అంబేద్కర్ రాజ్యాంగాన్ని గౌరవించుకుందాం



**మహదేవపూర్ ఏప్రిల్ 11, ( నినాదం న్యూస్ ):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం లోని ఎలికేశ్వరంలో శుక్రవారం జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్ ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్ మాట్లాడుతూ మూడు సూత్రాల మీద దేశం మొత్తం మీద కార్యక్రమం జరుగుతుందని ప్రజల్లో రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోట సమ్మయ్య, గుడాల శ్రీనివాస్,వామన్ రావు, బుర్రి శివరాజ్ తోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహనీయుల ఆశయాల సాధనకు పోరాడాలి: కీలుకానీ లక్ష్మణ్.



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్)** సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం షాపూర్ నగర్ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే 99 వ జయంతి సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ పాల్గొని మాట్లాడుతూ మహనీయుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం మహాత్మా జ్యోతిరావు పూలే ఎనలేని కృషి చేశారని, అగ్రకులాల ఆధిపత్యాన్ని ఎదిరించి మహిళలకు, బలహీన వర్గాలకు చదువు నేర్పడం కోసం తన ఇంటిని పాఠశాలగా మార్చిన గొప్ప మహనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు రావుల స్వామి. పార్టీ నాయకులు పాషా వీరేష్ , కీలుకాని వెంకన్న, కనక రెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టులపై చిత్తశుద్ధి లేని కాంగ్రెస్ ప్రభుత్వం

**-కాంగ్రెస్ ను గెలిపించుకోవడం రాష్ట్ర ప్రజల దురదృష్టం**

**-ప్రాజెక్టులపై అవగాహన లేని సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు**

**-మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మండిపాటు**



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్)** ప్రాజెక్టులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవడం దురదృష్టకరమని రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలకు అవగాహన లేదని మండిపడ్డారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు 90 శాతం పూర్తయ్యాయని, 10 శాతం మాత్రమే మిగిలాయని చెప్పారు. ప్రజలు బాగుపడుతుంటే బీఆర్ఎస్ పార్టీ వ్యతిరేకం కాదని, ప్రజలపై భారం పడకుండా తక్కువ ఖర్చుతో ప్రాజెక్టులను పూర్తి చేయాలని ఆయన కోరారు. నదీ జలాల హక్కుల సాధన కోసం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, గతం కంటే ఎక్కువగా అభివృద్ధి చేస్తామంటే ప్రజలు మీకు అధికారం ఇచ్చారని కానీ ఉన్నది ఊడగొట్టేందుకు మీకు అధికారం ఇవ్వలేదని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ బుద్ధిమంతులే గతంలో ప్రాజెక్టులపై కేసులు వేశారని, 190 కేసులు వేసి ప్రాజెక్టు పనులు జరగకుండా అడ్డుకున్నారని, అయినా అధికమించి పనులు చేశామని ఆయన అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి కీర్తి వస్తుందని రాజకీయంగా పనులు పక్కకు పెట్టారని ఆయన పేర్కొన్నారు. పాలమూరు ప్రాజెక్టు ద్వారా నల్లగొండకు తక్కువ ఖర్చుతో నీటిని తరలించే పని చేయకుండా ఎక్కువ నిధులు కేటాయించి ప్రజలపై భారం మోపే పనులు చేస్తున్నారని అన్నారు. పాలమూరు పెండింగ్ పనులు రూ.100 కోట్లు పెడితే పూర్తవుతాయని, కానీ రూ.1800 కోట్లు ఖర్చు చేసేందుకు టెండర్లు పిలిచారని ఆయన గుర్తు చేశారు. ప్రాజెక్టులపై మంత్రులు, ఎమ్మెల్యేలకు సోయి లేదని, కాంట్రాక్టర్లకు లాభం చేకూర్చే పనులు చేస్తున్నారని, దీనివల్ల ప్రజలకు నష్టం జరుగుతుందని ఆయన అన్నారు. అనేక త్యాగాలతో సిద్ధించిన తెలంగాణ పదేళ్లలో రాష్ట్రాన్ని ముందు వరుసలో నిలబెట్టామని, దేశస్థాయిలో రాష్ట్రానికి గుర్తింపు తెచ్చామని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా పర్వాలేదు కానీ విధ్వంసం చేయకుంటే చాలని అన్నారు. శ్రీశైలం కుడి మెయిన్ కెనాల్ లైనింగ్ పనుల వల్ల కృష్ణా నదిపై ఏపీ చేపట్టిన ప్రాజెక్టుల మూలంగా తెలంగాణకు తీవ్ర నష్టం జరుగుతుందని, కెనాల్ సామర్థ్యం పెరగడం వల్ల ఏపీ ప్రభుత్వం శ్రీశైలం జలాశయం నుండి ఎక్కువ నీటిని రాయలసీమ ఎత్తిపోతల పథకం ఇతర ప్రాజెక్టులకు తరలించే అవకాశం ఉందని అన్నారు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు కృష్ణానది జలాల పంపిణీ పై కీలకమైనదని, ఏపీ ప్రభుత్వం ఈ తీర్పు తెలంగాణకు అనుకూలంగా వస్తుందని భావిస్తూ కెనాల్ లైనింగ్ పనులను నిబంధనలకు విరుద్ధంగా చేపడుతుందని అన్నారు. ఏపీలోని టిడిపి ప్రభుత్వం రాయలసీమ ప్రాంతంలో రాజకీయంగా బలపడడం కోసం నీటి లభ్యతను పెంచే ప్రాజెక్టులను వేగవంతం చేయాలని భావిస్తున్నదని ఆయన గుర్తు చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ మనుగడ ఏపీలోని టిడిపి మద్దతు మీద ఆధారపడిన నేపథ్యంలో దానిని అవకాశంగా తీసుకొని చంద్రబాబు ప్రభుత్వం జలదోపిడికి పాల్పడుతున్నదని ఆయన మండిపడ్డారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, కురుమూర్తి యాదవ్, గులాం ఖాదర్ ఖాన్, ఉంగ్లం తిరుమల్, విజయకుమార్, పెండెం నాగన్న యాదవ్, నందిమల్ల అశోక్, జోయెబ్ హుస్సేన్, వజ్రాల రమేష్, నీల స్వామి తదితరులు పాల్గొన్నారు

## వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింల ర్యాలీ




**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్)** ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు వనపర్తి జిల్లా కేంద్రంలో వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింలు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం చేసిన వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింలు గాంధీ చౌక్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేశారు. కేంద్ర ప్రభుత్వం చేసిన వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వం స్పందించే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని ముస్లిం నాయకులు అన్నారు. అనంతరం ఆర్డీవోకు వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరే కంగా వినతి పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో మజీద్ ల ఇమాంలు, సెక్ర టరీలు, ముస్లిం సంఘం నాయకులు, రాజకీయ పార్టీల నాయకులు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మహమ్మద్ లతీఫ్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు మన్సూర్ అలీ, సయ్యద్ పాషా, ముస్లిం యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీపీ సాయిచైతన్యను కలిసిన ఎంపీ అరవింద్



నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్) : ఇటీవల నిజామాబాద్ నూతన సీపీ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ సాయి చైతన్యను ఎంపీ అరవింద్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లాలో శాంతిభద్రతలు, ఇతర గురించి చర్చించారు. ఎంపీతో పాటు అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి పాల్గొన్నారు.

## పూలే 134 వ జయంతి



**జిన్నారం/ పటాన్ చెరు ఏప్రిల్ 11 (నినాదం న్యూస్) :** సంగారెడ్డి, జిన్నారం ఆల్ ఇండియా సమిత సైనిక్ దళ్ మాదారం కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలదండ వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ.. పూలే చేసిన సేవలు గురించి కొనియాడారు ఇప్పటి తరం యువత కూడా మహనీయుల అడుగుజాడల్లో నడుస్తూ ముందు తరాలకు ఆదర్శంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాసాల అంబాదాస్ ఆల్ ఇండియా సమితి సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు %ఽ% భారతరత్న అవార్డు గ్రహీత, ఆల్ ఇండియా సమిత సైనిక్ దళ్ మాదారం కమిటీ అధ్యక్షులు బోడపట్ల సంపత్ కుమార్, ఎస్ విజయ్ గౌడ్ టీఎస్ జెఎస్సి నియోజకవర్గం అధ్యక్షులు, అరెగూడెం రాజు, బిక్షపతి, బోడపట్ల ప్రవీణ్ ఆల్ ఇండియా సమిత సైనిక్ దళ్ గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు, కాసాల రాజు టిఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు, బోడపట్ల ప్రవీణ్, సందీప్, అరుణ్ తేజ్ తదితరులు పాల్గొన్నారు

## ఒక్షిత్ హిల్ వ్యూ కాలనీలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పర్యటన



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ ఒక్షిత్ హిల్ వ్యూ కాలనీవాసుల విన్నపం మేరకు మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఒక్షిత్ హిల్ వ్యూ కాలనీలో పర్యటించి డ్రైనేజి సమస్యను పరిశీలించారు. అనంతరం కాలనీవాసులతో కలిసి స్థానికంగా నెలకొన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ గత పాలకుల పాలనలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి చెందలేదన్నారు. మన ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి డ్రైనేజి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి,పల్లి నరేష్ రెడ్డి,కృష్ణ గౌడ్,సురేందర్, రామానాయుడు, శ్రీధర్, విజయ్, కుమార్, సాగర్ గార్లతోపాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

## పూలే అడుగుజాడల్లో నడవాలి

**-రాష్ట్ర బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ పిలుపు**



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్)** యువత మహాత్మ జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడవాలని రాష్ట్ర బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ పిలుపునిచ్చారు. గోపాల్ పేట మండల కేంద్రంలో శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే 199 జయంతి సందర్భంగా రాచాల యుగేందర్ గౌడ్ పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలే దంపతులకు భారతరత్న కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలని, అలాగే సావిత్రి బాయి పూలే జయంతిని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజే ప్రగతి భవన్ ను జ్యోతిరావు పూలే భవనంగా మార్చిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ప్రజా సంఘాల పిలుపుమేరకు మహాత్మ పూలే జయంతి రోజు నక్లెస్ రోడ్లో పూలే విగ్రహానికి స్థల పరిశీలన చేసిన ముఖ్యమంత్రికి బీసీ పొలిటికల్ జేఏసీ తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఎన్నో ఏళ్లుగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని పోరాటం ఫలితంగా మన ప్రజా ప్రభుత్వం బీసీలకు 42 శాతం ప్రకటించి అసెంబ్లీలో బిల్లు తీర్మానం చేయడం ద్వారా మన ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. అదేవిధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో బిల్లు పెట్టి బీసీలకు తగిన న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి రోజు ఆయన విగ్రహానికి పూలమాల లేసి సత్కరించడమే కాకుండా యువత ఆ మహాత్మ జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడవాలని కోరారు.. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ నాయకులు శివ, బీఎస్పీ జిల్లా కాన్స్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి మండ్ల మైబుసు, కావలి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# బాలికను హింసించిన సవతి తల్లిపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన ఐద్వా నాయకులు



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్) :** నాగారం కు చెందిన 13 ఏళ్ల బాలికను హింసించి ఆస్పత్రుల పాలు చేసిన సవతి తల్లి రిజ్వానా బేగం, తండ్రి షేక్ హుస్సేన్ పై ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత ఆధ్వర్యంలో ఐదో టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఐదు సంవత్సరాల క్రితం తల్లి చనిపోవడంతో తండ్రి మరో వివాహం చేసుకోవడంతో ఆ బాలికకు సవతి తల్లి ఐదు సంవత్సరాలుగా బాలికను తీవ్రమైన వేధింపులకు గురిచేస్తోంది. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత మాట్లాడుతూ నాగారంలోని బీడీ వర్కర్స్ కాలనీకి చెందిన షేక్ హుస్సేన్ కు నేహా కౌసర్ అనే కూతురు ఉందిని, హుస్సేన్ మొదటి భార్య కూతురైన నేహా కౌసర్ ను సవతి తల్లి రిజ్వానా బేగం రాచిరంపాన పెడుతూ వేధిస్తుందన్నారు. నేహా కౌసర్ ని చిత్రహింసలకు గురిచేసరి వాళ్ల నానమ్మ దగ్గర వదిలేయడంతో విషయం తెలుసుకుని ఐద్వా ఆధ్వర్యంలో శ్రీదేవి షేక్ హుస్సేన్ ఇంటికి వెళ్లి పరిశీలించగా సవతి తల్లి అయినా రిజ్వాన బేగం గత ఐదు సంవత్సరాల నుండి అమ్మాయిని హింసకు గురి చేస్తూ పాడైపోయిన అన్నం పెడుతూ రోజు గొంతు పట్టి నులుముతూ చెప్పులతో కొడుతూ వేధింపులకు పాల్పడిందని తెలిసిందన్నారు. ప్రతిరోజు అర్ధరాత్రి ఇంట్లో నుంచి వెళ్లగొట్టి తెల్లారే వరకు బయటనే కూర్చోబెట్టేది అని స్థానికులు చెప్పారు విషయం తెలుసుకున్న ఐద్వా నాయకులు 5 టౌన్ ఎస్సైకి ఫిర్యాదు చేశారు. నాగారం ఏరియా 11వ డివిజన్ పూర్తిగా హింసాత్మకంగా మారిందన్నారు. ఇక్కడ గంజాయి అమ్మే వాళ్లు మర్డర్లు చేసేవాళ్ళు, ఇతర జిల్లాల నుంచి చిన్న పిల్లల్ని తీసుకొచ్చి భిక్షాటన చేయించే వాళ్ళకు అడ్డాగా మారిందని పేర్కొన్నారు. అమాయకపు ప్రజలను ఓనర్లకు సంబంధం లేకుండానే కిరాయిలు వసూలు చేస్తూ మంచినీటి పేరుమీద డబ్బులు వసూలు చేస్తూ మేము కమిటీ సభ్యులం అని చెబుతూ ఒక రకమైన హింసకు గురి గురిచేస్తూ మేమేం చేసిన మమ్మల్ని అడిగే వారే లేదు అనే విధంగా అరాచకాలకు పాల్పడుతున్నారని తెలిపారు. వీటిని అరికట్టే విధంగా ఐదో టౌన్ ఎస్ఐ ఈ ప్రాంతంపై స్పెషల్ ఫోకస్ పెట్టి ఇలాంటివి ఏవి జరగకుండా అరాచకాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని వారికి సరైన గుణపాఠం చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే హింసకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగరనాయకురాలు శ్రీదేవి, స్థానికులు శోభ, దూలన్, హైమది, ఫరానా, పోతుజ, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో పెద్దపీట

**రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు వెల్లడి**



**చేవెళ్ల ఏప్రిల్11(నినాదం న్యూస్):** మహిళ లకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆల్ ఇండియా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అలకలంభ అదేశాల మెరకు రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల కేంద్రంలో జిల్లా మహిళ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్, జిల్లా అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ ఆధ్వ ర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహి ళలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుం దని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్ట పడ్డ ప్రతి మహిళా కార్యకర్తకు సముచిత న్యాయం చేస్తామని అన్నారు. ఇందులో బాగాంగనే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ని విజయవంతం చేయాలని అన్నారు. జైబాపు జై భీమ్ అంటు నినాదాలు చెస్తు,కేంద్ర ప్రభుత్వం భారత రాజ్యాంగం పై చేస్తున్న దాడిని ఖండించారు.అనంతరం రోడ్డుపై బైఠాయించి మోడీ దిష్టిబొమ్మా దహనం చేశారు. బిజెపి మోడీ ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ నిత్యావసర వస్తువులు ధరల పెంచడం ద్వార సామాన్య ప్రజలు సమస్యలను ఎదుర్కొంటున్నారని గత పది ఏళ్లుగా సామాన్య ప్రజల అధిక భారం మోపుతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అన్ని కాన్స్టెన్సీల ప్రెసిడెంట్లు బ్లాక్ ప్రెసిడెంట్ లు మండల ప్రెసిడెంట్లు మున్సిపల్ ప్రెసిడెం ట్లు, మహిళా నాయకురాళ్ళు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి**



**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్):** పరకాల మెప్మా విభాగం ఇందిరా మహిళా శక్తి పథకం కింద మాతృ దీవెన క్యాంటీన్ ను మెప్మా మహిళా స్వశక్తి భవనం ఆవరణలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మహిళను కోటీశ్వరురాలిగా ఎదగాలని ప్రతి రంగంలో మహిళలు ముందుండి ఆర్థిక స్వావలంబన దిశగా పయనించాలని అన్నారు. క్యాంటీన్ నిర్వహకురాలైన గోవిందు సంతోషమ్మ మరియు వారి టీం సభ్యులందరినీ కూడా ఎమ్మెల్యే అభినందించారు మెప్మా విభాగం సిబ్బందిని ప్రియదర్శిని పట్టణ సమాఖ్య అధ్యక్షులను అభినందిస్తూ అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీఓ డాక్టర్ కే నారాయణ యంపీడీవో పెద్ది ఆంజనేయులు, తహసీల్దార్ ఏ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకటేష్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సుష్మా, సబ్ రిజిస్ట్రార్ డి సృజన్ కుమార్, పరకాల టౌన్ సిఐ క్రాంతి, మెప్మా డీఎంసీ యం రజితా రాణి, మెప్మా పరకాల టీఎంసీ తడుగుల సతీష్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, మెప్మా ప్రియదర్శిని పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు సరిత, రుక్మిణి, అమరావతి, పరంజ్యోతి, సాంబయ్య, గోవిందు కుమార్, మెప్మా ఆర్పీలు ఎస్ఎస్ జి సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

## పాలిటెక్నిక్ కళాశాల నూతన భవనానికి భూమి పూజ - హాజరైన ఎంపి, ఎమ్మెల్యేలు



వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్) : వరంగల్‌లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నూతన భవనానికి తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం రూ.28 కోట్లు నిధులు మంజూరి చేసింది. ఈ సందర్భంగా శుక్రవారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ ఎం.పి. కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, స్థానిక కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్ తో కలిసి భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ... అతి త్వరలోనే టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి కళాశాల నూతన భావన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి భవిష్యత్ తరాల విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ కానుకగా అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బైరి ప్రభాకర్, డాక్టర్ రామ్ ప్రసాద్, కళాశాల పూర్వ విద్యార్థి సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈ.వి. శ్రీనివాస్ రావు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## మహనీయుల యాది మహోన్నత స్ఫూర్తి



**మహేశ్వరం, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్):** భారతదేశ సర్వతోముఖ అభివృద్ధికి తమ జీవితాన్ని ధారపోసిన మహనీయులు స్ఫూర్తితో విద్యార్థులు ముందుడగు వేయాలని కేంద్రసాహిత్య అకాడమీ యువపురస్కార గ్రహీత ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ పసునూరి రవీందర్ అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాల సామాజిక శాస్త్రాల విభాగం ఆధ్వర్యంలో జరిగిన 'మహనీయుల స్మరణలో ' కార్యక్రమం లో ముఖ్య అతిథి గా పాల్గొన్న డాక్టర్ పసునూరి రవీందర్ మాట్లాడుతూ మహాత్మా పూలే , డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్,జగజ్జీవన్ రామ్‌లు జీవితంలో అనేక కష్ట నష్టాలు భరించి జాతి లో విజ్ఞాన దీపాన్ని వెలిగించారని చెప్పారు. అణగారిన మహిళల విద్యతోనే సామాజిక ప్రగతి వేగవంతమవుతుం దని గ్రహించి అందుకోసం ఎన్నో పాఠశాలలు స్థాపించిన జ్యోతి రావు పూలే సావిత్రీ బాయి పూలే సామాజిక వైతాళికులని కొనియాడారు. ఉన్నత వర్గాల మహిళల సమస్యల కోసం కూడా వారు రాజీ లేని పోరాటం చేశారని రవీందర్ అన్నారు. స్వరాజ్య భారత పాలనా వ్యవస్థకు అంబేద్కర్ తన అసమాన జ్ఞానంతో బాటలు వేశాడని అన్నారు. తన కుంబసభ్యుల ఆరోగ్యాన్ని కూడా పట్టించుకోకుండా అణగారిన వర్గాల ప్రజల విముక్తి కోసం అంబేద్కర్ నిరంతరం పాటు బడ్డాడని ఆయన విశ్లేషించారు. ప్రపంచ విజ్ఞానవేత్తల్లో అంబేద్కర్ అగ్రగణ్యుడని, దళిత బహుజనుల్లో విద్యావ్యాప్తికి విశేషంగా కృషి చేశాడని రవీందర్ అన్నారు. మానవహక్కుల సముపార్జనకు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఆయన ప్రతినిత్యం పరితపించి సమ గ్రమైన రాజ్యాంగాన్ని దేశానికందించిన మహనీయుడు అంబేద్కర్ అని రవీందర్ అన్నారు. సామాజిక మద్య మాల ప్రభావం వల్ల ఆకారంగా విద్యార్థులు చెడు వ్యసనాలకు లో లోనుకాకుండా బౌద్ధం లోని నైతిక విలువలను జీవితంలో ఆచరించాలని అన్నారు. బాబూ జగజ్జీవన్ రామ్ దళిత బహుజనుల సంక్షేమం కోసం ఎన్నో చట్టాలు తీసుకు వచ్చారని అన్నారు. ఈ కార్యక్రానికి వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి శాంతి, డాక్టర్ శంకర్ ,డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ కె భాస్కర్, డా శ్రీనివాస్, డా తిరుపతి ,డాక్టర్ కోటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. ముఖ్య అతిథి పసునూరి రవీందర్ ను సామాజిక శాస్త్ర అధ్యాపకులు వైస్ ప్రిన్సిపాల్ ఘనంగా సన్మానించారు కళాశాల బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన మాజీ మంత్రి





**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్)** వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని శుక్రవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అన్ని వార్డులను పరిశీలించి రోగుల యొక్క యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. తక్షణమే చికిత్స అందించాలని వైద్యులను ఆదేశించారు. రేవల్లి మండలం కేశంపేట పాత తండాకు చెందిన బీఆర్ఎస్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి పిట్లా నాయక్ 4 రోజుల క్రితం అప్పెండెక్స్ ఆపరేషన్ చేశారు. ఆయనను మాజీ మంత్రి పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను సూచించారు. మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, విజయ్, పాత తండా మాజీ సర్పంచ్ గౌడ నాయక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోండి

- రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, సీతక్క
- మెగా జాబ్ మేళాను ప్రారంభించిన మంత్రులు
- భారీగా తరలివచ్చిన నిరుద్యోగులు



**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్) :** ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. వరంగల్ (తూర్పు)నియోజక వర్గ పరిధిలోని ఏంకే నాయుడు కన్వెన్షన్ హాల్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను సహచర మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముందుగా వివిధ కంపెనీలు జాబ్ మేళాలో నిర్వహిస్తున్న ఇంటర్వ్యూలను మంత్రులు, కలెక్టర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా మెగా జాబ్ మేళాను ఉద్దేశించి మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ 65కి పైగా వివిధ మల్టీ నేషనల్ కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొని నైపుణ్యాలను బట్టి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. జాబ్ మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలను నిరుద్యోగ యువత అందిపుచ్చుకోవాలన్నారు. వరంగల్ జిల్లా లో ప్రాధాన్య క్రమంలో నియోజక వర్గాల వారీగా జాబ్ మేళాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. మంత్రి వర్యులు ధననసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ రాబోయే కాలంలో రాష్ట్ర వ్యాప్తం గా 14 వేల అంగన్వాడీ ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్లు చింతాకుల అనిల్ కుమార్ పోశాల పద్మ కావేటి కవిత బైర బోయిన ఉమా బాల్నే సురేష్ బసవరాజు కుమారస్వామి ఫుర్కాన్ బల్దియా అదనపు కమిషనర్ జోనా జడ్ పి సి ఈ ఓ రామ్ రెడ్డి డి ఆర్ డి ఏ కౌసల్య సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి రాజేశ్వర్ ఏం హెచ్ ఓ డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.








# విద్యతోనే సమాజంలో గుర్తింపు వస్తుందన్న జ్యోతిబా పూలే

- మహిళల చదువుతోనే సమాజం అభివృద్ధి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

**నల్లగొండ బ్యూరో, నినాదం :** సమాజంలో విద్యకి చాలా ప్రాధాన్యత లభిస్తుందని ఆనాడే జ్యోతిబా పూలే గుర్తించారని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన మహాత్మా జ్యోతిబా పూలే 199 వ జయంతి ఉత్సవ కార్యక్రమంలో తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో విద్య వలన ప్రాధాన్యత,గుర్తింపు లబిస్తుందని గుర్తించిన మొదటి వ్యక్తి పూలే అన్నారు.నాటి కాలంలో అస్పృశ్యత,లింగ వివక్షత ఉండేదని,వాటిని నిర్మూలించేందుకు, వితంతువులకి పునర్వివాహం చేసేందుకు జ్యోతిబా పూలే ఎంతగానో కృషి చేశారని గుర్తు చేశారు.మహిళ సాధికారత లభిస్తే వారు సమాజానికి ఆలంబనగా నిలుస్తారని నమ్మి మహిళలు చదువుకుంటేనే సమాజం బాగు పడుతుందనీ గుర్తించినట్లు చెప్పారు.జ్యోతి బాపూలే సోదరికి,భార్య సావిత్రి బాపూలేకి చదువు చేప్పి మొదటి మహిళల ఉపాధ్యాయురాలుని తయారు చేయటంతో మొదటి అడుగు వేశారని వారిని ఆదర్శంగా తీసుకొని నేటి మహిళలు అంతరిక్ష యాత్రలు చేసే స్థాయికి ఎదిగినారని తెలిపారు.జ్యోతిబా పూలే ఆశయాలు అమలులో భాగంగా నేడు కార్పొరేట్ పాఠశాలలకి దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత అర్హతలున్న ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యను బోదిస్తున్నామని, ఉచితంగా యూనిఫాం, పుస్తకాలు,నోట్ బుక్స్ నాణ్యమైన భోజనం,ఆర్ ఓ త్రాగునీరు అందిస్తున్నట్లు చెప్పారు.జిల్లాలో 13 ప్రాథమిక పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్ ని ఉపయోగించి చదువు చెప్పటం జరుగుతుందన్నారు. ఉన్నత పాఠశాలలో డిజిటల్ బోర్డులు ద్వారా బోదనాభ్యాసం జరుగుతుందని స్పష్టం చేశారు. జిల్లాలో చదువు రాని విద్యార్థులు ఉండకూడదని, మనమందరం సమీప విద్యార్థులను ఎలా చదువుతున్నారో అడిగి తెలుసుకోవాలని,మంచిగా చదివే వారికి ఏదైనా బహుమతి ఇచ్చి ప్రోత్సాహించాలని సూచించారు. అనంతరం టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ అంటరానితనం నిర్మూలించేందుకు, మహిళల విద్య ,విద్య ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని,అట్టడుగు వర్గాల ప్రజలను ఉన్నత స్థానానికి చేర్చేందుకు జ్యోతిబా పూలే ఎంతగానో కృషి చేసారని వెల్లడించారు.జ్యోతిబా పూలే ఆశయాలు సాధించిన రోజునే మనం వారికి నిజమైన నివాళులు అర్పించినట్లు అవుతుం దన్నారు.తెలంగాణ ప్రభుత్వం బాపూలే అడుగుజాడల్లో నడుస్తూ కులగణన చేసిందని స్పష్టం చేశారు. బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాంగ ఫలాలను అందించాలని అన్ని రంగాలలో 42 శాతం అమలు చేసేందుకు అసెంబ్లీలో చట్టం చేసి పార్లమెంట్ కి పంపటం జరిగిందని వెల్లడిం చారు. అనంతరం బిసి ఉద్యోగుల డైరీని కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి నరసింహ,అదనపు కలెక్టర్ పి. రాంబాబు,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వి.రామారావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్,బిసి అభివృద్ధి అధికారి శ్రీనివాస్ నాయక్,కుల సంఘ పెద్దలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్‌లో ధాన్యం రాశికి నిప్పు పెట్టుకున్న రైతు

- మద్దతు ధర రాలేదని రైతు కన్నీటి పర్వం

**నల్లగొండ బ్యూరో, నినాదం :** ఎండనక.. వాననక.. ఆరుకాలం కష్టపడి పండించిన ఓ రైతు పంటకు కనీస మద్దతు ధర రావట్లేదని తన ధాన్యం రాశికి నిప్పు పెట్టిన ఘటన శుక్రవారం జిల్లా కేంద్రంలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ లో చోటు చేసు కుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యా పేట జిల్లా మునగాల మండలం రేపాల గ్రామానికి చెందిన బత్తుల లింగరాజు అనే రైతు ఐదు ఎకరాలు కౌలుకు తీసుకున్నాడు. అందులో పండించిన పంటను సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కు 70 బస్తాలతో జై శ్రీరామ్ ధాన్యాన్ని తీసుకు వచ్చాడు. దానికి అతి తక్కువ ధర క్వింటాకి సుమారు రూ.1670 పలకడం తో పెట్టిన పెట్టుబడి కూడా రాలేదనే ఆవేదనతో తాను తీసుకొచ్చిన ధాన్యం కుప్పకి నిప్పంటిచి తగలబెట్టాడు. ఈ సందర్భంగా మార్కెట్ లో విలేఖరులు అడిగిన ప్రశ్నలకు రైతు లింగరాజు మాట్లాడుతూ సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ లో మార్కెట్ అధికారులు,కమిషన్ దారులు,ఖరీదు దారులు కుమ్మక్కై రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు.గత రెండు రోజులుగా అన్నం తినకుండా తన ధాన్యం రాశి వద్దే పడుకున్నానని బోరున విలపించాడు.కనీసం మద్దతు ధర కూడా రానీ ఈ ధాన్యం నాకు వద్దని ధాన్యం తగల పెడదామని భావించి నిప్పంటించినట్లు చెప్పాడు.కాగా ఇట్టి విషయం తెలుసుకున్న మార్కెట్ శాఖ అధికారులు,సిబ్బంది వచ్చి రాశిపై ఉన్న మంటలను ఆర్పి రైతుతో మాట్లాడి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. దీనితో రైతు కాస్త శాంతించగా మార్కెట్ కి తీసుకొచ్చిన ధాన్యానికి ప్రతి రోజు సుమారు క్వింటాకి రూ.2300 నుండి 2400 వరకు మద్దతు ధర పలుకుతున్నట్లు సమాచారం. ఈరోజు కూడా దాదాపు అంతే ఉండగా రైతు లింగ స్వామి తీసుకొచ్చిన ధాన్యంలో అధిక శాతం పదును, తాలు(మ్యాచర్ )ఉండడంతో అతని జై శ్రీరామ్ ధాన్యా నికి సుమారు రూ.1670 ధర పలికినట్లు తెలిసింది.



NINADAM CINEMA

# మాస్ జాతరతో వస్తోన్న రవితేజ




వరుసగా చిత్రలు ఫెయిల్ అవుతున్నా...గ్యాప్ లేకుండా సినిమాలు చేస్తూ తన ఎనర్జీని ప్రూవ్ చేస్తూ మాస్ మహారాజా రవితేజ దూసుకెళ్తున్నారు. టైగర్ నాగేశ్వరరావు, ఈగెల్ సినిమాల తర్వాత మిస్టర్ బచ్చన్ సినిమా ద్వారా ప్రేక్షకులను పలకరించిన రవితేజకు ఆశించిన ఫలితం మాత్రం రాలేదు. దీంతో ఎలాగైనా హిట్ కొట్టాలనే పట్టుదలతో మరో మాస్ మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఇందులో భాగంగానే భాను బోగవరపు దర్శకత్వంలో రూపొందుతున్న 'మాస్ జాతర' అనే పవర్‌ఫుల్ టైటిల్ పెట్టారు. రవితేజ కెరీర్‌లో ఇది 75వ సినిమా కావడంతో ఫ్యాన్స్‌లో ఈ సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.సూర్యదేవర నాగవంశీతో పాటు సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో రవితేజ సరసన శ్రీలీల హీరోయిన్‌గా మరోమారు జోడి కట్టింది. ఇద్దరి ఎనర్జీ కలిసితే స్క్రీన్ మీద పండగే అంటున్నారు ఇప్పటికే వీరిద్దరి కాంబినేషన్‌కి మంచి ఆదరణ ఉంది. ఇకపోతే తాజాగా సినిమాకు సంబంధించిన ఫస్ట్ సింగిల్ 'టూ మేరా లవర్' ను ఏప్రిల్ 14 న విడుదల చేయబోతున్నట్టు చిత్రబృందం ప్రకటించింది. మాస్ బీట్, రవితేజ శ్రీలీల ఎనర్జీ తో ఈ సాంగ్ సంగీత ప్రియులను ఊపేస్తుందని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ పాటకు మాస్ ట్యూన్స్ స్పెషలిస్ట్ భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన టైటిల్, పోస్టర్స్ సినిమాపై పాజిటివ్ బజ్ క్రియేట్ చేస్తున్నాయి. అభిమానులకు ఈ 'మాస్ జాతర' పండుగలా మారనుంది.

# మే 9ననే హరిహరవీరమల్లు విడుదల

**- ర్యూమర్స్‌కు చెక్ పెట్టిన మూవీ మేకర్స్**



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా పాన్ ఇండియా రేంజ్‌లో తెరకెక్కుతోన్న సినిమా 'హరిహర వీరమల్లు'. క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వంలో రూపొందుతోంది. తొలిభాగం 'హరిహర వీరమల్లు పార్ట్ 1: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో రిలీజ్ కానుంది. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకర్‌రావు నిర్మిస్తున్న ఈ చిత్రం మే 9న విడుదల అవుతున్నట్లు- ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు. అయితే హరిహర వీరమల్లు విడుదల ఆలస్యం కానున్నట్లు- కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ రూమర్స్‌పై మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. మే 9న హరిహర వీరమల్లు సినిమాను విడుదల చేయనున్నట్లు- మేకర్స్ సోషల్ మీడియాలో తెలిపారు. 'రీ రికార్డింగ్, డబ్బింగ్, వీఎఫ్ఎక్స్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మెరుపు వేగంతో పనులు దూసుకుపోతున్నాయి. ఈ వేసవికి అద్భుతమైన సినిమాను ప్రేక్షకులకు అందిస్తాము. మే 9న హరిహర వీరమల్లు బిగ్ స్క్రీన్‌లలో విడుదల అవుతుంది. మునుపెన్నడూ చూడని సినిమాటిక్ అనుభూతికి ప్రేక్షకులు సిద్ధంగా ఉండండి' అని మేకర్స్ ట్వీట్ చేశారు. పవన్‌కు సంబంధించిన ఓ కొత్త పోస్టర్‌ను సైతం రిలీజ్ చేశారు. ఈ పోస్టుతో నెట్టింట రూమర్స్‌కు ఫుల్‌స్టాప్ పెట్టారు. హరిహర వీరమల్లు సినిమా రెండు భాగాలుగా రానుంది. స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో విడుదల కానుంది.

# కొత్తగా స్కూల్‌కు వెళుతున్నట్లుగా ఉంది

**- దర్శకత్వ బాధ్యతలపై హృతిక్ రోషన్**



హీరోగా విభిన్నమైన కథలతో ప్రేక్షకులను అలరిస్తున్నారు స్టార్ హీరో హృతిక్ రోషన్. ఇప్పుడీ హీరో దర్శకుడిగా మారనున్న విషయం తెలిసిందే. 'క్రిష్ 4'కు దర్శకత్వం వహించనున్నారు. తాజాగా దీనిపై ఓ ఈవెంట్‌లో మాట్లాడుతూ.. ఎంతో భయంగా ఉందన్నారు. నాకు దర్శకత్వంపై మొదటినుంచి ఆసక్తి ఉంది. కానీ, ఇప్పుడు భయపడుతున్నాను. మళ్లీ కొత్తగా స్కూల్‌కు వెళు తున్నట్లు అనిపిస్తుంది. ఎందుకంటే ఇది నాకు పూర్తి భిన్నమైన రంగం. దర్శకుడు అంటే ఎన్నో సవాళ్లు ఉంటాయి. ఎన్నో పరిశోధనలు చేయాలి. భవిష్యత్తులో ఎందుకు దీన్ని ఎంచుకున్నానా అని కూడా అనిపిస్తుంది. ఇలాంటివి ఎన్నో ఎదుర్కోవాలి. అన్నిటికీ సిద్ధపడే దర్శకుడిగా అడుగులు వేస్తున్నా. ఎప్పుడూ మీ ప్రేమను గుర్తుంచుకుంటానని తెలిపారు. ఇక హృతిక్ ఈ సినిమాను ప్రకటించిన నాటినుంచి దీనికి సంబంధించిన వార్తలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇందులో హృతిక్ త్రిపాత్రాభినయంలో కనిపించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. హీరో పాత్రతో పాటు విలన్‌గానూ కనిపించనున్నారట. బాలీవుడ్‌లోని అగ్ర నటీనటులు ఇందులో భాగం కానున్నారట. ప్రీతి జింటా, ప్రియాంక చోప్రా, వివేక్ ఒబెరాయ్, రేఖ ఇందులో నటించనున్నట్లు బాలీవుడ్ కథనాలు వస్తున్నాయి.

# నెగెటివ్ ప్రచారాలపై మండిపడ్డ త్రిష



సోషల్‌మీడియా వేదికగా నెగెటివిటీని వ్యాప్తి చేసే వారిపై నటి త్రిష అసహనం వ్యక్తంచేశారు. వారిది విషపూరితమైన స్వభావం అని పేర్కొన్నారు. ఇతరులపై బురద జల్లడమే వారి పనన్నారు. విషపూరితమైన వ్యక్తులు.. అసలు మీరెలా జీవిస్తున్నారు? మీకు ప్రశాంతంగా నిద్ర ఎలా పడుతుంది? ఖాళీగా కూర్చొని ఇతరులను ఉద్దేశించి సోషల్‌మీడియాలో పిచ్చిపిచ్చి పోస్టులు పెట్టడమేనా మీ పని, మిమ్మల్ని చూస్తుంటే నిజంగా భయమేస్తుంది. అని త్రిష ఇన్‌స్టా వేదికగా పోస్ట్ పెట్టారు. త్రిష ఈవిధమైన పోస్టులు పెట్టడం ఇదేమీ తొలిసారి కాదు. తప్పుడు కథనాలు వ్యాప్తి చేసే వారిపై గతంలోనూ ఆమె మండిపడ్డారు. వారి ప్రవర్తన ఏమీ బాగోలేదన్నారు. అలాంటి వారి మాటలు పట్టించుకోనని చెప్పారు. ఉన్నట్టుండి త్రిష ఈవిధంగా పోస్టు పెట్టడానికి కారణం లేకపోలేదు. ఆమె నటించిన తాజా చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ' గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇందులో ఆమె రోల్‌ను కొంతమంది మెచ్చుకుంటున్నారు. ఆమె అందంగా కనిపించారని అంటున్నారు. మరికొంతమంది మాత్రం ఆమె యాక్టింగ్ ఏమీ బాలేదంటున్నారు. తమిళం తెలిసినప్పటికీ సినిమాలోని తన పాత్రకు వేరే వారితో డబ్బింగ్ చెప్పించడం ఏమిటని ఆమెను ప్రశ్నిస్తున్నారు. ఈమేరకు ఆమె గురించి నెగెటివ్ పోస్టులు పెడుతున్నారు.

# విశ్వంభర రామరామ పాట ప్రోమో విడుదల




చిరంజీవి హీరోగా వశిష్ఠ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం'విశ్వంభర.' యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమాపై అభిమానుల్లో అంచనాలు తారస్థాయికి చేరుకున్నాయి. ఈ చిత్రం నుంచి తొలి గీతం 'రామ రామ'ను ఈ శనివారం విడుదల చేయనున్నట్లు చిత్రబృందం అధికారికంగా పోస్టర్ రిలీజ్ చేసింది. పోస్టర్‌లో చిరంజీవి చుట్టూ పిల్లలు హనుమంతుడి వేషధారణలో ఉన్నారు. అలాగే బ్యాక్‌డ్రాప్‌లో రాముడి విగ్రహం ఉంది. 'రామ రామ' పాటను రామజోగయ్య శాస్త్రి రాయగా, ఎం.ఎం.కీరవాణి స్వరపరిచారు. కాగా, ఈ చిత్రంలో త్రిష కృష్ణన్, ఆశికా రంగనాథ్ హీరోయిన్లు. కునాల్ కపూర్ కీలక పాత్రలో నటిస్తున్నారు.

# పూరి, ఛార్మిల చిత్రంలో టబూ



వరుస డిజాస్టర్లతో ఇబ్బంది పడుతున్న పూరి జగన్నాథ్, విజయ్ సేతుపతితో ఒక సినిమా తీస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాని ఛార్మి కౌర్ నిర్మాతగా నిర్మించబోతున్నారు. ఇక ఈ సినిమాకి సంబంధించి అనేక విషయాలు తెరమీదకి వస్తూనే ఉన్నాయి. ఈ మధ్యకాలంలో ఈ సినిమాలో టబూ లేదా రవినా టాండన్, ఇద్దరిలో ఒకరు కీలక పాత్రలో నటించే అవకాశం ఉందని ప్రచారం జరిగింది. అయితే, ఎట్టకేలకు టబూ ఫిక్స్ అయింది. ఆ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ, పూరి జగన్నాథ్, ఛార్మితో కలిసి టబూతో ఉన్న ఒక ఫోటోని సోషల్ మీడియాలో రిలీజ్ చేశారు. పూరి జగన్నాథ్ చెప్పిన లైన్ విని సేతుపతి బాగా అయ్యాడని, ఎప్పుడెప్పుడు సినిమా మొదలు పెడదామా అని ఎదురు చూస్తున్నాడని అంటున్నారు. ఇక ఈ సినిమాలో టబూ ఒక పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటిస్తున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. ఈ సినిమాతో పూరి జగన్నాథ్ మంచి కంబ్యాక్ ఇస్తాడని ఆయన అభిమానులు ఆశిస్తున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741